PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు
ఉదయం +

హైదరాబాద్ - గురువారం 23-3-89 సంపుటం:75 సంచిక:352 పుటలు:8 వెల: రు.1.10పైసలు

వంశపారంపర్య అధికారమే అన్న లక్ష్యం

నిరంకుశుడు, నియంత ఎన్.టి.ఆర్.

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 22.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు అధికారం తన చేతుల్లో ఉండడమే ముఖ్యమని, ఇతరత్రా ఏమీ జరిగినా ఆయన పట్టించుకోరని అసమ్మతి వర్గానికి చెందిన మాజీ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు ఈనెల 13 తేదీన ఆయనకు వ్రాసిన లేఖలో వ్యక్తమైనట్లు తెలుస్తోంది.

శ్రీ వసంతనాగేశ్వరరావు వ్రాసిన లేఖ అయోమయంగా ఉందని అన్నందువల్ల ప్రజల్లోకెళ్లిన అనుమానాల నివృత్తికై వీలుగా లేఖను విడుదల చేయాలని తాను శ్రీ అశోకగజపతిరాజు చేసిన వ్యాఖ్యకు ఆగ్రహించి బుధవారంనాడు శ్రీ నాగేశ్వరరావు ఆ లేఖను విలేకరులకు విడుదల చేశారు.

ఏడు పేజీల ఈలేఖలో శ్రీ నాగేశ్వరరావు ముఖ్యమంత్రిపై పెక్కు ఆరోపణలు చేశారు. వంశపారంపర్యతను, నిరంకుశధోరణిని తూర్పారబట్టిన తెలుగుదేశం పార్టీ దురదృష్టవశాత్తు అదేగాడిలో పడిందని ముఖ్యమంత్రి తన నిరంకుశత్వానికి క్రమశిక్షణ అనే అందమైన రంగును పూసారని, విజయవాడ మారణకాండకు ప్రభుత్వమే కారణమని ఆయన ఆరోపణలో విమర్శించారు.

మంత్రివర్గంనుంచి 31 మంది మంత్రుల స్వచ్ఛందంగా కాక ముఖ్యమంత్రి కోరితేనే రాజీనామా ఇచ్చారనికూడా ఆయన వెల్లడించారు. తన లేఖ అయోమయంగా ఉందని అన్నందువల్ల ప్రజల్లోకెళ్లిన అనుమానాల నివృత్తికై వీలుగా లేఖను విడుదల చేయాలని తాను శ్రీ అశోకగజపతిని కోరగా ఆయన అందుకు నిరాకరించారని అందువల్ల తామే విడుదల చేస్తున్నామని శ్రీ నాగేశ్వరరావు చెప్పారు. శ్రీ నాగేశ్వరరావు

నేనేం రాజీనామాలివ్వలేదు, మీరే తీసుకున్నారు

లేఖ పూర్తిపాఠం ఈ క్రింది విధంగా ఉంది.

ప్రియమైన అన్నగారు శ్రీ ఎన్.టి. రామారావు గారికి హృదయపూర్వక నమస్కారాలు.

సుమారు నాలుగున్నర సంవత్సరాలపాటు మీ మంత్రిమండలి సభ్యుడిగా కొనసాగాను. మీరు నాకు అప్పగించిన బాధ్యతలను వినయంతో స్వీకరించాను. నాశక్తిమేరకు నిర్వహించాను. ప్రజల ప్రతినిధులైన శాసనసభ్యుల మన్ననలను అందుకున్నాను. మీ అభినందనలను కూడా పొందగలిగాను. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు నేను కృతజ్ఞుడిని.

ఇటీవల తలెత్తిన పరిణామాల దృష్ట్యా నాకు సంబంధించిన కొన్ని విషయాలను మీకు ఒకసారి గుర్తుచేయదలచుకున్నాను.

1982 సంవత్సరం మార్చి మాసంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించే నాటికి నేను సమితి అధ్యక్షుడిని శాసనసభ్యుడినా అప్పటికే నాకు ఆరు సంవత్సరాల అనుభవం ఉంది. ఈ ఆరు సంవత్సరాలకాలంలోనూ ప్రజాసమస్యల పరిష్కారంలోనైతేనేమీ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలోనైతేనేమి నేను అగ్రభాగాన ఉండి శక్తివంచనలేకుండా కృషి చేశాను.

ఈ విషయం ఆనాటి మంత్రిమండలి సభ్యులకు, నా నియోజకవర్గ ప్రజలకు, కృష్ణాజిల్లా ప్రజానీకానికి బాగా తెలుసు.

1983లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి తొలిసారిగా అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రేసేతర మంత్రివర్గం ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టడం వెనుక మీతోబాటు చాలామంది ఉన్నారు. ఆచాలామందిలో నేను ఒకడిని.

ఒక చలనచిత్రం అఖండ విజయం

నందిగామకు వసంత పయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 22:

శాసన సభ్యత్వానికి రాజీనామా చేసే విషయంలో తన అనుచరులలో చర్చలు జరపటానికి మాజీమంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు బుధవారం నాడు నందిగామకు వెళ్ళారు. ఆయన తిరిగి రేపు నగరానికొస్తాడు.

అనుచరులతో చర్చించిన మీదట తన తదుపరి కార్యక్రమాన్ని ప్రకటిస్తానని శ్రీ వసంత విలేఖరులకు తెలిపారు.

సాధించడం వెనుక చాలామంది దిక్కూ దక్షతలుంటాయన్న సత్యం మీకు తెలియనిదికాదు. కీర్తి ప్రతిష్టలు కథానాయకునికీ, కథానాయికికీ లభించినా తెలవెనుక ఉన్నవారికృషిని తక్కువ అంచనావేయడంగానీ, విస్మరించడం గానీ భావ్యంకాదనీ మీకు తెలుసు.

1983 నాటి తొలి మంత్రి వర్గంలో నాకు చోటులేకపోయినా నేనేమీ అనుకోలేదు అన్న సత్యం మీకు తెలుసు.

1984 నాటి సంక్షోభం తెలుగుదేశం పార్టీకి విషమపరీక్షను తెచ్చిపెట్టింది. పార్టీ రెండుగా చీలిపోయింది. మీరు విశ్వసించిన వారందరూ మీ వ్యతిరేకపక్షంలో చేరిపోయారు. శాసనసభ్యులను సమీకరించడంలో వారికి నచ్చచెప్పడంలో మీ నాయకత్వానికి బలాన్ని సమీకరించడంలో నేను ప్రధాన పాత్రవహించాను. ఇది ఆత్మస్తుతి కావచ్చునేమో గానీ యథాశక్తి కృషి చేశానడం మాత్రం సత్యమే కాదంటారా అన్నగారూ? నాకు మంత్రిపదవి ముఖ్యంకాదని అంతకన్నా పార్టీ పటిష్టత, ప్రజాసంక్షేమం ముఖ్యమని చెప్పడం కోసమే నేనీ విషయాలను జ్ఞాపకం చేస్తున్నాను.

ఆరుకోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడే బృహత్తర బాధ్యతను భుజాలమీదికెత్తుకున్న మీరు మీ అనుచరుల, మీ అనుయాయుల ఆత్మగౌరవానికి భంగకరంగా ప్రవర్తించిన సందర్భాల్ను ఎన్ని ఉన్నాయో ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకొని చూడండి.

వంశపారంపర్యతనూ, నిరంకుశధోరణిని తూర్పారబట్టిన మన తెలుగుదేశం పార్టీ దురదృష్టవశాత్తు అదేగాడిన పడినప్పుడు, ఆవిషయాన్ని మీముందు ప్రస్తావించినప్పుడు మీప్రతిస్పందన ఎలాఉంది. మన పార్టీసభ్యులు ఇంకా మరచిపోయి ఉండరు. ప్రజాస్వామ్యం-నాగరికత, మనకిచ్చిన గొప్పవరం. ఆవరాన్ని బహిరంగంగానూ, అంతరంగికంగానూ గౌరవించడం మనందరి విద్యుక్త ధర్మం.

ఒకరు ఆదేశించడం మిగిలివారందరూ ఆలోచనారహితంగా వాటిని ఆమోదించడం, నిరంకుశత్వమౌతుందో, ప్రజాస్వామ్యమౌతుందో మీకు తెలుసు. ఇటీవలనే రాజకీయరంగ ప్రవేశం చేసిన వారికి తెలిసినపాటి క్రమశిక్షణ నాకు తెలియదని అనుకోవడం అన్యాయంకాదా అన్నగారు?

క్రమశిక్షణకు, నిరంకుశత్వానికి స్పష్టమైన తేడాలున్నాయి. నియంతలందరూ క్రమశిక్షణపేరుతో అంతులేని అధికారాలను చలాయించారు. నిరంకుశత్వానికి క్రమశిక్షణ అన్న అందమైన రంగును పూశారు. మసిపూసి మారేడుకాయను చేశారు. కాని చరిత్రపుటల్లో వారు మరుగనపడిపోయారు.

ప్రజాస్వామ్యం-విశ్వంఖలగత్వానికి దారితీయకూడదు. క్రమశిక్షణ-నిరంకుశత్వానికి మారుపేరు కారాదు. ఏడు సంవత్సరాల కాలంలో వ్యక్తిగతంగా నేను నొచ్చుకున్న సందర్భాలు, గాయపడిన సందర్భాలు లేకపోలేదు. డోన్ట్ టాక్ అని కనులెర్రచేసినప్పుడు, గెటౌట్ అని గొంతు పెంచినప్పుడు, నాన్ సెన్స్ అని చిరచిరలాడినప్పుడు మీమీద గౌరవంతో, పార్టీమీద అభిమానంతో మిన్నకున్నాను.

అన్నగారూ!

మనం ఏంచేసినా ప్రజలకోసం చేయాలి. ప్రజలే మన పరమేశ్వరులు. మనల్ని విశ్వసించింది వారే. మనల్ని విశ్వసించవలసిందిగా ప్రజా

విజయవాడ విషాదం ప్రభుత్వం చలవే

రం చేసింది, నమ్మబలికింది మనం. మనమీద కొండంత ఆశతో మనల్ని ఎన్నుకున్నారు. మనకు అధికారాన్ని కట్టబెట్టారు. గతంలో అధికారంలోకి వచ్చినవారు ప్రజలను మోసం చేశారని, ప్రజల అవసరాలతో ఆడుకున్నారని, ప్రజలను అవసరానికి వాడుకున్నారని ప్రచారం చేశాం. మనం అందుకు భిన్నంగా నడిచామంటారా?.

(మిగతా 8 వ పేజీలో)

హోళీరంగులు పులుముకుంటున్న శాసనసభలో టిడెపినాయకుడు శ్రీ చెన్నమనేని విద్యాసాగరరావు, శ్రీ కిషన్ రెడ్డి ప్రభృతులను నిరంతరం చూడవచ్చు.

హోలీ హోలీల రంగ హోరీ

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 22:

హోళీ పండుగనగర్లో రంగుంకేళి సాగింది. నగరంలో రంగుల నీళ్ళు ప్రవహించాయి. మనుషుల మొఖాలు సాధారణంగా నలుపు తెలుపులో చూసి వుండాలంటే ఈరోజు ఇంద్ర ధనస్సులోని రంగుల్ని యువతి యువకుల మొఖాల్లో చల్లించాయి. పెండి మొఖాలు, ఎడుపు మనుషులు హ్యాపీగా మోటర్ సైకిళ్ళు కార్లు కిటికీల మీద దాడిగాడు.

మధ్యాహ్నం ఒంటి గంట దాకా పిల్లా పిలిచా అన్న మగ లేదా లేకుండా పిల్లలలో సహా రంగులు చెడజల్లుకున్నట్టు ఎప్పుడూ మురికి నీరు తప్ప కోళలేని ఎగువు దిగువు రోడ్లన్ని వర్ణమయమై పోయాయి. ప్రజలెందరు డ్రైనేజికి గుర్తుగా ఎర్రపు, నీలి, ఆరుపచ్చ నీళ్ళు నిలువ వున్న ప్రదేశాలు ఎన్నో.

శాసన సభ్యులు కూడా ఈ రోజు హోళీ పండుగ సరదాగా జరుపుకున్నారు. పాత నగరంలో టిడెపి శాసన సభ్యుడు శ్రీ జద్దం బాల్‌రెడ్డి, శ్రీ బందారు దత్తాత్రేయ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో టిడెపి శాసన సభ్యుడు విద్యాసాగరరావు జనతా పార్టీ యం. పి. శ్రీ జయపాల్‌రెడ్డి తదితరులు రంగుల కేళి ఆడారు.

రోడ్ల మీద వెళ్తున్న వారిపై బాటసారి రంగుల నీళ్ళు చెడజల్లి ముసి ముసినవ్వుతూనే వాళ్ళు వెంటనే! అలాగే తట్ట విడిచ్చగా రోడ్ల మీద హోళీ ఆడుతున్న గుమాస్తా వంద మంది యువకులను నగర పోలీసులు అరెస్టు చేశారు.

తమోన్ముఖుడైన తమని మనసుమగువ పార్వతి పైకి మళ్ళించడానికి ఇంద్రుడు మన్మథుడినిప్రయోగించాడు. మన్మథుడి పూలబాణాలకు తపస్సు చెడిరిన శివుడు. మూడోకంటిలో నిప్పులు కురిపించి కామ దహనం చేసిన రోజు హోళీ అని పురాణాలు చెప్తున్నాయి.

వసంతఋతువు దీపిలో కామాన్ని ప్రేరేపించే ఋతువు ఆ కామాన్ని జయించమని దహించమని చెప్పే పండుగ హోళీ. సోదరభావం పెల్లుబికేదానికి జేవదాపం సమసిపోవడానికి రంగులు పూసుకుంటాడు. ఈ ఆశయాల సంగతి ఏమోగాని వాడవాడల్లో చందాలు వసూలు చేసి వీధి మధ్యలో కట్టెలుపేర్చి తగులబెడుతుంటారు.

అందవనగర్లో పంగళవారంరాత్రి కామదహనం పేర ఎన్నో కట్టెలు తగులబడిపోయాయి. వసంతఋతువు ప్రవేశానికి 15రోజులుముందు పార్గుణ

(మిగతా 6 వ పేజీలో)

ఎల్.డి.ఎఫ్.కు కొల్లా గ్రూప్ మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 22

భారత కమ్యూనిస్టు పార్టీ, సి.పి.ఎం. సి.ఐ శ్రీ గౌతు లచ్చన్న నాయకత్వంలోని లోక్‌దళ్, రిపబ్లికన్ పార్టీలు కలిసి ఏర్పాటు చేసుకున్న "ఆంధ్రప్రదేశ్ వామ పక్ష ప్రజా తంత్ర సంఘటన" [ఎల్.డి.ఎఫ్]కు పక్షనైటు నాయకుడు శ్రీ కొల్లా వెంకయ్య నాయకత్వం లోని మార్క్సిస్టు-లెనినిస్టు సమైక్యతా కేంద్రం మద్దతు ఇవ్వటానికి నిర్ణయించుకొంది.

ఈ మేరకు శ్రీ కొల్లా వెంకయ్య, దాసరి అంకమ్మ, రామా చెంచయ్య, కొల్లిపర వెంకటేశ్వర రావు, రాయిన వీరయ్య, శ్రీదేవోటి నాగయ్య ఒక కరపత్రాన్ని విడుదల చేశారు. ఎల్.డి.ఎఫ్ భూస్వామ్య ధనాఢ్య వర్గాలకూ, వారి పార్టీలకు వ్యతిరేకంగా స్వతంత్రంగా నిలబడి, వివిధ సమస్యల మీద ఎన్నికల్లో సాగించే ప్రజా సమీకరణకు పూర్తి సహకారాన్ని అందిస్తుందనీ, స్వతంత్రంగా ఈ కర్తవ్యాన్ని నిర్వహించాలని తాము అభిప్రాయపడ్డట్లు వారు పేర్కొన్నారు.

"మార్క్సిస్ట్-లెనినిస్టులమైన మేము స్వతంత్రంగా ఆవిర్భవించిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రధానంగా భూస్వామ్యవర్గానికి, ఇతర అభివృద్ధి నిరోధక వర్గాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందనిఆశిస్తున్నాం" అనికూడ వారు పేర్కొన్నారు.

ఎల్. డి. ఎఫ్ విషయమై ఇతర ఎం.ఎల్- గ్రూపులు, సి. పి. ఎం. నాయకులు పునరాలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు.



కంప్యూటర్లకు వైరస్ గండం

(విద్యారణ్య)
హైదరాబాద్, మార్చి 22 :

వైరస్ జ్వరాలు మనుషులకే కాదండోయ్,... కంప్యూటర్లకు కూడ సోకుతున్నాయ్, ఈ వైరస్ కారణంగా కంప్యూటర్లలో దాచుకున్న సమాచారమంతా ధ్వంసమైపోతోందని కంప్యూటర్ ఇంజనీర్లంతా దిగాలుపడిపోయన్నారు.

"స్పీడియస్, "ఆషా"అనే రెండు రకాల వైరస్‌ల కారణంగా ఫ్లాపీ డిస్కులన్నీ చెడిపోయి సమాచారమంతా ధ్వంసమైపోతోంది. ఈ వైరస్ ప్రపంచమంతా పున్నప్పటికీ ఇటీవలే మన రాష్ట్రంలో కూడ అడుగుపెట్టింది. ఈ వైరస్‌ను గురయి హైదరాబాద్‌లోని సుమారు ఏడువందల కంప్యూటర్లలో దాగివున్న సమాచారమంతానాశనమయిపోయింది. రాష్ట్రంలో ఒక్క హైదరాబాద్‌లోనే కాదు, విజయవాడ, విశాఖపట్నం. తిరుపతిలోకూడ కంప్యూటర్ వైరస్ రాజ్యమేలిస్తోందని ఇంజనీర్లు చెబుతున్నారు. వైరస్‌నిపిల్చి పరి మొదటివారంలో కనుగొన్నామని కూడ వాడు చెబుతున్నారు.

కంప్యూటర్లలోని ఫ్లాపీడిస్కులకే ఈ వైరస్ సోకుతుంది. ఒక డిస్కునుంచి మరో డిస్కుకు వైరస్ వ్యాపిస్తుంది. రిజార్డ్డుచేసిన డిస్కును కంప్యూటర్ లోపల వుంచే సమయంలో కంప్యూటర్ మెమోరీలోకి వైరస్ చేరుతుందనీ, ఆ సమయంలో ఏవేవో అక్షరాలు వస్తుండాయనీ సమాచారమంతా నాశనమైపోతుందని ఇంజనీర్లు తెలిపారు.

దేశరాజధాని కేంద్రాల్లో వున్న కంప్యూటర్లు వైరస్‌కు గురవుతున్నాయనీ, ఒకరి డిస్కులను మరొకరు ఉపయోగించడం వల్ల కూడ ఇదిసోకుతున్నట్లు పరిశోధనలో తేలిందని వాడు పేర్కొన్నాడు.

గత నెలలో హైదరాబాద్ లోని 'అపిల్' కేంద్రంలోని 352 కంప్యూటర్లకు 48 గంటల్లోనే వైరస్ సోకిందట. దాంతో కేంద్రాన్ని ఒకరోజంతా మూసివేసి, డిస్కులను క్లీన్ చేయాల్సి వచ్చిందట.

ఇది ఇలావుండగా బొంబాయిలోని అపిల్ కంప్యూటర్ కేంద్రం విద్యార్థులు ఈ వైరస్‌ను ని ర్మూలించే 'కిల్ బ్రెయిన్' అనే వ్యాక్సిన్‌ను కనుగొన్నారు. చెడిపోయిన డిస్కును ఈ వ్యాక్సిన్‌తో రెండు నిముషాలలో ప్రక్షాళనచేస్తారట.

ఇదేవిధంగా విశాఖపట్నంలోని సుమారు ఇరవై కంప్యూటర్ ఇంజనీర్లు కొత్త వ్యాక్సిన్‌ను కనుగొన్నారు.

మొత్తానికి కంప్యూటర్ ఇంజనీర్లను ముప్పుతిప్పలుపెట్టిన ఈ వైరస్ పాకిస్తాన్ నుంచి మనదేశంలోకి అడుగెట్టిందని భావిస్తున్నారు.

అష్టపది

సొసైటీ దోస్తులతో
మెల్లా సెక్సు లీల !
పరుకే గుండెలదర
కమంత కాకే గల!!

లిబియా గూఢచారితో
గదిలో ఏకాంత సేవ!
పాలిటిక్సు పరిమళించు
పడక క్రింద దాచేవా?

-మధుర

జయహోదా పదిలం:స్పీకర్

మద్రాసు, మార్చి 22:

అన్నా డి. ఎమ్. కె. ప్రధాన కార్యదర్శి కుమారి జయలలిత ప్రతిపక్ష నాయకురాలిగా తమిళనాడు శాసన సభలో కొనసాగుతారు.

శాసన సభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వలేదంటూ కుమారి జయలలిత ఇచ్చిన వివరణను శాసన సభ స్పీకర్ శ్రీ తమిళరసి మగన్ బుధవారం అంగీకరించారు.

ఈ విషయమై కుమారి జయలలిత నుండి తనకు బుధవారం లేఖ అందిందని, దానిని సభ. రాజ్యాంగ నిబంధనలనుసరించి పరిశీలించినట్లు స్పీకర్ వెల్లడించారు.

ఈ వివరణ లేఖ కుమారి జయలలిత స్వయంగా రాసినందువల్ల రాజీనామాను అంగీకరించలేదనిఆయన చెప్పారు.

శాసనసభ్యత్వానికి తాను రాజీనామా ఇవ్వటం లేదన్న వివరాన్ని పత్రికా ప్రతిపక్ష నాయకురాలు కుమారి జయలలిత అసెంబ్లీ స్పీకర్ శ్రీ తమిళరసి మగన్‌కు ఒకలేఖ రాశారు.

లేఖలో తమ శాసనసభా సభ్యత్వాన్ని స్పీకరుకుసమర్పించిన వ్యక్తి తాలూకు వివరాలతో పార్టీ ప్రయత్నించిందని కూడా శ్రీ తిరునావుక్కరసు తెలియ చేశారు.

ఎన్నికల నిమిత్తమై సేకరించిన దిపాజిట్ల డెల్లింపు కూడా దాదాపు పూర్తవుతోందని ఆయన చెప్పారు.

ఎ.ఐ.ఎ.డి.ఎం.కె.నాయకురాలు కుమారి జయలలిత రాజీనామా లేఖ ప్రతిని పత్రికలకు అందించటంలో సత్రదాసునగర పోలీసుకమీషనర్ శ్రీ వి. పొన్నై పాండ్యన్ సి.ఐ.డి విభాగ ఐజీ సందలని ఆ పార్టీ ఉపప్రధాన కార్యదర్శి శ్రీ హంచే డిమాండ్ చేశారు.

ఈ సంఘటన నెలిపోస్లనిఘటనన్నాడుణమైంది. ఇలా టిక్కిసందర్భంలో కేంద్ర ప్రభుత్వంకేవలం మౌనసాక్షిగా మిగిలి పోరాదు' అని ఆయన అన్నారు.

సభ్యులు స్పీకర్‌కు వ్రాసిన లేఖను తెలిపే హక్కు పోలీసులకు లేదని, అలా తెలపటం ద్వారా శాసనసభలో ప్రతిపక్ష నాయకురాలి హక్కులపాటు స్పీకర్ హక్కులకు కూడా భంగం

(మిగతా 2 వ పేజీలో)

ఉగ్రవాదంపై బ్రిటన్ కొత్తచట్టం

లండన్, మార్చి 22:

బ్రిటన్‌లో నివసిస్తున్న సిక్కు ఉగ్రవాదుల కార్యకలాపాలను అరికట్టటానికి బ్రిటిష్ ప్రభుత్వం కొత్త చట్టాన్ని అమలుచేస్తోంది. ఈ చట్టం బుధవారం నుండి అమలులోకి వచ్చింది.

ఈ చట్టంప్రకారం ఉగ్రవాదానికి మద్దతుపలికేవిధంగా ఏలాటి విధానాలను, అస్త్రులను స్వీకరించటంకానీ, విక్రయించటంకానీ శిక్షార్హమైన నేరం అవుతుంది.

అలాగేదేశంలోకి ప్రవేశించరాదని ఎవరినైనా ఆదేశించే అధికారం హోంమంత్రికి లభిస్తుంది. అనుమానితులను 48 గంటలపాటు నిర్బంధించవచ్చు. ఆ నిర్బంధాన్ని మరో అయిదురోజులు పొడిగించవచ్చు. ఉత్తర దీవులలో కూడా యీ చట్టం వర్తిస్తుంది. ఇతర ఉగ్రవాద సంస్థల కూడా యీచట్టం పరిధిలోకి వస్తాయి.

బ్రిటన్‌లో చట్టవిరుద్ధంగా మత సంస్థలలో సేకరించినసొమ్ముస్వాధీనం చేసుకోవటానికి భారత, బ్రిటన్ దేశాలలో అధికార యంత్రాంగాన్ని నెలకొల్పుతున్నాడు.

శ్రీలంక సమ్మెలో 22మంది మృతి

కొలంబో, మార్చి 22

శ్రీలంకలో సింహళీయుల అధిపత్యతకల ప్రాంతాల్లో బలవంతంగా బంద్ చేయించే ప్రయత్నంలో బుధవారం జనతా విముక్తి పెరమున (జెవిపి) బస్సులమీదపడి దాడిచేసి బాంబులువిసరడంతో పౌరజీవనస్తంభించిపోయింది. ఈ సందర్భంగా చెలరేగిన హింసకాండలో 22మంది మరణించారు.

తాము ఇచ్చిన బంద్ విజయవంతం కావాలనే పట్టుదలతో జె.వి.పి కార్యకర్తలు ఈ ఆరాచకాలకు పాల్పడ్డారనీ అధికారులు అంటున్నారు. అంబలనిగోడా పట్టణంలో తీవ్రవాదులు ఒక ప్రభుత్వ బస్సుపై దాడిచేయడంలో ఒకవ్యక్తి మరణించాడు. వివిధ ప్రాంతాలలో బస్సులపై జరిగిన దాడిలో అనేకమంది గాయపడ్డారు.

వావువత్త రాజధాని బుధవారం దేశ వ్యాప్తంగా చేసిన నిరసన ప్రదర్శనలో 4గురు మరణించారని. అనేక దాహనాలు దగ్ధమయ్యాయని, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసివేయించారని మిలటరీ అధికారులు చెప్పారు.

దక్షిణ శ్రీలంకలో మూడు పట్టణాల్లో బస్సులపై తీవ్రంగా దాడులు జరిగాయని వారు పేర్కొన్నారు. అనేక చోట్ల బస్సులలో ప్రయాణీకులను దింపివేసి వాటికి నిప్పంటించారు.

కొలంబోకు ఉత్తర ప్రాంతంలోని జఎలా వద్ద మూడు శరీరాలు దగ్ధమవుతుండగా చూసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు

శ్రీలంక దక్షిణ ప్రాంతంలో కొంతమంది హత్యకు నిరసనగా పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఈ సమ్మెకుపిలుపునిచ్చింది.

15వందల మంది గెరిల్లాల మృతి

మాస్కో, మార్చి 22:

అఫ్ఘనిస్తాన్‌లోని జలాలాబాద్ వద్ద గత మూడురోజులుగా సాగుతున్న పోరాటంలో 15వందల మంది తిరుగుబాటుదారులు మరణించారని మాస్కో రేడియో, ప్రావ్దా బుధవారం తెలిపాయి.

రెండు డివిజన్ల పాక్ సైన్యాలు అఫ్ఘన్ సరిహద్దులవద్ద తిష్టవేసి జలాలాబాద్‌పై తిరుగుబాటు చేస్తున్న గెరిల్లాలకు సహాయంచేస్తున్నట్లు వార్తలందుతున్నాయి.

వెస్ట్ బాంక్‌లో అల్లర్లకు సమీరే కారణం

బాగ్దాద్, మార్చి 22 :

దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులవల్ల పాలస్తీనీయుల దగ్గరినుంచి ప్రతిఘటన ఎక్కువకలుగుతుందని పాలస్తీనా విమోచన సంస్థ అధ్యక్షుడు శ్రీ యాసర్ అరాఫత్ అన్నాడు. ఆక్రమిత ప్రాంతాలలో హింసాత్మక ఘటనలు చెలరేగటానికి కారణం యిజ్రాయేల్ ప్రధానమంత్రి శ్రీ షమీర్ అని శ్రీ అరాఫత్ ఆరోపించాడు.

సోమవారం నాడు అర్జెంటీనా ఒక పత్రికా సమావేశంలో పాల్గొంటూ ఆయన వెస్ట్‌బాంక్, గాజాస్ట్రిప్‌లలో పాలస్తీనా ఉద్యమాన్ని అణచివేయటానికి ఇజ్రాయేల్ ప్రభుత్వం కొంటున్న చర్యలను ఎండగట్టాడు.

దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయేల్ చేస్తున్న అరాచకాలు ఎక్కువై, అరబ్ దేశాలకు కూడా వ్యాపించే ప్రమాదముందని శ్రీ అరాఫత్ అన్నారు.

శ్రీకాంత్‌కు గాయం-వెస్టిండీస్‌విజయం

జార్జిటౌన్, మార్చి 22:

భారత-వెస్ట్‌ఇండీస్ జట్ల మధ్య జరిగిన 5మ్యాచ్‌ల ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్ సీరీస్‌ను కోల్పోవడంతో పాటు భారతజట్టు రానున్న వెస్ట్‌సీరీస్‌లో పాల్గొనవలసిన అతి ముఖ్యమైన ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ శ్రీకాంత్ గాయపడి, స్వదేశం తిరిగిపోవలసిన పరిస్థితి ఏర్పడ డంతో భారతజట్టుకు వెస్టిండీస్ పర్యటన ఒక పీడకలలా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడింది.

మొదట 4 వన్‌డే మ్యాచ్‌లలోను విజయం సాధించిన వెస్టిండీస్‌జట్టు, 5వ చివరిమ్యాచ్‌లోకూడా 101 పరుగుల తేడాతో భారత్‌జట్టును ఓడించి 5-0తేడాతో సీరీస్‌ను కైవసం చేసుకొన్నది.

వర్షం కారణంగా ఓవర్ల సంఖ్యను 44కు తగ్గించగా, వెస్టిండీస్‌జట్టు 2 వికెట్ల నష్టానికి 289పరుగులు చేసింది. భారత్‌జట్టు ఫీల్డింగ్ సరిగా లేకపోవడంతో 6క్యాచ్‌లను జారవిడిచి, వెస్టిండీస్ స్కోరును అరికట్టడంలో విఫలమయ్యారు.

గ్రీనిడ్జ్ 80, హాయన్స్ 152, రిచర్డ్‌సన్ 42 పరుగులు చేశారు. విజయం సాధించడానికి 290 పరుగులు చేయవలసిన భారతజట్టు నిర్ణీత 44 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి కేవలం 188 పరుగుల మాత్రం చేయగలిగింది. భారత్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ శ్రీకాంత్ 17 పరుగులు చేసిన తర్వాత వెస్టిండీస్ పాస్ట్ బౌలర్ ఇయాన్‌బిషప్ వేసిన బంతి తగిలి ఎడమ చేతికి గాయంతగలడంతో అట నుండి విరమించుకొన్నాడు.

శ్రీకాంత్ రిటైర్ కాకముందే మరో ఓపెనర్ అమర్‌నాథ్ 6 పరుగులకు అవుటయ్యాడు. తర్వాత సిద్ధు 4, వెంగసర్కార్ 22, అజరుద్దీన్ 19, కపిల్‌దేవ్ 38, రవిశాస్త్రి 3, అజయ్‌శర్మ 30, అర్షద్ అయూబ్ 2పరుగులకు అవుటయ్యారు. కిరణ్‌మోరె 20, చేతన్‌శర్మ 6 పరుగులతో అవుట్‌కాకుండా నిలిచారు.

ఎక్స్‌ట్రాలు: 21. వెస్ట్ ఇండీస్ బౌలర్లలో రిచర్డ్స్ 3, వాల్ష్ 2, ఆంబ్రోస్, బిషప్‌లు చెరో ఒక వికెట్టు పడగొట్టారు.

అటనుండి విరమించుకొన్న శ్రీకాంత్ చేతికి ఎక్స్-రే పరీక్ష నిర్వహించగా, చేతి ఎముక విరిగినట్లు వెల్లడయింది. భారత జట్టు మేనేజర్ వెంకట్రాఘవన్ విలేఖరులతో మాట్లాడుతూ, శ్రీకాంత్ కనీసం 8 వారాలు విశ్రాంతి తీసుకోవలసి ఉంటుందని, అతనిని స్వదేశం పంపించి, అతని స్థానంలో వెస్టిండీస్‌లో అడ్డదానికి దక్ష్యా.వి. రామన్‌ను రప్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపాడు. భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య మొదటిటెస్ట్ న్యూఢిల్లీలో ఈనెల 25న ప్రారంభమవుతుంది.

'మహత్తరశక్తి'గా రూపొందండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రముఖ నటుడు శ్రీ కృష్ణ అభిమానులంతా తరలిని ఒక మహత్తరమైన శక్తిగా తయారై రానున్న ఎన్నికల సంగ్రామంలో కాంగ్రెస్ (ఐ) పార్టీకి పట్టాభి తెలుపుతూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కృష్ణసేన గౌరవ అధ్యక్షులు శ్రీ ఉప్పంపాటి సూర్యనారాయణబాబు ప్రకటించారు.

ఆదివారంనాడు గాంధీ భవన్‌లో జరిగిన 'కృష్ణసేన' అభిమానుల సమావేశంలో ఆయన పైవిధంగా పేర్కొన్నారు. కృష్ణసేన అధ్యక్షులు శ్రీఅడుకుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కృష్ణ అభిమానులకు రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు.

కృష్ణసేన కార్యకర్తలను గుర్తించి వారికి పి.సి.సి. మరియు యువజన కాంగ్రెసులో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

అర్గనైజర్ శ్రీ వి. శేషుప్రసాద్ స్వాగతం పలకగా, శ్రీ రాందాసు, శ్రీ మల్లేష్, శ్రీ మహిపాల్‌రెడ్డి, శ్రీ ప్రకాష్‌గౌడ్, శ్రీ అనుదర్‌గౌడ్ మొదలగువారు సభలో ప్రసంగించారు.

నిజామాబాద్ పరిషత్‌చే అంచెనాల ఆమోదం

నిజామాబాద్, మార్చి 22:

జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీమతి లలిత అధ్యక్షతన నిజామాబాద్ జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 18,19 తేదీలలో జరిగింది.

ఈసమావేశంలో జిల్లాశాసనసభ్యులు కలెక్టర్‌తోపాటు టూరిజం శాఖామంత్రి శ్రీఖలీముద్దీన్ బాబూఖాన్ పాల్గొన్నారు.

ఈసమావేశంలో సభ్యులు 1987-88,1988-89 శాఖాలకు సవరించిన బడ్జెట్ అంచనాలను, 1989-90 బడ్జెట్ అంచనాలను ఆమోదించారు.

జిల్లా పరిషత్ బడ్జెట్‌లో 15 శాతం నిధులను షెడ్యూల్డు కులాల వారి సంక్షేమ నిమిత్తం హాస్టళ్ల నిర్వహణకు షెడ్యూల్డు తెగల సంక్షేమం కొరకు 3 శాతం నిధులను, సభ్యులు ఆమోదించారు. మహిళా శిశుసంక్షేమానికి రు.612 చేలు వ్యయాన్ని ఆమోదించారు.

మంత్రి శ్రీబాబూఖాన్ మాట్లాడుతూ మార్చి 26న జిల్లా సమీక్ష మండలి సమావేశం జరుగుతుందని సభ్యులకు తెలిపాడు.

ప్రమాదస్థితి నుండి 30వేల మంది తరలింపు

మాస్కో, మార్చి 22:

రష్యాలో మంగళవారంఅమ్మోనియా టాంక్ పేలిన ప్రాంతం నుండి 30 వేల మందిని బాధితులు చేయించారు.

ఈ ప్రమాదంలో పలుగురు మరణించారని 50 మంది గాయపడ్డారని మంగళవారం అలస్యంగా అందిన వార్తల వల్ల తెలుస్తోంది. రసాయనికి వివవాయువుతో కూడిన మేఘం ఆ ప్రాంతంలో వయనించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

రాత్రి తెల్లవార్లు మండుతున్న నైట్రోఫాస్ఫేటిమ్ అర్పడంరక్షణం కావడంతో రాత్రంతా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది.

సభలు-సమావేశాలు

రవీంద్ర భారతి

సా. 6.30 సూపర్‌మాన్- వాటిక మాక్స్‌మూలర్ భవన్, హైదరాబాద్.

చైనాప్రభుత్వంలో అన్నిపార్టీలకూ స్థానం

బీజింగ్, మార్చి 22:

ఇతర రాజకీయ పార్టీలు ప్రభుత్వంలో పాలుపంచుకోవడానికి వీలుగా చైనా కమ్యూనిస్టు పార్టీ అధికారులు ఒక పథకాన్ని ప్రకటించాడు. కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం క్రింద మాత్రమే వివిధ పార్టీలు సహకారం పొందుతుందని అధికార వార్తా సంస్థ 'సిన్‌హువా' స్పష్టంగా తెలిపింది.

అనేక మంది మేధావులు రాజకీయ స్వేచ్ఛ కావాలని డిమాండ్ చేయడంతో పాటు, అధికార దాహంతో కాకుండా పార్టీని విమర్శిస్తున్న వారిని కొంతమేరకు సంతృప్తిపరచేయడానికే ఈపథకం ప్రకటించారని పరిశీలకులు భావిస్తున్నారు.

జూన్, జులై నాటికి ఈప్రణాళిక, పూర్తిగా సిద్ధమవుతుందని కమ్యూనిస్టు పార్టీ కార్యాలయ అధికారి శ్రీ యాంగ్ మింగ్ పేర్కొన్నాడు. చైనీస్ వీఫుల్స్ కన్‌సల్టేటివ్ కాన్ఫరెన్స్ సభ్యులతో మంగళవారం సమావేశమైనప్పుడు ఆయన ఈ విషయం వెల్లడించాడు. రాజకీయ సంస్కరణలో ఇది ఒక భాగమని శ్రీ యంగ్ తెలిపాడు.

కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వ విధులను వేరు చేయడానికి చైనా ప్రయత్నిస్తోంది. గతంలో పార్టీ ప్రత్యక్షంగా ప్రభుత్వాన్ని నియంత్రించేది. అయితే ఇపుడు చట్టాలు రూపొందించడంతో మార్గదర్శి కత్వం ఈయడం ద్వారా ప్రభుత్వానికి సహాయపడుతుందని శ్రీ యంగ్ చెప్పాడు.

దీనితో పాటు చైనా చట్ట సభ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌ను మరింత బలపరుస్తామని ఆయన వివరించాడు. ఇంతకు పూర్వం వరకూ కమ్యూనిస్టు పార్టీ విధానాలను ఒక రబ్బర్ స్టాంప్‌లా పని చేసిన కాంగ్రెస్ అధికారాల్లో మార్పువస్తుందో, రాదో తెలియరాలేదు. చైనాలోని వాస్తవ పరిస్థితులకు పరిపక్వతలేని బహుళపార్టీ పథకం తండాలని శ్రీ యంగ్ తెలిపాడు.

చైనాలో వాస్తవ పరిస్థితులకు అనుగుణంగానే ప్రజాస్వామ్య పద్ధతిని స్థాపించడం అవసరమని. అంతేకప్ప పాశ్చాత్య దేశాలలోని పద్ధతిలాని, ప్రస్తుతం తైవాన్‌లో కొనసాగుతున్న విధానంకాని తమకు సరిపడవని ఆయన స్పష్టం చేశాడు.

1949లో కమ్యూనిస్టుశక్తులు నేషనలిస్టులను దేశంనుండి బయటకు గెంటివేసినప్పటినుండికూడా తైవాన్ నేషనలిస్టుల చేతిలో ఉంది. 1987లో ప్రజాపజాం ఏర్పాటును చట్టబద్ధం చేసి, మార్షల్‌లాను ఎత్తివేశారు.

ప్రతిపక్షాలు ఉండడం అన్నది గందరగోళానికి దారితీస్తుందని బీజింగ్ వాదిస్తూ వచ్చింది. ఇప్పటికే 36కాకా నికి చేరుకొన్న ద్రవ్యోల్బణం వంటి ఆర్థిక సమస్యలు పరిష్కరించడానికి మరింత బలం అవసరమని కమ్యూనిస్టు పార్టీ చెపుతోంది. పార్టీ రాజకీయ నియంత్రణను తగ్గించకపోతే ఆర్థిక సమస్యలు మరింత తీవ్రమవుతాయని మేధావులు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ పదవుల్లో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కాని వారిని కూడా నియమిస్తామని చైనా ప్రకటించింది. అంతేకాక 30మంది ఉపమంత్రులలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కాని వారు ముగ్గురుని మంత్రులుగా నియమించింది.

కమ్యూనిస్టు పార్టీ అవలంబించిన కొన్ని విధానాలు విపరీతం కావడం వారిని కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం ఈ చర్యలు తీసుకొంటుంది. కొందరు ఆరోపించారు.

దలైలామాతో చైనా సంబంధాలు

బీజింగ్, మార్చి 22:

టిబెట్‌లో ఉద్రిక్తత తగ్గించే మార్గం గురించి చర్చించడానికి టిబెట్ మతనాయకుడు శ్రీదలైలామాతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పాటు చేసుకొన్నట్లు చైనా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఒకచోట వెల్లడించారు.

టిబెట్ విషయమై అధికారస్థాయి సంప్రదింపులు జరపడానికి చైనా ఇపుడు సంసిద్ధంగా ఉందని శ్రీయాంగ్ మింగ్ బీజింగ్‌లో తెలియచేశాడు. చైనా ప్రభుత్వంతో పరస్పర సంప్రదింపులకు శ్రీదలైలామా ఇదివరకే తమ సుముఖత వ్యక్తపరిచారు.

ఇలా ఉండగా టిబెట్‌లో తిరిగి కొట్లాటలు జరగకుండా చూసేందుకు చైనా క్రొత్త నిబంధనలు విధించింది. విదేశాలలో గెరిల్లా శిక్షణ పొందిన టిబెటన్లు పరిహద్దులదాటి టిబెట్‌లో ప్రవేశిస్తున్నారని నవచైనా వార్తాసంస్థ ఆరోపించింది.

క్రొత్తగా విధించిన నిబంధనల ప్రకారం లాసాలో టిబెట్ ధార్మిక సంఘాలన్నిటి పూర్తిగా నియంత్రిస్తాడు. రాజధాని బయట ప్రాంతాల నుండి వచ్చినవారు పట్టణంలోని అధికారుల వద్ద మళ్ళీ తమ పేర్లు నమోదు చేయించుకోవలసి ఉంటుంది.

టిబెట్‌లో సంభవించిన సంఘటనలపై లిఖితపూర్వకం అమెరికా, యూరప్ పార్లమెంట్‌లు అవలంబించిన వైఖరిపై చైనా నిరసన వ్యక్తం చేసింది.

రష్యన్లనోరూరించిన క్వాలిటీ ఐస్‌క్రీం

హైదరాబాద్, మార్చి 22:

క్వాలిటీ అంటేనే అయిస్‌క్రీం. క్వాలిటీ అయిస్‌క్రీం, అని పిలవనక్కరలేదు. రష్యా ప్రజలను ఆకర్షించడానికి ఇదో కొత్త పంథా. బొంబాయిలోని క్వాలిటీ ప్రొడెక్షన్స్ కంపెనీ దీనిని ఉత్పత్తి చేస్తుంది.

రష్యా కాన్సెంట్ అయిస్‌క్రీం ఫాక్టరీ విస్తరణపై చర్చలకు ఉజ్బెక్ వాణిజ్య మంత్రిత్వ శాఖ క్వాలిటీ ప్రొడక్ట్స్ ఫాక్టరీ యజమానులను 1984 లండన్‌లో, డైరెక్టర్లు శ్రీ వంజీవ్ హూయ్, శ్రీ ఎన్.కె.పేథ్, జేస్టీబైటా కంపెనీ ఎం.డి. శ్రీ ఆర్.కె.అగర్వాల్ రష్యా వెళ్ళి ఉజ్బెక్ డిప్యూటీమంత్రి ఉస్మాన్‌ఖాదజేవ్, పాం లోర్డ్ చీఫ్ ఎ.ఖిదోఖోవ్, ఉజ్బెక్ వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో చర్చలు జరిపాడు.

ఉజ్బెక్ రాష్ట్రంలో ఒక కొత్త ఆధునిక ఫాక్టరీ నెలకొల్పటానికి, భారతీయ సాంకేతిక పరిజ్ఞానం, డిజైన్ అందించడానికి ఉభయ దేశాల వారు అంగీకరించారు.

హూనేలో నెలకొల్పిన క్వాలిటీ అయిస్‌క్రీం ప్లాంట్‌లో అయిస్‌క్రీం తయారీ దగ్గర నుంచి చక్కగా పాక్ చేసే వరకు జరిగే పని అంతాఆటోమెటిక్‌గా జరుగుతుంది.

క్వాలిటీ అయిస్‌క్రీం తయారీలో అత్యంతాధునికమైనపరికరాలు వాడతాడు అంతర్జాతీయ స్థాయి నందుకొన్న క్వాలిటీ సంస్థ గల్ఫ్ దేశాలలో సంయుక్త నిర్వహణలో ఫాక్టరీలుఉన్నాయి. విజయవాడ, నాగపూర్, గోవా, పూనే అహ్మదాబాదు, ఉజ్జయిని నగరాలలో క్వాలిటీ ప్రొంచయిస్ యూనిట్లు ఉన్నాయి.

అయిస్‌క్రీమ్‌చేసే విధానాన్ని అభివృద్ధి పరచడమేకాకుండా పాకింగ్‌లో కూడా క్వాలిటికి గొప్ప పేరు వుంది. ఇటీవల ఐస్‌క్రీమ్ కేకులు, టీపర్స్, అయిస్‌క్రీం సాండ్‌విచ్ క్వాలిటీ బాదిని బొంబాయిలో ప్రవేశపెట్టారు. రష్యాలోకూడా అంతే.

క్వాలిటీ యాజమాన్యం, ఉజ్బెక్ వాణిజ్య మంత్రిత్వశాఖల మధ్య ఒప్పందం కుదిరింది.

విజయవాడలోని క్వాలిటీ అయిస్‌క్రీమ్, వి.వి.సి ఫుడ్స్ కంపెనీ నిర్వహిస్తోంది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రవేశించి బాగా ప్రచారంలోకి వచ్చింది. హైదరాబాద్, మార్కెట్‌లో మరో మూడు క్రొత్త వైరటీ అయిస్‌క్రీమ్ ఉత్పత్తులు త్వరలో ప్రవేశపెడతారు.

రష్యాలో భాషా సమస్య

మాస్కో, మార్చి 22:

ఇతర యూనియన్, రిపబ్లిక్కులలో నివసిస్తున్న రష్యన్‌లు స్థానిక భాషలను అభ్యసించే విషయంపైన-ద్విభాషా సూత్రం అమలుపైన-'ప్రావ్దా' యిటీవల ఒక వ్యాసం ప్రచురించింది. ఆయా యూనియన్ రిపబ్లిక్కుల స్థానిక ప్రజలకు రష్యన్ నేర్పడానికి, అక్కడ నివసించే రష్యన్‌లకు స్థానిక భాష నేర్పడానికి తగిన ఏర్పాట్లను గావించారని కూడా 'ప్రావ్దా' పేర్కొన్నది స్థానిక భాషలకు అధికారహోదా కల్పించడం తర్కబద్ధము, హేతుయుక్తమూనని మాస్కో విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ మాయాన్సెవం దోనా పేర్కొన్నాడు.

సోవియట్ దేశ మందలి, వేర్వేరు ప్రాంతాల మధ్య ఆర్థిక సంబంధాలను బలపర్తరమొనర్చేందుకైరష్యన్, స్థానిక భాషను మాట్లాడే వారి మధ్య మరింత సాన్నిహిత్యాన్ని, సమైక్యతను పెంపొందించాల్సి వుంది. అలా జరిగితేనే ప్రధాన పారిశ్రామిక సముదాయాల నిర్మాణం, సమర్థవంతమైన పనితనం, ఒక ప్రాంతంనుండి మరో ప్రాంతానికి నిపుణుల బదిలీ సుసాధ్యమవుతాయని 'ప్రావ్దా' వ్యాసం పేర్కొన్నది. ఏ వ్యక్తి అయినా కొత్త ప్రాంతంలో నివసించాల్సి వచ్చినప్పుడు, ముఖ్యంగా ప్రధాన సాంస్కృతిక కేంద్రాలనుండి దూరంగా ఉన్నప్పుడు, స్థానిక భాష పరిజ్ఞానం అతనికి ఎంతయినా ఉపయుక్తంగా ఉంటుంది. రష్యన్ భాష మాట్లాడేవాడు పెద్ద సంఖ్యలో వున్న నగరాలలోని వారికి యిట్టి అవసరం అంతగా కన్పించకపోవచ్చు.

తమకు సాదర ఆతిథ్యమిచ్చిన స్థానిక ప్రజల భాష, సంస్కృతుల యెడరష్యన్‌లను సాంప్రదాయికంగా గల గౌరవభావం, అనేక జాతీయ భాషల అభివృద్ధి క్రమంలో రష్యన్ భాషా కార్యక్షేత్రాలు, నిపుణులు అందజేసిన మహత్తర పోరాటంపట్ల స్థానిక ప్రజల గౌరవభావం సర్వ విదితాలే. కాని యిట్టి సత్సంప్రదాయాలను సర్వత్రా ఒకే విధంగా పాటిస్తున్నారని చెప్పడానికి వీల్లేదు. అందువల్ల ఆయా యూనియన్ రిపబ్లిక్కులలో నివసించే కొందరు రష్యన్‌లకు స్థానిక ప్రజల మర్యాద పూర్వక పలకరింపులు కూడా తెలియవంటే అతిశయోక్తి కాబోదు. వారికి, నిజంగా నేర్పుకోవాలని ఉన్నా, ఎవరి వద్ద నేర్చుకోవాలో తెలియని పరిస్థితి కూడా యిందుకు కొంత కారణం. ఇట్టి పరిస్థితిని అధిగమించేందుకై భాషాభ్యసన తరగతుల ఏర్పాటు, పాఠ్య గ్రంథాల, అధ్యయన సహాయకాల ప్రచురణ ఎంతగానో తోడ్పడతాయని ప్రొఫెసర్ స్నెవలదోనా చెప్పాడు.

గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష

జడ్చర్ల, మార్చి 22:

మహబూబ్‌నగర్‌జిల్లాలోని రాష్ట్ర సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యాసంవత్సరం 5వ తరగతిలో చేరేందుకు ఏప్రిల్9న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని వసంధిత అధికారి శ్రీ పి. వెంకటయ్య తెలిపాడు.

ఈ పరీక్షపూర్వ పంచాయితీ సమితి కేంద్రాలన్నిటిలోను జరుగుతుందని చెప్పాడు.

వినియోగదారులలో అప్రమత్తత అవసరం

అదోని, మార్చి 22:

ప్రతినిత్యం వినియోగదారులు కొనుగోలు చేయడంలో ఏదో ఒక రకంగా మోసపోతూనే ఉంటారని, అందుకుగాను వినియోగదారులు అప్రమత్తతతో ఉండాలని, అందుకుగాను వినియోగదారుల సంఘం అవసరమని ప్రభుత్వ అధికారులు, అనధికారులు, ఈ నెల 15వ తేదీన ఎం.ఆర్.ఓ. ఆఫీసు ఆవరణలో జరిగిన "వినియోగదారుల దినోత్సవం" లో పేర్కొన్నారు.

సభకు అదోని ఆర్డీఓ శ్రీ ఎం. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. అదోని ఎం.ఆర్.ఓ. శ్రీ కె.టి. గుప్త అధ్యక్షోపన్యాసం పలికారు. ప్రభుత్వోద్యోగుల తరపున ఎ.సి.టి.ఓ. శ్రీ సూర్యనారాయణ. కొలతలు-తూకాలు ఇన్స్‌పెక్టరు శ్రీ పరీఫ్ మాట్లాడుతూ వివిధ వినియోగదారుల రక్షణ చట్టము నందలి ముఖ్య అంశాలు వివరించారు. వస్తువుల కొనుగోలులో వినియోగదారులకు నష్టం కలిగితే పరిహార సౌకర్యం ఉందని, వస్తువు తక్కువ ఇచ్చినా, ఎక్కువ ధర తీసుకొన్నా చర్యలు తీసుకోవచ్చునని, అందుకుగాను వినియోగదారులలో జాగ్రత్త ఎంతేని అవసరమని అన్నారు.

గ్రామాలలో నిత్యావసర వస్తువుల పంపిణీ సరిగా లేదని, తూకాలు, కొలతలు సరిగ్గా ఉండవని, ఇచ్చితమైన వేళలలో చౌక డిపోలు తెరచి ఉంచరని, చౌక డిపోలో కొన్న బియ్యాన్ని ఇతరులకు అమ్ముకొంటున్నారని కొన్ని తన అనుభవాలను శ్రీ దాసరం సీతారామిరెడ్డి తెలిపాడు.

వినియోగదారులు వ్యాపారుల చేతిలో మోసపోతుంటారని, వస్త్రాల విషయంలో రాష్ట్రాలలో ఒకే విధానం లేదని, అందుచేత వినియోగదారులలో జాగ్రత్త అవసరమని తెలుపుతూ, వస్తువుల ధరలు ఖచ్చితంగా నిర్దేశిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు అవసరమని స్థానిక ఐ.టి.ఐ. 'కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సి. సుదర్శనం అన్నాడు.

ప్రతినిత్యం వాడే గ్యాస్ సిలెండర్ల తూకాలు, పాడి తదితర విషయాలలో మోసపోయే అవకాశముందని, మోసపు వ్యాపారుల ప్రకటనలపట్ల జాగ్రత్త అవసరమని స్థానిక కాలేజి ఆర్థిక శాస్త్ర విభాగం అధిపతి ఆచార్య శ్రీ ఎ. చంద్రమౌళి అన్నాడు. లెక్చరర్ శ్రీ చంద్రమౌళి, శ్రీమతి జి. అపిలక్ష్మి, జనతా పార్టీకిచెందిన శ్రీ బి.వి.ఆర్. రెడ్డి తదితరులు ప్రసంగించారు.

వినియోగదారులు దోపిడీకి గురికాకుండా ప్రతి పట్టణానికి వినియోగదారుల రక్షణ సంఘం ఏర్పాటు చేయడం జరుగుతుందని అర్డీఓ శ్రీ ఎం. సుబ్బారెడ్డి హామీ ఇచ్చాడు.

వినియోగదారులలో ఐక్యత అవసరమని, అవసరమైన వస్తువులనే కొనాలని, సివిల్ సప్లైస్ అవకతవకలు తెల్పితే తగుచర్య తీసుకొంటామని, త్వరలోనే పట్టణ 'కన్సూమర్ కౌన్సిల్' ఏర్పాటు చేయడం జరుగుతుందని తెల్పుతూ, ఎం.ఆర్.ఓ. శ్రీ కె. తిమ్మయ్య గుప్త వందన సమర్పణ గావించాడు. (కం)

జయహోదా పదిలం

(1 వ పేజీ తరువాయి)

కరగిందని ఆయన ఆరోపించాడు.

నగర పోలీసు కమిషనర్‌పైస్పీకర్ చర్య తీసుకోవాలని ఆయన కోరాడు. ఈ సమయంలో తగిన న్యాయంకల్పించడానికి కేంద్ర హోంశాఖ వెంటనే జోక్యం చేసుకోవాలని శ్రీ హండే కోరాడు.

కుమారి జయలలిత వివరణ లేఖను స్పీకర్ ఆమోదించటం సహజమని, దీనిలో ఒకడు ఓడిపోవటం, మరొకడు గెలవటం అనే ప్రసక్తిలేదని ఆయన చెప్పాడు. శ్రీ నటరాజన్ ఇంటిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న లేఖలు స్పీకర్‌కు, పత్రికలకు చేరటంలోని రహస్యం బయటపడవలసిన అవసరం వుందని శ్రీ హండే అన్నాడు.

జడ్జిపై సాక్షిదాడి

కుమారి జయలలిత నిర్బంధిదరఖాస్తులను విచారిస్తున్న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అడుదాలంపై ఒక సాక్షిదాడి చేయబోయాడు.

జాగివున్న యీ 24ఏళ్ల సాక్షి న్యాయ[illegible] మునిసి[illegible] అరెస్టు చేసి పంపివేశారట. ఈ సమయంలో కోర్టు గదిలో దసేదాడు ఎవరూ లేరు.

ఈ సంఘటనపై ఒక సీనియర్ న్యాయవాది విచారం వ్యక్తం చేయగా 'జడ్జి జర్నలిస్టులు వుంది' అని న్యాయమూర్తి శ్రీ అడుదాలం వ్యాఖ్యానించాడు.

'దావుని మనుషులు అవసరేద్ద. పన్ను కాపాడటానికి భగవంతుడు వున్నాడు' అని ఆయన అన్నారు.

పద్దతుకోసం అన్నాడి.ఎమ్.కె విజ్ఞప్తి

తమిళనాడులో డి.ఎమ్.కె ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎదుర్కోవడానికై అన్నా డి.ఎమ్.కె. బుధవారం వన్నియార్ల సంఘంతో సహా వివిధ ప్రజాస్వామ్య పక్షాల, సంస్థల సహకారాన్ని కోరింది.

పి.పి.ఐ, తమిళనాడు జనతాపార్టీ, ఇండియన్ కమ్యూనిస్టుపార్టీలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తాము ఈనెల 24వనిర్వహించనున్న రాష్ట్ర వ్యాపిత ర్యాలీలో పాల్గొనడానికి అంగీకరించాయని అన్నా డి. ఎమ్. కె. ఉపప్రధాన కార్యదర్శి శ్రీ సోమసుందరం విలేకరులకు చెప్పాడు. తమ పార్టీ సాగిస్తున్న ఈ పోరాటంలో భాగస్వామి కావలసిందిగా ఆయన కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశాడు.

పోలీసుల పద్దతి పద్దతే

ఎ.ఐ.ఎ.డి.ఎమ్.కె [illegible] కార్యదర్శి కుమారి జయ[illegible] సహోదరుడు శ్రీ నటరా[illegible] తీసుకొన్న చర్య[illegible] పత్యుడు శ్రీ అల్లా[illegible] ర్థించాడు.

పోలీసుల చర్య[illegible] గర్భవివయాల్లోకలగజే[illegible] అవివేకికి పాల్పడిన[illegible] తీసుకోవడమేనని [illegible] చేసిన ఒక పత్రి[illegible] పేర్కొన్నాడు.

ఎం. డి. ఒ [illegible]

హైదరాబాదు, [illegible] రంగారెడ్డి జిల్లా [illegible] లోకమంత్రి [illegible]

మహబూబ్‌నగర్‌లో బ్లూఫిలిమ్‌ల బెడద

మహబూబ్‌నగర్, మార్చి 22:

ఇటీవల పట్టణంలో బ్లూఫిలింల బెడద విపరీతమయింది. పట్టణంలో కుక్కగొడుగుల్లా వెలుస్తున్న వీడియో పైరసీలకు అంతులేదు.

ఈ వీడియో వ్యాపారం పోటీలో నిలబడి నెగ్గేందుకు, వ్యాపారస్తులు అనేక ఎత్తులు, జిత్తులు వేస్తున్నారు. వీటిపర్యవసానంగానే వీడియోహక్కులు లేని విస్తారమాన వీడియో క్యాసెట్లను అద్దెకు ఇవ్వడం జరుగుతోంది.

ఒక్క క్యాసెట్‌ను నిదిరూపాయలకు అద్దెకు ఇస్తారు. ఇందులో లాభాలు అంతంత మాత్రంగా ఉండడంతో, లాభాలు బాగా ఆర్జించాలనే తలంపుతో బ్లూఫిల్మ్‌ల క్యాసెట్లను అద్దెకిస్తున్నారు. వీటివల్ల ఒక్కొక్క క్యాసెట్ ద్వారా 30నుండి40రూపాయల వరకు యజమానికి లాభం వస్తుంది. మొదట్లో ఈ వ్యాపారం గుట్టుగానే జరిగినప్పటికి, ప్రస్తుతం మాత్రం విచ్చలవిడిగా బహిరంగంగానే కొనసాగుతోంది.

ఈ వ్యాపారానికి పట్టణంలోని పలువురు ప్రముఖులతో పాటు, వివిధ రాజకీయపార్టీల నాయకుల అండదండలు ఉండడంతో పోలీసులుకూడా కిమ్మనడం లేదు.

సమాజానికి అయువుపట్టు అయిన నేటి యువతపై ఈ అశ్లీల చిత్రాలు ప్రభావం చూపి, యువతను నిర్వీర్యపరచే పరిస్థితులు ఏర్పడవచ్చునని, ప్రజలు తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

సిద్ధిపేటలో బందిపోటు దొంగల అరెస్ట్

సిద్ధిపేట, మార్చి 22:

సిద్ధిపేటలో యీనెల 13న వడ్డెర గుడిసెల సమీపంలో అంతర్ జిల్లా బందిపోటు దొంగలను అరెస్టు చేసినట్లు సిద్ధిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. మధుసూదన్‌రెడ్డి విలేఖరులకు తెలిపాడు. ఈ బందిపోటు దొంగలు మాదాపూర్‌కు చెందినఅల్లెపు యెల్లయ్య (30), సిద్ధిపేటకు చెందిన కుంచం బలయ్య (28), కవ్వరి మల్లయ్య (21), జక్కాపూర్‌కు చెందిన అల్లం కనుకయ్య (20) మరో ఆరుగురు బంది పోట్లకు పిట్టలావురం, చాదారం, మాదాపూర్ గ్రామాల్లో జరిగిన బందిపోటు దొంగతనాలకు సంబంధం గలదని సి. ఐ. తెలిపాడు. రామాయంపేట, దోమకొండ, వేములవాడల్లో జరిగిన బందిపోటు దొంగతనాలలో వీరికి సంబంధమున్నట్లు ఒప్పుకొన్నారని, వేములవాడలో హత్య చేసి దోపిడి చేసిన కేసులో కూడ ఉన్నారని ఆయన చెప్పాడు. ఈ బందిపోటు దొంగలకు పెద్ద రాముడు నాయకత్వం వహిస్తున్నాడని, పరారీలో వున్నాడని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చెప్పాడు. అరెస్టు చేసిన బందిపోటు దొంగలనుండి నంగాడు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన తెలిపాడు. సిద్ధిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధిపేట రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ కె.సి.ప్రసాద్ సిద్ధిపేట పట్టణసబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీవిజయకుమార్, పోలీసు సిబ్బంది, ఈ బందిపోటు దొంగలను పట్టుకొన్నారు. అరెస్టు చేసి కోర్టుకు పంపారు. పరారీలో వున్న బందిపోటు దొంగలకొరకు గాలిస్తున్నారు. (కం)

చౌక డిపో డీలర్ల సస్పెన్షన్

అదోని, మార్చి 22:

నిత్యావసర సరుకులకు సకాలంలో డి.డి.లు కట్టి స్టాకు ఎత్తుకొనని, పరుగు ఫుంకిలీలో అవకతవకలకు పాల్పడిన డీలర్లను సస్పెండు చేసినట్లు అదోని ఆర్డీవో యం.ఆర్.వో తెలిపాడు.

కిరోసిన్ నూనె సక్రమంగా పంపిణీ చేయనందున విన్న హరివాణం గ్రామ డీలరును అదోని 25 వార్డు పాడ్డు 1డీలరును సస్పెండు చేసినట్లు సకాలంలో డి.డిలు కట్టి నిత్యావసర వస్తువులను ఎత్తుకోనందుకు 16 వార్డు 1 డీలరును 18వ వార్డు పాడ్డు 1, 18వ వ

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికిఅన్యాయం

విజయవాడ,మార్చి 22(నవవార్త): కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయనీడుపాడుదల సాంఘిక సంక్షేమ విద్యారంగాలకు అన్యాయం జరిగిందని అఖిల భారతకిసాన్ సభ సంయుక్త కార్యదర్శి శ్రీ విప్లవదాస్ గుప్తా అన్నారు.

శనివారం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆ విధంగా అన్నారు. విజయవాడలో జరుగుతున్న ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర మహాసభల్లో పాల్గొనడానికి వచ్చారు.

గ్రామీణ ప్రజలకు ఈ బడ్జెట్ వల్ల భారం పడిందనీ, దళిత పేదగుడల వివక్షితమైందని అన్నారు. గ్రామీణులవిద్య ధికి ఎటువంటి ప్రతిపాదనలూ ఈబడ్జెట్‌లో లేవని 2వేల రూపాయల అదనపుభారాన్ని కేంద్రప్రభుత్వం ప్రజలపై మోపిందనీ అన్నారు.

ఇంటికో ఉద్యోగం వంటి హామీలు అమలు పరచలేదని శ్రీ గుప్తా విమర్శించారు. గత ఏడాది చేసిన వాగ్దానాలు ఎంత వరకు అమలు జరిగాయనీ, ఈ కొత్త హామీలు ఇవ్వడానికి అని ఆయన ప్రశ్నించారు.

కొత్తగా హామీలు వాగ్దానాలూ అమలు చేయడం కేంద్రప్రభుత్వానికి సాధ్యం కాదని అన్నారు.

విత్తనాల దిగుమతికిగాను బహుజాతి సంస్థలకు కేంద్రప్రభుత్వం రైతెన్నుడ అప్పించిందని ఆయన విమర్శించారు.

దేశంలో వ్యవసాయ కూలీలకు కొరతలేదని గొప్పగా వాడుతున్నప్పటికీ విత్తనాల దిగుమతిచేసుకోవడానికి దేశాల మీద ఆధారపడడం స్వదేశీ కూలీలను అవమానపరచడమేనని ఆయన అన్నారు ఇటీవల ఢిల్లీలోజరిగిన దేశంలోని వ్యవసాయ కూలీల సమావేశం ఈ విత్తనాల దిగుమతి పట్ల వ్యతిరేకత వ్యక్తపరచి కొన్ని తీర్మానాలు చేసిందని ఆయన చెప్పారు.

దిగుమతి విధానాన్ని నిలువరించాలనీ, తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని చెప్పారు.

"ట్రాప్సికోలా" దిగుమతి చేసుకోవడాన్నికూడాని దిపుదల చేయాలని కూడా తీర్మానం చేశామనిఆయనఅన్నారు. ఈ "ట్రాప్సికోలా" దిగుమతి వలన 300 కోట్ల రూపాయలు విదేశీ మారకద్రవ్యం నష్టపోతున్నామని కూడా ఆయన తెలిపారు.

వామపక్షాల ఆధిక్యంలో వున్న పశ్చిమబెంగాల్ బడ్జెట్‌లో 47 శాతం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి గత 11 సంవత్సరాలుగా కేటాయించడం జరుగుతోందనీ,కేంద్రప్రభుత్వం నిధులు స్థానిక సంస్థలకు, జిల్లా కలెక్టర్లకు నేరుగా విడుదలచేస్తామని చెబుతోందని ఈ విధముగా రాష్ట్ర ప్రభుత్వాలను అధిక్రమించి కేంద్రం తన ఆధిపత్యం పెంచుకోవడంకోసం చేసే ప్రయత్నమేనని ఆయన విమర్శించారు.

పాఠశాలలో దుర్వాసన

కొత్తపేట, మార్చి 22 :

కొత్తపేట మండల కేంద్రంలోని బాలబాలికల ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం మధ్యాహ్న భోజన పథకం నిలిచిపోవడంతో అప్పుడు నిలువ చేసిన 6 బస్తాల కందిపప్పు6 డబ్బాల పామాయిల్ నిర్వహణలేక నిలువ ఉండిపోయాయి. సంవత్సరం నుంచి వాటిని అక్కడే వదిలి వేయడంతో అవి కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్నదని దీనివలన విద్యార్థులు ఆరోగ్యం చెడిపోయే ప్రమాదముందని మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ వి.వాసుదేవులు కోరారు. శ్రీ కె. కృష్ణయ్య అందోళన వ్యక్తంచేశాడు. చెడిపోయిన ఆహారపదార్థాలను పాఠశాల నుండి తొలగించాలని కోరారు.



సరూర్‌నగర్ ప్రభుత్వ భూమి దురాక్రమణ

హైదరాబాద్, మార్చి 22 :

సరూర్‌నగర్ గ్రామం సర్వే నెం. 9/1 ప్రభుత్వ భూమిని సిరిస్‌మండలం కంపెనీ ఆక్రమించి, డాక్టర్స్ కాలనీ పేరుతో కోట్ల రూపాయలు విలువచేసే పెద్ద కాంప్లెక్స్ నిర్మాణం చేస్తున్నదని దీనికి యల్.బి.నగర్ మున్సిపల్ వర్మిషన్‌గాని, హుడా పర్మిషన్ గాని లేకుండా ఆక్రమ నిర్మాణం సాగుతోందని యన్.టి.ఆర్. నగర అధ్యక్షులు శ్రీ అజాద్ యం. యం. జహంగీర్ అలీ ఆరోపించాడు.

ఈ సర్వే నెం. 9/1 పూర్తిగా 540 ఎకరాలు ప్రభుత్వ స్థలమని, దీనిని 9/1 ఏబుజన్‌గా విడి విడిగా వ్రాయించి గత సర్పంచ్ ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ సహకారంతో అప్పటి రెవెన్యూ అధికారులు కుమ్మక్కయి పూర్తిగా అమ్మివేసి కోట్ల రూపాయలు సంపాదించారని ప్రస్తుతం ఈ స్థలంలో యల్. బి. నగర్, రామకృష్ణాపురం ఇంజినీర్స్ కాలనీ, హుడా కాంప్లెక్స్ తదితర కాలనీలలో పూర్తిగా గృహాలు తయారయ్యాయని అందులో దాదాపు ఈ డాక్టర్స్ కాలనీ అని ఆయన తెలిపాడు.

ఈ సర్వే నెం. 9/1లోని యన్. టి.ఆర్. నగర్‌లో గత 20 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని ఉంటున్న వీరిని వెళ్ళ గొట్టాలని మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ మీటింగ్‌లో తీర్మానము చేయించారని పైకి మాత్రం తనకు చెడ్డపేరు వస్తుందనే భావంతో యన్. టి. ఆర్. నగర్ కూల్చివేయను అని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారని ఆయన ఆరోపించాడు.

ఆక్రమించిన స్థలాలను గుడిసె వాసులు గుడిసెలు వేసుకొని ఉంటున్న యన్. టి. ఆర్. నగర్‌కు పట్టాల పంపిణీ చేసి పేద ప్రజలను ఆదుకోవాలని శ్రీ జహంగీర్ అలీ విజ్ఞప్తి చేశారు.

ఎన్యూమరేటర్లు రాకుండా కట్టుగిట్టం

18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు కావలసివుంది.

అలాగే రేపటి దగ్గర పడుతున్న నేటి వరకు ఓటర్లను కలుపవలసిన ఏ ఒక్క ఎన్యూమరేటర్ మా కాలనీకి రాలేదని యన్. టి. ఆర్. నగర్ అధ్యక్షులు శ్రీ అజాద్ యం.యం. జహంగీర్ అలీ ఆరోపించారు.

ఈ కాలనీలోని ప్రజలంతా యన్. టి. ఆర్. అభిమానులు తెలుగుదేశం పార్టీ వారు కావడం వల్లనే కావాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ మండల అధికారితో కుమ్మక్కయి ఓటర్లలిస్టులో నమోదు చేయించడం లేదని ఆయన ఆరోపించారు.

వెంటనే ప్రభుత్వం, మధ్యమంత్రి రామారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యన్. టి. ఆర్. నగర్‌కు ఓటర్ల లిస్టు నమోదుకై ప్రత్యేక ఎన్యుమరేటర్లను నియమించాలని పేదప్రజలకు ఓటుహక్కు కల్పించాలని శ్రీ జహంగీర్ అలీ విజ్ఞప్తి చేశారు. (కం)

కోట్లు ఆర్జిస్తున్న శిరోజాల ఎగుమతి

ఏలూరు, మార్చి 22 :(నవవార్త): రెండు దశాబ్దాల క్రితం ఏలూరు ఎక్కడ అంటే మాదేవల్లి ప్రక్కన అని బొంబాయిలో విదేశీ ఎగుమతి దారులు చెప్పుకొనేవారు. ఆనాడు మానవ శిరోజాల ఎగుమతికి దేశం మొత్తంమీద ఏలూరు ప్రక్కన ఉన్న మాదేవల్లి కేంద్ర స్థానంగా ఉండేది. ఆనాడు ఈ ప్రాంతం నుండి కోట్లాది రూపాయల విలువ గల శిరోజాలు ఎగుమతి అయ్యేవి.

కూడా తగ్గిపోయింది.

తరువాత సింథటిక్ (కృత్రిమ) శిరోజాలతో తయారయిన విగ్గులు చర్మానికి పోని చేస్తున్నాయన్న సత్యం వెల్లడి కావడంతో, విదేశీయులలో తిరిగి మానవ శిరోజాలతో తయారయ్యే విగ్గుల మీద ఆకర్షణ పెరిగింది. ఈ కారణంగా గత 20 సంవత్సరాలుగా మూలన పడిపోయిన శిరోజాల ఎగుమతి ఏలూరు పట్టణంలో తిరిగి పుంజుకుంది.

కొరియా, అమెరికా దేశాలకు కోట్ల రూపాయల శిరోజాలు ఎగుమతి అయ్యాయి.

సహజంగా ఊడిపోయిన వెంట్రుకలకంటే కత్తిరించిన శిరోజాల మేలైనవి, జరిదైనవి.

వివిధ ప్రాంతాల నుంచి, సుప్రసిద్ధ దేవాలయాల నుండి వచ్చిన శిరోజాలు శుభ్రపర్చి ఎగుమతి చేయడం జరుగుతుందని ప్రముఖ శిరోజాల ఎగుమతిదారు శ్రీ ఎం. మోహనగుప్తా తెలియజేసారు.

దుర్గగుడిలో కొబ్బరికాయల వేలంపాట

హైదరాబాద్, మార్చి 22 :: విజయవాడ కనకదుర్గ గుడిలో భక్తులు సమర్పించే కొబ్బరికాయలు, తదితర పూజాద్రవ్యాలు విక్రయించుకునే హక్కును ఇవ్వటంలో వేలం పద్ధతి అనుసరించవలసిందనీ, అందుకు బహిరంగ వేలం నిర్వహించాలనీ, మంగళవారంనాడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. వెంకటరామరెడ్డి కనకదుర్గ దేవాలయ కార్యనిర్వహణాధికారికి ఆదేశించారు. శ్రీ టి. కృష్ణ అనే ఒక భక్తుడు దాఖలు

హైకోర్టు ఉత్తర్వు

చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతిస్తూ 1988-89 సంవత్సరానికి నామినేషన్ ప్రాతిపదికపై, యీ కొబ్బరికాయల విక్రయించుకొనే హక్కును కల్గిస్తూ దేవాలయం ఇ.ఓ. జారీచేసిన ఉత్తర్వును కొట్టివేశారు.

పిటిషనను ఇవ్వజూపిన రు. 45 వేలు నెలసరి లీజు మొత్తంగా, యీ కొబ్బరికాయలు అమ్మే హక్కును 1989 ఏప్రిల్ నుంచి నవంబరు 30 మధ్య కాలానికి వేలంపాట ద్వారా నంక్రమింపచేయవలసిందని, దేవాలయ కార్యనిర్వహణాధికారి (ఇ.ఓ.)ను ఆదేశించారు. ఆ మొత్తానికి మించిన సొమ్మును పాడేవారికి మాత్రమే వేలంపాటలో పాల్గొనే అవకాశం ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు.

లోగడ దేవాలయ అధికారులు యీ హక్కును రు. 35 వేల లీజు మొత్తానికి అదివరకు లీజుకు తీసుకొన్న వారికి సంక్రమింపచేశారు.

నెలకు రు. 45 వేలు చొప్పున మూడునెలల అడ్డెను నమ్మకం కల్గించేందుకు డిపాజిట్ చేయవలసిందని, పిటిషనర్‌ను న్యాయమూర్తి ఆదేశించారు. తదనుగుణంగా ఆ మొత్తం డిపాజిట్ చేయబడింది.

పిటిషనరు పాట ఆమోదించబడిన పక్షంలో అయన డిపాజిట్ చేసే మొత్తాన్ని మూడు నెలలకు ధరావతుగా (అనగా సెక్యూరిటీ డిపాజిట్‌గా) పరిగణించవలసిందని, న్యాయమూర్తి ఆదేశించారు.

రాష్ట్రస్థాయిజోక్స్ పోటీలు

తెనాలి, మార్చి 22 :(నవవార్త): తెనాలి పట్టణ లయన్స్, రెమాక్లబ్‌లో రాష్ట్రస్థాయిలో జోక్స్‌పోటీలు నిర్వహించనున్నట్లు లయన్స్ అధ్యక్షుడు శ్రీ వాడేపల్లి శివలింగేశ్వరరావు తెలిపాడు. జోక్స్‌పోటీలు పోస్టుకార్డుపై దాని ఈ నెల30లోగా టి. శివలింగేశ్వరరావు పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అలంకార్ టాకీస్‌రోడ్డు, తెనాలి 522202 చిరునామాకు పంపవలసిందిగా ఆయన కోరారు.

బల్లార్ పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

నోటీసు

సరికొత్త అండర్ టేకింగ్/యూనిట్/ డివిజన్‌ను నెలకొల్పడానికి ఆమోదము కొరకు, మోనోపోలీస్ అండ్ రెస్ట్రిక్టివ్ ట్రేడ్ ప్రాక్టీసెస్ ఆక్టు 1969, సెక్షన్ 22, సబ్ సెక్షన్ 2 క్రింద ఒక దరకాస్తును కేంద్రప్రభుత్వ కంపెనీ వ్యవహారాల విభాగము, న్యూఢిల్లీ వారికి దాఖలు చేసుకొన బడుచున్నదని యిందుమూలంగా బల్లార్ పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు ప్రజలకు తెలియజేస్తున్నారు.

1. దరకాస్తుదారుని పేరు, చిరునామా : బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిజిస్టర్డు ఆఫీసు, పి.ఓ. బల్లార్‌పూర్, జిల్లా చంద్రపూర్, మహారాష్ట్ర స్టేట్ హెడ్‌ఆఫీసు : థాపర్‌హౌస్, 124, జనపథ్, న్యూఢిల్లీ – 1.
2. దరకాస్తు చేస్తున్న సంస్థయొక్క పెట్టుబడి స్వభావము — ఆథరైజుడు కాపిటల్ : రు.25,00,00,000; ఇస్యూర్డ్ కాపిటల్ : రు. 15,45,52,530; సబ్‌స్క్రయిబ్డ్ & పెయిడ్ అప్ కాపిటల్ రు.15,45,32,061.
3. దరకాస్తు చేస్తున్న సంస్థయొక్క మేనేజిమెంటు స్వరూపము, డైరెక్టర్లు మేనేజింగ్, హోల్‌టైమ్ డైరెక్టరు(ర్లు) మరియు మేనేజరులో సహా, వారి పేర్లు. — ఈ దిగువ వ్యక్తులలో కూడివున్న బోర్డు ఆఫ్ డైరెక్టర్ల పర్యవేక్షణ, అజ్మాయిషీ సూచనల ప్రకారం, మేనేజింగ్ డైరెక్టరుచే కంపెనీ నిర్వహించ బడుతుంది.
   1. శ్రీ ఎల్. ఎమ్. థాపర్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
   2. శ్రీ వి.ఎం. థాపర్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్
   3. శ్రీ ఎమ్.ఎమ్. థాపర్
   4. శ్రీ సర్. హెచ్.పి. పాండ్రా
   5. శ్రీ ఎస్.ఎమ్. రామకృష్ణరావు
   6. శ్రీ ఓ.పి. మల్హోత్రా
   7. శ్రీ నరోత్తమ్ సహగల్
   8. శ్రీ కె.ఎ. చౌకర్ – నామినీ ఆఫ్ ICICI
   9. శ్రీ ఎస్. కె. శంకర్.
4. కొత్త అండర్‌టేకింగ్/ కొత్త యూనిట్/ డివిజను స్థాపనకు తలపెట్టబడినదా? — మెస్సర్స్ బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, (BILT) యొక్క ఒక డివిజనుగా ఈ ప్రాజెక్టు అమలు పర్చబడుతుంది.
5. కొత్త అండర్‌టేకింగ్/ యూనిట్/డివిజను ఎక్కడ నెలకొల్పుతున్నారు. — ఆంధ్రప్రదేశ్ లో
6. కొత్తగా తలపెట్టిన అండర్‌టేకింగ్ యొక్క పెట్టుబడి స్వభావము. — ప్రస్తుతం వున్న BILTకి ఒక డివిజన్‌గా ఈ ప్రాజెక్టు అమలుపర్చబడుతుంది.
7. ఏ వస్తువులైనా, సామగ్రి నైనా వుత్పత్తి, నిల్వ, సరఫరా, పంపిణీ, మార్కెటింగ్‌కు ఉద్దేశించబడినదా.
   i) సరకు/ వస్తువుల పేరు — అనిలైన్ (Aniline); ఆలమ్ (Alum) (byproduct of Effluent treatment).
   ii) ఏమేరకు లైసెన్సుడు కెపాసిటీ పొందియున్నారు. — అనిలైన్ : – 10,000 TPA; ఆలమ్ : (బైప్రొడక్ట్స్) 9650 TPA
   iii) సాలుపరి టర్నోవరు అంచనా : — సుమారుగా రు. 34 కోట్లు (100 % స్థాయి వినియోగంలోకి వచ్చినపుడు)
8. తలపెట్టిన అంశము, ఏదేని సర్వీస్‌కు చెంది నట్లయితే సాధారణ విలువ, ఆదాయం టర్నోవరు. — అన్వయించదు.
9. ప్రాజెక్టు విలువ — రు. 48 కోట్లు సుమారుగా
10. ఆర్థికవనరులు సమీకరణ ఏ వనరుల నుంచి ఎంత సమీకరించేది వివరించేది — ప్రాజెక్టు ఖర్చును ఈక్రింది విధంగా భర్తీచేయబడుతుంది.

	రూ. కోట్లలో
ఇంటర్నల్ జనరేషన్/ షేర్స్ విడుదల ద్వారా	16
ఆర్థిక సంస్థలనుంచి ఇతరుల నుంచి రుణాల రూపేణా	32
మొత్తం	48

ఈ వ్యవహారంలో ఎవరికైనా ఆసక్తి ఉన్నట్లయితే, మా వ్యవహారాలలో అభిప్రాయాలను, తనకు గల ఆసక్తి యొక్క స్వభావాన్ని తెలియజేస్తూ నోటీసు ప్రచురించిన 14 రోజులలోగా మూడేసి ప్రతులను సెక్రెటరీ, డిపార్టుమెంటు ఆఫ్ కంపెనీ అఫైర్స్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, శాస్త్రి భవన్, న్యూఢిల్లీ వారికి దాఖలు చేసుకొనవచ్చును.

ఫర్ బల్లార్‌పూర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
వీరేందర్ గరడా
సెక్రటరీ

తేది : 17.3.1989

సంచలనం సృష్టించిన జంట హత్యలు

ముదినేపల్లి,మార్చి 22 :(నవ వార్త): ముదినేపల్లి నియోజకవర్గ భూటీ శాసన సభ్యులు శ్రీ కాజ రామనాథం పినతండ్రి కుమార్తెను, 55 ఏళ్ల పాలేరును శనివారం తెల్లవారు జామున 3-4 గంటల మధ్య గుర్తు తెలియని దుండగులు హత్య చేసి [redacted] హత్యలతో గ్రామం అట్టుడికినట్టుడికి పోయింది.

ముదినేపల్లి మండలం పెదగొన్నూరు గ్రామానికి చెందిన శ్రీ బొప్పన రామలింగేశ్వరరావు ఇంటికి గుర్తు తెలియని ముగ్గురు దుండగులు శనివారం తెల్లవారుజామున వచ్చి వరండాలో నిద్రిస్తున్న యింట పాలేరు శ్రీ బత్తుల పిచ్చయ్య (55)ను పరుకున్న మంచానికే కట్టి నోట్లో గుడ్డలుకుక్కి తాడుతో పీక నులిమి చంపేశారు.

తరువాత ఇంటి కిటికీ పట్టకు తాపీగా పోయి విజయవాడ నుండి బంధువులు పంపితే వచ్చామని తలుపు తియ్యమని పిలిచారు. వెంటనే ఇందిర (40) లేచి నిద్ర మత్తులో తలుపు తీసింది. వెంటనే దుండగులు ఆమెను బయటికి లాగి నైలాన్ తాడు మెడకు బిగించి దారుణంగా చంపారు.

ఈ గడబిడకు మెలకువ వచ్చిన ఇందిర తల్లి శ్రీమతి కాజ శేషారత్నం (75)ను పట్టుకుని నోట్లో గుడ్డలు కుక్కి చేతులు వెనక్కి విరిచి కట్టి ఒక ప్రక్కన పడేసారు.

దుండగులు లోపలికి పోయి బీరువా తెరిచి నగలు, డబ్బు, కొన్ని బట్టలు దోచుకుని పారిపోయారు.

ఇంతా జరుగుతున్న చుట్టుపట్ల ఎవరూ లేవలేదు.

ఉదయం పని వాళ్ళు వచ్చి రక్తం ఓరుతున్న ఇందిర శవాన్ని, కొన ఉన్న శేషారత్నమ్మను, [illegible] చూచి ఎడి ఉన్న [illegible] పారిపోయారు. [illegible] గ్రామస్థులకు తెలియచేశారు. [illegible] బంగారం 2 [illegible] 4 బంగారు [illegible] శ్రీమతి [illegible]ంది. ఇందిర [illegible] వెంటనే [illegible] హత్య [illegible] మార్చి 22 : [illegible] గుంటంపండ [illegible]కు చెందిన [illegible] గ్రూప్‌కు [illegible] హత్యచేశారు. [illegible] కట్టిన నట్టయ్యను [illegible] కాకి గోల!!

లిబియా గూఢచారితో గదిలో ఏకాంత సేవ! పాలిటిక్సు పరిమళించు వడక క్రింద దాచేవా? -మధుర

జిల్లా ఎస్.పి. భాస్కరయ్య గుడివాడ డిప్యూటీ ఎస్.పి. శ్రీ ఎం. నాగన్న హత్య స్థలాన్ని సందర్శించారు. అనంతరం పోలీసు జాగిలాలను వేలి ముద్రల నిపుణుల్ని రప్పించారు. జాగిలాలు దొడ్డి దోవగుండా రోడ్డెక్కి చేలకడ్డంగా ఉప్పరగూడెం మెయిన్‌రోడ్డు దగ్గరలోని మురుక్కాలవ దగ్గరకు [illegible] ఆగిపోయాయి. కాలువ గట్టున పట్టు చీరలు దుండగులు వదిలి వెళ్లారు. గుడివాడ క్రైం. ఎస్.ఐ. శ్రీ వి. నందనరావు తాలూకా ఎస్.ఐ. శ్రీ జె. సాంబశివరావు హత్యస్థలాన్ని పరిశీలించారు. సి.ఐ. శ్రీ కె. ఎస్. ఎన్. ప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారు. డి.ఐ.జి. వస్తారని అనుకుంటున్నారు.



మంచంపై కట్టివేయబడిన పాలేరు.



నైలాన్ తాడుతో మెడబిగించి చంపబడిన కుమారి కాజ ఇందిర.

అర్వపల్లిలో క్రీడోత్సవాలు

సంగెగుర్తి, మార్చి 22 :

నల్గొండజిల్లా అర్వపల్లి మండల కేంద్రంలో అమరవీరుల 16వస్మారక క్రీడోత్సవాలు తుంగతుర్తి డివిజన్ ప్రజాతంత్ర యువజన సమాఖ్యవారు నిర్వహించారు.

క్రీడలు డి. వై. ఎస్. ఐ రాష్ట్ర సంఘ కార్యదర్శి శ్రీ వి. శ్రీనివాసరావు క్రీడోత్సవాలను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడెం పార్లమెంటు సభ్యుడు శ్రీ బీరెడ్డి నరసింహారెడ్డి విచ్చేశారు.

నవాబుపేటకు బస్సులు సకాలంలో రావు

వికారాబాద్, మార్చి 22 :

నవాబుపేట మండల కేంద్రానికి ప్రత్యేకంగా ఒక సబ్‌స్టేషన్ ఎర్పాటు చేయాలని మాదిరెడ్డిపల్లి సర్పంచ్ శ్రీ రాజమౌళి ప్రతిపాదించిన తీర్మానాన్ని మండల సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

నవాబుపేట మండల కేంద్రం మీదుగా ప్రయాణిస్తున్న బస్సులు వేళకి రాక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రోడ్డురవాణా సంస్థ లభికారులు హామీ తీసుకోవాలని సమావేశంలో కోరారు.

వ్యవసాయ కార్మికుల ప్రదర్శన

ఆలేరు, మార్చి 22 :

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఏటవు మేరకు ఈనెల 16న ఆలేరు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, వ్యవసాయ కార్మికులు స్థానిక ఆలేరు మండల కార్యాలయం నుండి మండల రెవిన్యూ కార్యాలయం వరకు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శన సిపిఎం ఆధ్వర్యంలో జరిగింది. ఆలేరు మండలాధ్యక్షుడు శ్రీఎస్. ఎట్టయ్య పటేలు గూడెం సర్పంచు శ్రీ గ్యారదాలయ్య, భువనగిరి డివిజన్ సిపిఎం కార్యవర్గ సభ్యుడు శ్రీపి జనార్దన్, స్థానిక పట్టణ కార్యదర్శి శ్రీఎ దాలయ్య మండల సిపిఎం నాయకుడు శ్రీఎం యాదగిరిల ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది.

ఈ ప్రదర్శనలో మండలంలోని వ్యవసాయ కార్మికులు, రైతులు సమ సంఖ్యలో కూడిన అట్టలను చేతబట్టుకొని నినాదాలిస్తూ 38ఏళ్ల బండ్లతో ప్రదర్శన జరిపారు. ఈ ప్రదర్శనలో మహిళలు పాల్గొన్నారు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని రైతులు తీసుకున్న రుణాలపై వడ్డీని మాఫీ చేయాలని, సన్నకారు, చిన్నకారు రైతులకు కరెంటు బిల్లులు మాఫీ చేయాలని, హరిజన గిరిజన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని వృద్ధులకు వృద్ధాప్య పింఛనులు అందచేయాలని, మండలం లోని కడవు నీ పారుదల పనులు సత్వరం చేపట్టాలని, ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన వారి స్థలాలు చూపించాలని డిమాండు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్న మండల రైతులు, వ్యవసాయ కార్మికులు ఆలేరు మండలం ఇన్‌చార్జి ఎం.ఆర్.ఓ శ్రీ ఉసుల్ ఖాన్‌కు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

ఇంటర్ విద్యార్థుల డిబార్

ఇంటర్ మీడియట్ పరీక్షలలో ఆలేరులో 26మంది డిబార్ అయ్యారని అందులో ఏడుగురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వారని మిగతా 19మంది ఎస్.వై.ఎల్.ఎన్. ఎస్ కళాశాలకు చెందిన వారని తెలిసింది. (కం)

న్యాయవాదుల ఐక్యత

మిర్యాలగూడ, మార్చి 22 :

న్యాయవాదుల సంక్షేమ పరిషత్, మిర్యాలగూడ పట్టణంలోని న్యాయవాదుల మధ్య ఐక్యత తెచ్చింది. గత రెండు సంవత్సరాలుగా మిర్యాలగూడ పట్టణంలో సబ్‌కోర్టు, మున్సిఫ్‌కోర్టులలో పనిచేసే న్యాయవాదులు రెండు సంఘాలుగా ఏర్పడి ఉన్నారు. పట్టణంలో సబ్‌కోర్టు ప్రారంభం విషయంలో సీనియర్ న్యాయవాదుల సంఘం పాల్గొనకుండ ఉండగా, జూనియర్ న్యాయవాదులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అయితే న్యాయవాదుల మధ్య అన్నైక్యత ఉంటూ వచ్చింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం న్యాయవాదులకు సంక్షేమ నిధి ఏర్పాటు, వారి సంక్షేమం కోసం వృత్తి విరమణ అనంతరం నష్ట పరిహారం చెల్లించే పథకం రావటంలో ఇన్నాళ్ళుగా వర్గాలుగా చీలి ఉన్న న్యాయవాదులు సమైక్యమై ఈ నెల 12న న్యాయవాదుల సంఘానికి ఎన్నికలు జరుపుకున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా, రహస్యబాలెట్ ద్వారా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారని తెలిసింది.

మిర్యాలగూడ న్యాయవాదుల సంఘ అధ్యక్షుడిగా శ్రీ జి.మల్లపురాజు, ఉపాధ్యక్షుడుగా శ్రీఎకింం కొండల నాగేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎం.ఎ.వహీద్ కోశాధికారి శ్రీ బి. సలీంకుమార్ ఎన్నికయ్యారు. (నవా)

లారీఢీ: స్కూటరిస్టుకు గాయాలు

నార్పల, మార్చి 22 :

నార్పల గ్రామానికి ఒకకిలో మీటర్ దూరాన ఈనెల 10వతేదీ ఉదయం 11 గంటల సమయాన నార్పలనుండి అనంతపురంవైపు స్పీడుగా వెళ్తున్న ఒకలారీ, మోటార్‌సైకిల్ మీదవెళ్తున్న రాజగోపాల్‌రెడ్డి అనే వ్యక్తిని ఢీకొనటంతో అవ్యక్తికి తీవ్రగాయాలు తగిలాయి. ఆయనఅనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుచున్నారు.

నార్పల ఎస్.ఐ. శ్రీ కాదర్‌వలి కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నారు.

ప్రకాశంజిల్లాలో ప్రత్తిపంటకు పరపతి బంధ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ,మార్చి 22 :ప్రకాశం జిల్లాలో ప్రత్తి సాగానికి ఆ పంట వేసేందుకు ఇక రుణసహాయం చేయరాదని బ్యాంకులు నిర్ణయించుకొన్నాయి.

జిల్లా కలెక్టర్ డా. జయప్రకాష్ విజయవాడ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు.

రెండేళ్ళపాటు ప్రత్తిపంట తెగుళ్ళకు గురికావడం, అప్పులవాడ తట్టుకోలేక పోవడం వల్ల ఆత్మహత్యలు, ఈ సంవత్సరం కూడా ఆ పంట వేసేందుకు ఇక రుణసహాయం చేయరాదని బ్యాంకులు నిర్ణయించుకొన్నాయి.

జిల్లా కలెక్టర్ డా. జయప్రకాష్ విజయవాడ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు.

రెండేళ్ళపాటు ప్రత్తిపంట తెగుళ్ళకు గురికావడం, అప్పులవాడ తట్టుకోలేక పోవడం వల్ల ఆత్మహత్యలు, ఈ సంవత్సరం కూడా ఆ పంట వేసేందుకు ఇక రుణసహాయం చేయరాదని బ్యాంకులు నిర్ణయించుకొన్నాయి.

ప్రకాశంజిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో ప్రత్తిపంట వేస్తున్నారు. గత రెండేళ్ళ అనుభవంతో ఈ ఏడాది 15-20 శాతంవరకు విస్తీర్ణం తగ్గినట్లు అంచనా. అయినప్పటికీ ప్రత్తి పంటను కొన్నాళ్ళు వేయకుండా నిరుత్సాహపరిచేందుకు అనేకప్రదేశాలలో బాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కలెక్టరు చెప్పారు.

నవ్వుతాన్యాయి, నూనె గింజలను అందుకు ప్రత్యామ్నాయంగా వేసుకొనవచ్చునని, వీటిని ప్రోత్సహిస్తామని ఆయన చెప్పారు.

ఈ ఏడాది కూడా ప్రత్తిపంట దెబ్బతినటంతో రుణాలకాలపరిమితిని సవరిస్తామని ఆయన అన్నారు.

ఇప్పుడు కొత్తగా దిగుమతి అవుతున్న క్రిమి సంహారక రసాయనాలు మరింత ప్రభావవంతమైనవి కావటం వల్ల అధిక ప్రత్యామ్నాయ పరిష్కారాలు చేపట్టేందుకు అనువైన చర్యలను వ్యవసాయ కార్మికులు, వెంకటాపురంలోని ఆంధ్రసంస్థ సిబ్బందులు పరిశీలిస్తున్నారని కలెక్టరు తెలిపారు.

ప్రత్తిపంటపై నిషేధంచేసి, పరుత్పాదనపరచడమే ఉద్దేశ్యమని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జిల్లాలో పలు ప్రదేశాలలో ఈ సమస్య చేనేత కార్మికులు ఉపాధిగా ఈ పరుపుపరిశ్రమ ప్రాంతంలో నెయ్యి తయారుచేయడానికి బి. ఆర్. డి. సి. క్రింద సహాయంచేసే ఒక పథకం చేపట్టామని ఆయన చెప్పారు.

నాలుగైదు వందలమందికి కొత్తగా వృత్తివ్యాపారాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ పరుపుపరిశ్రమలో వైద్య పరిశీలన జరుగుతున్నదని కార్డులలో ప్రమేయం లేకుండా అవసరమైన వారందరికీ చౌక దియ్యం అందచేసామని ఆయన తెలిపారు. 8మంది ఉన్నతాధికారులు కలిసి ఒకగా వారిపనులుందాలకు గ్రూప్ ఇన్సూరెన్సు క్రింద సహాయంఅందించిన ఆయన తెలిపారు.

50 శాతం జడ్డు కట్టిస్

వీక్లీ సీరియల్

కాలుతున్న పూలతోట

35

సాతవాహన

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు

త్రివేణి నట్‌పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని
మచిలీపట్నం.

"అవును... అన్ని తీసుకుంటుంది... సమయానికి ఏది దొరక్కపోతే ప్రభుత్వం సరఫరాచేసే వారుణి వాహినిలో మునకవేయటానికికూడా జంకదు" చెప్పాడు శక్తిసామంత్.

"మైగాడ్" మరింతగా విస్తుపోతూ అంది ప్రియదర్శిని. అప్పటికి ఇద్దరూ విజయశాంభవి ఆఫీసు గదిలోంచి కింద గ్రౌండ్‌ఫ్లోర్‌లోకొచ్చారు. అక్కడనుంచి వెహికల్స్ పార్క్‌చేసి వున్నచోటుకు నడిచారు.

"మీ అభ్యంతరం లేకపోతే టైం సేవ్ చేయటంకోసం ఇద్దరంనా బండిమీద వెళ్దాం" శక్తిసామంత్ అడిగాడు.

"అలాగే" అంది ప్రియదర్శిని.

అక్కడనుంచి ఇద్దరూ ముందు డి. ఐ. జి. ఆఫీసు దగ్గరకొచ్చి అక్కడనుంచి చంద్రలోక అపార్ట్‌మెంట్స్ దగ్గరకు చేరుకున్నారు. అప్పుడే సగం కాలి బూడిదైపోయి మిగతా సగం మాంసపుముద్దగా మారిపోయిన భాగ్యలక్ష్మిని అక్కడనుంచి తరలిస్తున్నారు పోలీసులు. ఆ దృశ్యం చూడగానే శక్తిసామంత్‌లో మళ్లీ ఆవేదన పొంగుకొస్తుండగా అతడు ఆ ప్రాంతం పోలీస్ అధికారి దగ్గరకు నడిచాడు.అప్పటికే అతడు యఫ్.ఐ.ఆర్. రాయటం ముగించి చాలాసేపైంది.

"సర్! ఇది ఆత్మహత్యకాదు..హత్య.. దయచేసి మీరు ఎఫ్. ఐ.ఆర్. అలా అనే రాయండి" శక్తిసామంత్ అభ్యరిస్తూ అన్నాడు. ఆ పోలీస్ అధికారి ఆగ్రహంగా చూశాడు.

"యూ...స్టుపిడ్...నువ్వు నాకు ఔరమ్స్ డిక్టేట్ చేస్తున్నావా?"

"నేను నీకు ఔరమ్స్ డిక్టేట్ చేయటంలేదు. కేవలం నిజాన్ని నిజంగా రాయమని చెబుతున్నాను."

"నేను నీకన్న పెద్ద ఆఫీసర్ని."

"కావొచ్చు...కానీ నిజంముందు అందరూ సమానమే కదా సార్!"

"ఏది నిజం ?"

"నేను చెప్పేదే నిజం..."

"నువ్వు చెప్పేదే ఎలా నిజమవుతుంది ?"

"నేను కళ్లార చూశాను గనుక."

"నువ్వు కళ్లార చూశావనటానికి సాక్ష్యం ఏమిటి ?"

"నేనూ ఒక పోలీస్ ఆఫీసర్‌నే నామాటమీద ఆ మాత్రం నమ్మకం లేదా మీకు?"

"నువ్వు ఈ వృత్తికి కొత్త బిచ్చగాడిలాంటి వాడివి. నేను నీలాంటివాళ్లను ఇలాంటి కేసులలో చాలాచాలా చూశాను. వెళ్లు...నన్ను విసిగించకు".

"నేను మిమ్మల్ని విసిగించటం కోసం కాదు. మీకు నిజం చెప్పటంకోసం వచ్చాను"

"అసలు నువ్వింతగా గింజుకుంటున్నావు..ఆ చనిపోయిన దానికీ నీకూ ఏమిటీ సంబంధం ?" వెటకారంగా అడిగాడు ఆ పోలీసు అధికారి. అతడు సబర్కిల్ ఇన్‌స్పక్టర్.

అప్పటివరకూ వున్న సహనం చచ్చిపోయింది. శక్తిసామంత్ తీక్షణంగా చూశాడు. అతడు కళ్లు నిప్పులు చెరుగుతున్నాయి.

"నీ తల్లికీ నీకూ ఏ సంబంధమో, నీ చెల్లికీ, నీకూ ఏం సంబంధమో, నీ అక్కకూ, నీకు ఏసంబంధమో నాకూ ఆమెకూ అదే సంబంధం..." పొంగుతున్న ఆవేశాన్ని అదుపుచేసుకుంటూ అన్నాడు శక్తిసామంత్.

అయినా అతడి స్వరంలో మేఘ గర్జన తప్పలేదు.

సంస్కారహీనుడైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆ మాటలతో రెచ్చిపోయాడు. శక్తిసామంత్ వైపు క్రూరంగా చూసాడు.

"యూ షటప్..అండ్ గెటౌట్ ఫ్రమ్ దిస్ స్పాట్.." అతడు వికృతమైన స్వరంతో అరిచాడు.

"నేను పోను... మీరు రాసిన ఆ ఎఫ్. ఐ. ఆర్. ను సరిచేయించేవరకు ఇక్కడనుంచి ఒక్క అడుగుకూడా కదలను.." మొండిగా అన్నాడు. శక్తిసామంత్.

ఉరుముతూ చూశాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్.

"ఇది హత్యే...నువ్వు చూస్తుండగా జరిగిన హత్యే...అయితే ఏమిటి? నేను దీన్ని ఆత్మహత్యగా రాశాను. అయితే నువ్వేం చేస్తావు ?"

"ఏంచేస్తానో చూపించమంటారా?"

"ఏమిట్రా నువ్వు చూపించేది"

ఇద్దరి మధ్య వాగ్యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇదంతా దూరంనుంచే చూస్తూ నిలుచుని ఉంది ప్రియదర్శిని. శక్తిసామంత్ ఆ నిమిషంలో తనని తాను మరచిపోయాడు. అంతకుముందు విజయశాంభవి మీద తిరగబడిన ప్రియదర్శిని రూపం అతడి కళ్లముందు మరోసారి నిలిచింది.

శక్తిసామంత్ ఒక్క ఉదుకున సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌మీదకు లంఘించి అతడి చేతులో ఉన్న యఫ్. ఐ. ఆర్.ను లాక్కొని దాన్ని మధ్యకు చింపి ఆవేశంతో గాల్లోకి విసిరికొట్టేడు. అదంతా రెప్పపాటులో జరిగిపోయింది.

ఇద్దరు పోలీసు అధికారులు ఎందుకలా మాట్లాడుకొంటున్నారో తెలియక చుట్టూ ఉన్న జనం విస్తుపోయి చూడసాగారు.

మరో నిమిషం ఆగితే మరింకేవిధమైన ఘర్షణ జరిగేదో కాని సరిగ్గా అప్పుడే ఎస్. పి. భక్తవత్సలరావు ఆ స్పాట్‌కు చేరుకున్నాడు. అందరి దృష్టి అతడిమీద పడింది. భక్తవత్సలరావు నూటికి రెండు వందల పాళ్లు గజేంద్రభూపతి బంటు.

"అమ్మగారూ ఒక్కసారి బెడ్‌రూంలోకొస్తారా?" దీర్ఘాలోచనలో మునిగిపోయి పచారులు చేస్తున్న అగ్నిహోత్రి తలెత్తి చూసింది.

ఎదురుగా పని మనిషి నిలబడి ఉంది.

"ఎందుకే? ఏమైంది?" అంటూనే ఆమె వెంట బెడ్‌రూంలోకొచ్చి అగ్నిహోత్రి.

"పాపాయిలు ఆడుకుంటూ గోడమీద ఎర్ర సిరా పోసారు. ఇది కడిగినా పోదు. అందుకని మిమ్మలని అడిగి ఈ బీరువాను కాస్త ముందుకు లాగుదామని మిమ్మలను పిలిచాను" పనిమనిషి చెప్పింది.

"బీరువా ముందుకు లాగటం ఎందుకే !" ఎక్కడో ఆలోచిస్తూ ఏదో అనేసింది అగ్నిహోత్రి.

"ఎదుకేమిటి అమ్మగారు ఈ బీరువా ముందకు లాగితే గోడమీద ఈ మరక కనపడకుండా పోతుంది. బెడ్‌రూం శుభ్రంగా వుంటుంది" చెప్పింది పని మనిషి.

"అలాగే కానీ" అంది అగ్నిహోత్రి.

పనిమనిషి వెంటనే బీరువా ముందుకు జరిపింది. గోడమీద ఎర్ర సిరా మరక దాని వెనక్కు వెళ్లిపోయింది.

అదిచూసిన వెంటనే ఒక పెద్ద మెరుపు మెరిసింది అగ్నిహోత్రి మస్తిష్కంలో .

సౌజన్య గదిలో కూడా ఇలాగే ఎందుకు జరిగిఉండకూడదు. ఆ బెడ్‌రూంకూడా నీట్‌గా సర్ది ఉంది. అంతే గదిలో బీరువా, డ్రస్సింగ్ టేబుల్ ముందుకు జరిపినగుర్తులుకూడా నేలమీద కనిపించాయి.

అంటే...అంటే తనకు క్లూ దొరికిందన్నమాట.

ఇంక అగ్నిహోత్రి ఒక్క నిమిషంకూడా ఆలశ్యం చేయదలచుకోలేదు. ఆమె పరుగుపరుగున తన గదిలో కూచొని ఉన్న ఆనందరావు, సరోజిని దంపతుల దగ్గరకొచ్చింది. వాళ్లిద్దరూ ఇంకా రోధిస్తునే ఉన్నారు.

"ఆనందరావుగారూ! నేను అర్జంటుగా బయటకు వెళ్లాలి. ఇక మీరు వెళ్లి విశ్రాంతి తీసుకొని రేపు నేరుగా కోర్టు దగ్గరకు రండి. మనం అక్కడే కలుసుకుందాం. మన అదృష్టం బాగుంటే, నేను ఊహిస్తున్నవన్నీ నిజమైతే మనం కేసు గెలుస్తాం. మీరిక వెళ్లండి."

ఆనందరావు నిరాశనిండిన కళ్లతో అగ్నిహోత్రి వైపు చూశాడు.

ఆశఅశ్రువుల్లో నానినాని చివికిపోయి, చిరిగిపోయిన బాధాకరమైన చూపు అది. అగ్నిహోత్రి ఆనందరావు కళ్లలోకి చూడలేకపోయింది.

"నేను...మీకేసు గురించే అర్జంటుగా బయటకు వెళ్లాలి" తల వంచుకొని చెప్పింది అగ్నిహోత్రి.

"అలాగేనమ్మా. మేము రేపు కోర్టుదగ్గరకొస్తాం" అని ఆనందరావు గదిలోంచి బయటకు నడిచాడు. సరోజినీ అతడిని అనుసరించింది.

వాళ్లు అటు వెళ్లగానే తన కారువైపు పరుగుతీసింది అగ్నిహోత్రి. ఆమె హృదయం ఉద్వేగంతో ఊగిపోతోంది.

(ఇంకావుంది)

పురుషాహంకార మంటల్లో...

మసైన మాధవి?

గోదావరిఖని, ఆగష్టు 9 (స్పాట్‌న్యూస్) : కట్న దాహం తీరని అత్తింటి ఆరళ్లకు బలైపోయేవారు కొందరైతే, పురుషాహంకారంతో, కామంతో కళ్లు మూసుకుపోయి, పరాయి స్త్రీ మోహంలో పడి, భార్య పీడ వదలించుకోవాలనుకున్న కొందరి భర్తల కపాయి కరాలానికి మరికొందరు స్త్రీలు బలౌతైపోతున్నారు.

గోదావరి ఖానీలోని ఇందిరానగర్ లోని 630 నంబరు గల ఇంట్లో ఆదివారం ఉదయం అయిదు గంటల సమయంలో బాత్‌రూం నుంచి పెద్దఎత్తున మంటలు రావడంతో ఇరుగుపొరుగువారు ఆ ఇంటికి వెళ్లి చూడగా, పింగరేణి కాలనీలో లారీ డ్రైవరుగా పనిచేస్తున్న ఎన్.ఆర్.కృష్ణ భార్య శ్రీమతి నత్తి మాధవి (38) బాత్‌రూంలో నిర్జీవంగా కాలుతుండడం కనిపించింది. "మీరందరూ ఇక్కడికెందుకొచ్చారు? మీకేమిటి సంబంధం వెళ్లిపం"డని భర్త అక్కడికొచ్చినవారిని వెళ్లగొట్టడం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. శ్రీమతి మాధవిపై మంట మన్నున్న సమయంలో బాత్‌రూంలో బకెట్, నీట అక్కడే వున్నాయని, బాత్‌రూమ్ గడియ కూడా తీసే వుందని, ఎవరైనా కిరోసిన్ పోసుకుని కాల్చుకునే వైనాన మంటలకు ఆరని గోం చేస్తారని, కాని శ్రీమతి మాధవి నిర్జీవంగా పడివుండటంతో అంతకు ముందే హత్య చేసి, ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రించడానికి పై తతంగమంతా చేసినట్లు ఇరుగుపొరుగువారు చెప్పుకుంటున్నారు. భర్త కృష్ణకు వేరే స్త్రీతో అక్రమ సంబంధం వుండడంతో ఒక రోజు భార్య శ్రీమతి మాధవి చూసి, ఇదేమిటండి? పెళ్లి కావలసిన కూతురు వుండగా మీకిది మంచి పని కాదని హెచ్చరించినప్పటి నుంచి వీరి మధ్య తరచు గొడవలు జరుగుతుండేవని ఇరుగుపొరుగువారు తెలిపారు. వీరికి 14 సంవత్సరాల వయస గల కూతురు, ఇద్దరు కొడుకులు వున్నారు. కూతురు జ్యోతిని ప్రశ్నించగా, తెల్లవారుఝామున నాలుగు గంటల వరకూ మా అమ్మ, నాన్న గొడవ పడుతున్నారని, అప్పటి వరకూ మేలుకొనే వున్న మేము తరువాత నిద్రపోగా, ఏమి జరిగిందో మాకు తెలియదని, జవం అరుపులు, కేకలతో మాకు మెలకువ వచ్చి మా మేనరికి తమ తల్లి బాత్‌రూంలో తగలబడుతున్నదని తెలిపింది. చాలా క్రూరంగా వ్యవహరించేవాడని, ఒకసారి ఏదో చిన్న తప్పు చేస్తే ఇనుప కడ్డీ కాల్చి వీపుపై పెట్టాడని జ్యోతి తన వీపుపై వున్న కాలిన వాతను చూపించింది. స్థానిక ఒకటవ టౌన్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి.అప్పారావు కేసు దర్యాప్తు చేస్తున్నామని, పూర్తి వివరాలు ఇంకా తెలుసుకోవలసివున్నదని అన్నారు. భర్త కృష్ణ తమిళనాడుకు చెందినవాడు కాగా, శ్రీమతి మాధవి వెళ్లిమగోదావరి జిల్లా కొత్తపేట మండలం రావులపాలెం గ్రామానికి చెందినదని తెలిసింది.

త్రివేణి
కొంగొత్తతయారి
అధిక నాణ్యతకు

మధుర సువాసనల
హరివిల్లు

త్రివేణి

తీపివక్కపొడి
ఎల్లప్పుడు వాడండి

తయారు చేయువారు
త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెని
పోర్టురోడ్, మచిలీపట్నం. 521 001

ఎందరో స్త్రీలకు వరకట్నం పేరుతో బలి-
గొంటున్న భర్తలకు, అత్తమామలకు సీరియల్
[illegible]
తుంది. వరకట్నానికి బదులు అవుతున్న
సోదరీమణుల వివరాల బొమ్మలతోసహా అందిస్తూ
పాఠకుల చైతన్యాన్ని స్పందింపజేస్తున్న శాతవా-
హనకు కృతజ్ఞతలు.
బండ్రెడ్డి రుక్మిణీరాణి, పల్లెవాడ

విశ్వదర్శనం

పాక్‌కు రష్యా హెచ్చరిక

ఆఫ్ఘనిస్తాన్‌లో పాకిస్తాన్ జోక్యం రోజు రోజుకూ పెరిగిపోతోంది. ఆఫ్ఘన్ ముజాహిదీన్ గెరిల్లా దళాలకు పాక్ ప్రభుత్వం ఆయుధాలు సరఫరా చేయడమేగాక సరిహద్దులు దాటించి వేల సంఖ్యలోనే పాక్ సైనికులను, శతఘ్నులను ఆఫ్ఘనిస్తాన్‌లోకి పంపడం జరిగింది.

ఆఫ్ఘన్ అధ్యక్షుడు నజిబుల్లా కనీసం రెండు రోజులకొక్కసారైనా ఈ విషయాన్ని రేడియోద్వారా ప్రకటిస్తూనే వున్నారు. దేశంలో ఇటీవల పెద్ద ఎత్తున గెరిల్లా దళాలు దాడులు జరపడానికి కారణం పాకిస్తాన్ సైనిక కమాండర్ లేనని నజిబుల్లా అన్నారు.

ఇదిలా ఉండగా, సోవియెట్ విదేశాంగ శాఖ ఉప మంత్రి ఝూలీ-వొరొంట్సోవ్ ఒక ప్రకటనలో పాకిస్తాన్‌ను గట్టిగా హెచ్చరించారు. పాక్ జోక్యం వల్ల యుద్ధం ప్రాంతీయ స్థాయికి విస్తరించే ప్రమాదం రాగలదని అన్నారు. జలాలాబాద్ ముట్టడిలో పాక్ హస్తం కలదని, దీని వల్ల ఆఫ్ఘనిస్తాన్‌కు, పాకిస్తాన్‌కు మధ్య యుద్ధం చెలరేగే ప్రమాదం వుందని, అక్కడితో ఆగకుండా ప్రాంతీయంగా యుద్ధం వచ్చే పరిణామం రాగలదని వొరొంట్సోవ్ చెప్పారు.

పాక్ జోక్యం కవ్వింపు ధోరణిలో వుందని, పాక్ వైఖరి ఈ ప్రాంతం భద్రతకు ముప్పు తెస్తుందని ఆయన హెచ్చరించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో పాక్ జోక్యం పట్ల అనేక దేశాలు విచారం తెలిపాయన్నారు. జెనీవా ఒప్పందాన్ని ఉల్లంఘించడమంటే ఈ ప్రాంతంలో భద్రతా కృషిని వమ్ము చెయ్యడమే కాగలదన్నారు. ఇలాంటి పరిస్థితిని చూస్తూ రష్యా వూరుకోజాలదన్నారు. పాక్ జోక్యం గురించి ఐ.రా.స. ప్రధాన కార్యదర్శికి, భద్రతా మండలికి [illegible]నట్లు వొరొంట్సోవ్ తెలిపారు.

[illegible]బాద్ నగర ముట్టడిలో వేలాది పాక్ సైనికులు, అమెరికా, [illegible]త్య దేశాల సైనిక సలహాదారులు కూడా వున్నారని, వీరు [illegible] గెరిల్లాల దుస్తుల్లో తిరుగుతున్నారని ఆయన చెప్పారు.

[illegible]రో..అవ్వపేరే ముసలమ్మ

[illegible]న్ భూభాగంలో తొంభై శాతం భూభాగం తమ ఆధీనంలో [illegible]నే అఫ్ఘన్ తిరుగుబాటుదారులు ముజరుహిద్దీన్ నాయకుడు గుల్‌బుద్దిన్ హిక్మత్యార్ చేసిన ప్రకటనను సోవియట్ ప్రభుత్వం ఒక పత్రంలో తిరస్కరించింది. అఫ్ఘన్ స్థానము 290 ప్రాంతాలలోను, 61 మాత్రం కాబూల్ [illegible] ప్రభుత్వం పూర్తి అధికారంలో ఉన్నాయని 108 ప్రాంతాలపై [illegible] పూర్తి అధికారం సాగుతున్నదని, కాగా 118 ప్రాంతాలు ఉమ్మడి పాలనంలో వున్నాయని ఆ పత్రం వెల్లడించింది.

ఈ పరిశీలన జరిపిన టాస్ విలేఖరి మరికొంచెం శ్రమపడి అఫ్ఘన్ ప్రభుత్వానికి ఐదు లక్షల సైన్యం వుండగా ముజాహిదీన్‌లకు రెండు లక్షల అరవై వేల మందే వున్నారని, సేద్యం పనులు నెత్తిమీదకి తీసుకువచ్చిన తరుణం కనుక ఇలా సంభవం తగుతుందని లెక్కలు వేశారు.

మహాభారతం

సంస్కృత మూలం: వేద వ్యాస మహర్షి
తెలుగుసేత: రాంపల్లి శ్రీరామచంద్రమూర్తి

(గత సంచిక తరువాయి)

ఇది నలుబది ఎనిమిదవ యధ్యాయము

శ్లో.తతస్సభుజగశ్రేష్ఠః। శుత్వాసుమహదప్రియం
ఉవాచభగినీందీనాంతదాదీనతరస్స్వయం 2

భా: అంత నా నాగశ్రేష్ఠుడు చెల్లెలివలన మిగులబాధకలిగించు అప్రియమైన విషయము నాలకించి దీనురాలైన సోదరిని చూచి అత్యంత దీనభావముతో నిట్లుపలికెను.

వాసుకి రువాచ (వాసుకి పలికెను.)

శ్లో. జానాసి భద్రేదుత్కార్యం।ప్రదానే కారణంసదుత్
పన్నాగానాంహితార్థాయ।పుత్రస్తేస్యాత్తతోయది 3

భా : కళ్యాణి! సర్పములకు కావలసియున్న మహత్కార్యము జరత్కారునితో నీ వివాహము జరుపుటలోగల యుద్దేశము నీవెరిగియే యున్నావు. ఆ మునివలన నీ కడుపున నొక మగ బిడ్డ బయలుదేరినయెడల ఆ పిల్లవాని వలన నాగులకు గొప్ప మేలు కలుగగలదు.

శ్లో.ససర్పసత్రాత్కిలనో।మోక్షయిష్యతి వీర్యవాన్
ఏవం పితామహః పూర్వ।ముక్తవాంస్తు సురైస్సహ 4

భా: శక్తి సంపన్నుడైన యామునికుమారుడు సర్పయాగమునుండి మనలను కాపాడగలడని బ్రహ్మ దేవతలతో చెప్పినాడు.

శ్లో.అపత్తే గర్భస్సుభగే। తస్మాత్తే మునిసత్తమాత్
నచేచ్ఛామ్యఫలంతస్యదారకర్మ మనీషిణః 5

కార్యం చమమనన్యాయ్యం। ప్రష్టుంత్వాం కార్యమీదృశం
కిన్తు కార్యగరీయస్త్వాత్। తతస్త్వాహమచూచుదం 6

భా: నీకా జరత్కారు మహర్షివలన గర్భమేర్పడినదా? నీతో నామహర్షికి జరిగిన వివాహము వ్యర్థమగుట నాకు సమ్మతము కాజాలదు. నీయన్ననైనేను నీ గర్భము విషయమై నిన్నడుగుట తగిన విషయముకాదు. కాని కార్యభారమును దృష్టిలో నుంచుకొని నేను నీకో విషయమున అన్ని విషయములును చెప్పగోరుచున్నాను.

శ్లో.దుర్వ్యాయతాం విదిత్వాచ। భర్తుస్తేతి తపస్వినః
నైనమన్యాగమిష్యామి। కదాచిద్దిశతేత్వమాం 7

భా: మహా తపస్వియైన నీ పతిని వెళ్ళకుండ నిరోధించుట యెవ్వరికి సాధ్యమైన విషయముకాదు. అను విషయము నేనెరిగినవాడను కావున మహర్షిని వెనుకకు తీసికొనివచ్చుటకు నేను వెళ్ళబలేదు. బలవంతముగా వెనుకకు మరలించి తీసికొనివచ్చుటకు ప్రయత్నించినయెడల ఆ మహర్షి నన్ను శపించును.

శ్లో.అచక్ష్యభద్రే భర్తుస్స్వం। సర్వమేవవిచేష్టితం
ఉద్ధరస్వచశల్యంమే। ఘోరం హృది చిరస్థితం 8

భా: సోదరీ! అందువలన నీ భర్తయొక్క చర్యలన్నియు నాకు వివరింపుము. నా మనస్సులో చిరకాలమునుండి నాటుకొన్న భయంకరమైన శల్యమును పెకలించివేయుము.

శ్లో.జరత్కారుస్తతోవాక్య।మిత్యుక్త్వాప్రత్యభాషత
ఆశ్వాసయన్తీ సన్తాప్తం। వాసుకింపన్నగేశ్వరం 9

భా: వాసుకి పలికిన పలుకులను జరుత్కారువాలకించి సంతాపమును పొందుచున్న పన్నగరాజైన వాసుకిని అనునయించుచు నిట్లు పలికినది.

జరత్కారు రువాచ (జరత్కారువు పలికెను)

శ్లో.స్పష్టోమయా పత్యహేతో।ర్నమహాత్మామహాతపాః
అస్తీత్యుత్తరముద్దిశ్య। మమేదంగతవాంశ్చసః 10

భా: సోదరా! సంతానము విషయమై జరత్కారు మహర్షినడిగితిని. "అస్తి" (నీ కడుపున పుత్రుడు కలడు) అను ఒకేయొకమాట నా గర్భము

శ్లో.స్మరేచ్యపినతేనాహం।స్మరామి వితథం వచః
ఉక్తపూర్వం కుతోరాజన్।సామ్పరాయే సవక్ష్యతి 11

నసన్తాపస్త్వయా కార్య।కార్యం ప్రతి భుజంగమే
ఉత్పత్స్యతిచ తే పుత్రో।జ్వలనార్క సమప్రభః 12

ఇత్యుక్త్వా సహిమాం భ్రాతః।గతో భర్తా తపోధనః
తస్మా ద్వ్యేతుపరం దుఃఖంతవేదం మనసిస్థితం 13

భా: నాగరాజా! ఆ మహర్షి సరదాకు కూడా అసత్యము పలికి యెరుగడు అని నాకు తెలియును. ఇట్టి క్లిష్టసమయమున నా పతి యసత్యమేల పలుకును? సోదరా! నా భర్త తపోధనుడు. అతడు వెడలిపోవునప్పుడు నాతో నాగకన్యా! నీ కార్యసిద్ధి విషయమై యెట్టి చింతను దరిచేరనీయకుము. నీకడుపున సూర్యా గ్నులతో సమానమైనతేజస్సుకల సుతుడుద్భవింపగలడు అని పలికి యతడు తపోవనమునకు వెడలిపోయెను. కావున సోదరా! నీ మనస్సులో గూడు కట్టుకున్న మహా దుఃఖమును తొలగించుము.

సౌతి రువాచ (ఉగ్రశ్రువుడు పలికెను)

శ్లో.ఏతచ్ఛ్రుత్వాసనాగేన్ద్రో।వాసుకిః పరయాముదా
ఏవమస్త్వితి తద్వాక్యే।భగిన్యాఃప్రతిగృహ్యాత 14

భా: జరత్కారువలకు లాలకించి వాసుకి మిగుల సంతసించి "అట్లే కానిమ్ము" ని చెల్లెలివలుకునంగీకరించెను.

శ్లో.సాన్త్వమానార్థదానైశ్చ। పూజయాచానురూపయా
సోదర్యాం పూజయామాస।స్వసారం పన్నగోత్తమాః 15

భా: వాసుకి సోదార్పు మాటలతోను ఆదర భావములతోను నూడిదలు మున్నగునవి యొసంగుటతోను చెల్లెలైన జరత్కారునకు గౌరవపూర్వకంగా స్వాగత సత్కారము లొనరించెను.

శ్లో. తతః ప్రవవృధేగర్భో।మహా తేజా మహా ప్రభః
యథాసోమో ద్విజశ్రేష్ఠ।శుక్ల షక్షోది తోదివి 16

భా : శుక్లపక్షమునందలి చంద్రునివలే ఆ నాగకన్య గర్భము మహా తేజసంపన్నమై కాంతిమంతమై దినదినము వృద్ధినందుచున్నది.

శ్లో.అథకాలేతు సాబ్రహ్మన్।ప్రజజ్ఞే భుజగస్వసా
కుమారం దేవగర్భాభం।పితృమాతృభయాపహం 17

భా: నెలలు నిండిన తరువాత నా జరత్కారువు మగబిడ్డను ప్రసవించెను. ఆ బిడ్డ దేవతా బాలునివలె దేదీప్యమానమునా వెలుగొందుచుండెను. అతడు తల్లిపక్షము వారిని భయ విముక్తులుగా జేసి యుద్ధరించగలవాడు.

శ్లో.వవృదేసతుతత్రైవ। నాగరాజ నివేశనే
వేదాంశ్చాధిజగే సాంగాన్।భార్గవాచ్ఛ్యవనాన్మునేః 18

భా: ఆ పిల్లవాడు మేనమామ యింటనే పెరిగి చ్యవన మహర్షి దగ్గర వేద వేదాంగముల నభ్యసించెను.

(సశేషం)

విప్పుల భారతం

అధ్యాపకుల సమ్మెకు విద్యార్థుల మద్దతు

ఒరిస్సా కళాశాల ఉపాధ్యాయులు విశ్వవిద్యాలయాల విరాళ సంఘం సిఫార్సు చేసిన వేతనాలనుకోరుతూ గత కొద్ది రోజులుగా చేస్తున్న సమ్మె తీవ్రస్థాయికి చేరుకుంది. కటక్‌లోని, ప్రెమీయర్, రావెన్‌షా కళాశాలల ప్రిన్సిపాల్ ఆఫీసులు 17వ తారీఖు ఉదయం తగలబెట్టారు. ప్రక్కనే ఉన్న రావెన్‌షా సాయంకళాశాల కార్యాలయానికికూడ నిప్పుపెట్టడంవల్ల కార్యాలయం దెబ్బతింది.

కళాశాలను మూసివేశారు.కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ బదరీనారాయణమహన్తితో సహా 65 మంది విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకున్నారు. నగరంలోని ఇతర కళాశాలలు కూడ సంఘటన జరిగినరోజు పనిచేయలేదు. రావ్‌న్‌షా కళాశాలలో జరుగుతున్న హైయ్యర్ సెకండరీ పరీక్షలను రాణిహాట్ హైస్కూలుకు బదిలీ చేశారు.

పరీక్షలను, కళాశాలల ఉన్నత పాఠశాలలోని అధ్యాపకేతరులతో జరిపించడాన్ని నిరసిస్తూ డి.పి.ఐ. (ఉన్నత విద్య), సహాయ డి.పి.ఐ., కళాశాల ప్రిన్సిపాల్‌లను దాదాపు 11 గంటల సేపు ఘెరావో చేశారు.

ఎ.డి.పి.ఐ.ని, ఇతరులను పోలీసులు కాపాడారు. సాయంత్రం 4 గంటలకు ప్రిన్సిపాల్ కార్యాలయానికి నిప్పుపెట్టారు.

ప్రభుత్వ, ప్రభుత్వేతర కళాశాల ఉపాధ్యాయులు మార్చి ఒకటవ తారీఖునుండి పరీక్షలను బహిష్కరించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

అనేక విద్యార్థి సంఘాల నాయకులు, అఖిల ఒరిస్సా ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘాలు, కళాశాల ఉపాధ్యాయుల ఆందోళనకు సంఘీభావం ప్రకటిస్తున్నాయి.

సంస్కృత బోధనకు ప్రాణ పోషణ

(వరంగల్)

పాఠశాలల్లో సంస్కృత బోధనకు [illegible] ప్రభుత్వవిధానాన్ని,దానిననుసరించి [illegible] సెకండరీ ఎడ్యుకేషన్ జారీ చేసిన [illegible] నిలిపివేసింది. ఈ ఉత్తర్వులవల్ల [illegible] తరువున దాఖలు చేయబడిన ఒ. 11గం. [illegible] ఇ.ఎస్. వెంకట్రామయ్య, [illegible] జారీచేసారు. సంస్కృత [illegible] విఘాతమని పిటిషన్ వాదించి[illegible] (క్రిమినల్ [illegible]374)

సత్య 70mm(
వెంకటసాయి 70mm

ఒకులేయని యినరించిన నశ్వర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

'అన్న'ల కన్నెర్ర

నక్సలైట్ల పేరుతో చలామణి అవుతున్న 'పీపుల్స్‌వార్' దండు రానురాను రక్తదాహంతో ఉర్రూతలూగే అనాగరికయుగాలనాటి ఒక అటవిక తెగ మాదిరిగా రూపుదిద్దుకొంటున్నదని భావించటానికి ఆస్కారం కలుగుతున్నది. మిట్టపల్లాలులేని సమసమాజాన్ని, నవసమాజాన్ని వినూత్న వ్యవస్థను నెలకొల్పుతామని అందుకోసమే విప్లవ దీక్షాకంకణ ధారులమయామని చెప్పుకొనే వీరు అడవులలో, కొండలలో, చెట్టు చేమతో, క్రూర మృగాలతో సహజీవనం చేసి చివరికి మానవత్వాన్నే మరచిపోయారని ప్రజలు భావించడానికి వీలు కల్పించే రీతిలో వ్యవహరిస్తున్నారు. దోపిడీ వ్యవస్థ మూలాన్ని పెకలించే సిద్ధాంత కుఠారాన్ని సానబట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడానికి బదులు, వ్యక్తిగత హత్యాకాండతో దొంగదారి దోపిడీలతో అడ్డదారిలో నూతన వ్యవస్థను ఆవిష్కరించే దుస్సాహసానికి పాల్పడుతున్నారేమో అనిపిస్తున్నది.

తూర్పుగోదావరిజిల్లా రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతం చిరకాలంగా పీపుల్స్‌వార్ గ్రూపు ఉనికి పట్టుగా ఉంటున్నది. అక్కడ, వారు ఆడిందే ఆట, వారు పాడిందే పాట అనే పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వ యంత్రాంగం దాదాపు లేనట్లేనని అనేక సార్లు అనేక సంఘటనలు రుజువు చేశాయి. మొన్న ఆదివారం రాత్రి అడ్డతీగల మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ అనంత చక్రరావుని పీపుల్స్‌వార్ గ్రూపు నక్సలైట్లు హతమార్చారని వచ్చిన వార్తలు ఈ ప్రాంతంలో ఈ హంతకదందు ఇష్టారాజ్యం సాగిస్తున్నదని మరోసారి రుజువు చేసింది. ఆ హత్య తామే చేశామని పీపుల్స్‌వార్ వర్గం సాధికారికమైన ప్రకటన ఏదీ చేయలేదుగాని, అది తమ ప్రతాపం కాదని కూడా వారు స్పష్టం చేయలేదు. నక్సలైట్ల చేతిలో నేలకొరిగిన శ్రీచక్రరావు గురించి అందిన సమాచారం ప్రకారం ఆయన స్థానిక గిరిజనుల మన్ననలు పొందుతున్నాడని అవగతమౌతున్నది. పెద్ద భూకామందుగా భావిస్తున్న ఈ చక్రరావుతో నక్సలైట్లు కొన్నాళ్లు లాలూచీ సంబంధాలు పెట్టుకొన్నారని కూడా వార్తలు తెలుపుతున్నాయి. నక్సలైట్లకు అమాయకంగా ఆశ్రయం కల్పించినందుకుగాను పోలీసులు వేధించి, హింసించి, అరెస్టుచేసిన గిరిజనుల తరపున వనిచేసి వారిని ఆయన విడుదల చేయించేవారని ఈ కారణంగా స్థానిక గిరిజనులలో ఆయన వలుకుబడి పెరుగుతూ ఉందని వాస్తవానికి ఆయనకు ఎట్టి హాని తలపెట్టవద్దని గిరిజనులు తమ 'అన్న'లపై ఒత్తిడి తేవడం కూడా జరిగిందని వార్తలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే 'ప్రజల మిత్రుడు'ని నక్సలైట్లు తమ 'వర్గ శత్రువు'గా పరిగణించారని అనుకోవలసి ఉంది. శత్రువుకే మిత్రుడు తమకు శత్రువనే సూత్రం ప్రకారం చక్రరావును అభిమానిస్తున్న గిరిజనులను నక్సలైట్లు శత్రువులుగా పరిగణిస్తున్నారని అనుకొందామా? నక్సలైట్లు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల దారిద్ర్యాన్నే తమకు పెట్టని కోటగా ఎంచుకొన్నారని, గిరిజనులకు ఒకింత మెరుగైన జీవితం కల్పించడానికి ప్రభుత్వ సంస్థలో, కొంతమంది వ్యక్తులో ప్రయత్నించి ఏ మాత్రమైనా సఫలీకృతమౌతున్న కొద్దీ తమ పాదాల కింద నేల కదిలిపోతున్నదని నక్సలైట్లు భావిస్తూ ఉన్నారని అనుకోవడంలో తప్పులేదనిపిస్తున్నది.

ఒక వైపు నక్సలైట్లు సిద్ధాంతాయుధాన్ని విడిచిపెట్టి వ్యక్తిగత హింసావాదమే పరమావధిగా రక్తపాతాన్ని సృష్టిస్తూ ఉంటే సమాజానికి నక్సలైట్ల బెడదను తొలగించే బాధ్యతను చేపట్టిన పోలీసులునక్సలైట్లకు మించిన ప్రతి హింసావాదంతో తాము కూడా తలలు బలికోరే తంతునే నడిపిస్తున్నారు గాని శాస్త్రీయ, సామాజిక దృక్కోణంతో ఈ సమస్యనుఅవగాహన చేసుకొని అందుకు తగిన వ్యూహం వన్నడానికి శ్రద్ధవహించడం లేదు. ఎన్‌కౌంటర్ల పేరుతో సంభవిస్తున్న మరణాలన్నీ పోలీసులు చేస్తున్న హత్యలేనని నక్సలైట్లు అంటున్నారు. ఈ ఆరోపణ పూర్తిగా అసత్యం కాదని పౌరహక్కుల ఉద్యమకారులు రుజువులు చూపిస్తున్నారు. ఏమైనప్పటికీ చంపినవాణ్ని చంపడం అనేది హంతకహేలకు పరిష్కారం కాదు. అది నక్సలైట్లు-పోలీసులు నిరంతరం ఒకరి మీద ఒకరు తుపాకులు గురిపెట్టుకొనే పరిస్థితిని సృష్టించి వీరికి వారికి మధ్య అమాయక ప్రజలు నలిగి నాశనమైపోయే దుస్థితికి దారితీస్తున్నది.

రాష్ట్రం ఈ విధంగా హింసావాదుల రక్తదాహానికి ఎర అయిపోతుంటే రాష్ట్రపాలకులు, రాజకీయ అధికార దండం ధరించిన వారు పార్టీలోను, ప్రభుత్వంలోను తమ నిరంకుశత్వాన్ని ఏ మేరకు చెల్లుబాటు చేసుకోగలరో వీక్షించుకొనే సరదాలో మునిగి తేలుతున్నారు. నిరంతరం సమస్యలను కొనితెచ్చుకొని వాటిని పరిష్కరించుకొనే పనిలో తల మునకలౌతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర రాజకీయాధిపత్యం నక్సలైట్ల సమస్య మూలానికి వెళ్లకుండా దానిని శాస్త్రీయ-దృష్టితో పరిష్కరించే ప్రయత్నం చేయకుండా నక్సలైట్ల బెడదను రూపుమాపే బాధ్యతను పోలీసులు భుజస్కందాలమీద ఉంచినంతకాలం ఈ సమస్యకు పరిష్కారం లభించదు కదా, రోజురోజుకు మరింతగా రాజుకొంటుంది.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విభవ నామ సం. ఫాల్గున మాసం బ.పాడ్యమి.

1989వ సం. మార్చి 23, గురువారం బ.పాడ్యమి: సా. 6-03. వాస్త: రా.10-29 శేషవర్జ్యం: 6-42 కు.

1989వ సం. మార్చి 24, శుక్రవారం బ. విదియ: రా. 8-32. చిత్రా: రా. 1-26. వర్జ్యం: ఉ. 7-27 మొ.9-15 వరకు

మేషం : గ్రహానుకూలత గలదు. ఉద్యోగవృద్ధి, అనుకూలమిత్ర సమాగమం. శుభ సూచనలు. ఇష్టబంధు సమాగం. సభా గౌరవం సమకూడే దినం.

వృషభం : చాలాకాలంగా జరుగని ఒకానొక వ్యవహారం సానుకూలం కావటం, తద్వారా ధనాదాయం కలసి రావటం దిన విశేషం.

మిధునం : సుఖశాంతులు, ధనాదాయవృద్ధి, శుభ కార్యాలోచనలుంటాయి. ఉత్తమ దినవలమే. చిత్రరంగానుకూలతకు ఆస్కారం. ఇరుగు పొరుగువారితో తగాదాలు రాకుండా చూచుకోవాలి.

కర్కాటకం : విరోధివర్గమున్నది. సులభంగా తీర్మానం కాగలదన్న వ్యవహారం మీకే అనుకూలమవుతుంది. 'కోర్టు' వ్యవహారమున్నా మేలే! ఆరోగ్యవృద్ధి.

సింహం : వ్యాపారంలో చెప్పదగిన అనుకూలమున్నది. వ్యవహారంగాన ప్రసిద్ధియున్నది. మీ వృత్తియందు వికాసమున్నది. అభిమానించేవారున్నారు.

కన్య : కళా సాహితీరంగాలందు మీకు అనుకూలత ఏర్పడనున్నది. అంతో యింతో చేతికి అందకపోదు. లావాదేవీలున్నాయి. అనుకూల మార్పులు రానున్నాయి.

తుల: ఉత్తమ మిత్రులు చేరుతారు. ఆదాయమందు అనుకూల మార్పులు రానున్నాయి. ఆటపాటల్లో ప్రావీణ్యమున్నవారు మేలు పొందగలరు.

వృశ్చికం: ఉత్తమ దినవలం. రాజకీయంగా మేలున్నది. ప్రజారంగ ప్రసిద్ధియున్నది. సుఖశాంతులకు లోటు లేదు. మాతృమిత్ర సమాగమం. ఒకానొక వ్యవహారం "వంచాయితీ' మార్గాన సానుకూలం.

ధనుస్సు: విద్యావేత్తల సహాయమున్నది. విద్యార్థులకు మేలైన సమయం. రాజకీయ వాదులకు మేలు. అనుకూలమిత్ర సమాగమం.

మకరం: సభా మర్యాదయున్నది. పత్రికారంగాన అనుకూలతయున్నది. కాని వర్గం దగ్గరకు రానున్న దినం. హుషారుగా ఉండాలి.

కుంభం: దూరప్రాంతాల నుండి ఆప్తవర్గం రానున్న దినం. అపవాదులు రాకుండా చూచుకోవాలి. చుట్టు ప్రక్కల వారితో చిక్కులు రాకుండా చూచుకోవాలి.

మీనం: నూతనమిత్రులు చేరుతారు. అనేక విషయాలు తెలిసికొంటారు. కొన్ని వ్యాపారానికి సంబంధించినవి, మిత్ర సమాగమం. ఆరోగ్యమందు అభివృద్ధి చెప్పదగిన సమయం. గ్రహించండి.

- విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

విమానాలకు రక్షణ వాతావరణ శాస్త్రదీక్ష

ఏడు దశాబ్దాల కింద ప్రారంభమైన విమానయానం ఇవాళ ప్రపంచ ప్రజల మధ్య సంబంధాలను సన్నిహితం చేసే దిశలో మున్ముందుకు పురోగమిస్తోంది. ఐతే విమాన ప్రయాణం సురక్షితంగా, నమ్మకంగా జరిగేందుకు వాతావరణ సూచనలు వాస్తవికంగా ఉండడం అత్యవసరం. విమానయాన సేవలలో వాతావరణ శాస్త్ర కృషిని వివరిస్తున్నారు ఆంధ్ర విశ్వవిద్యాలయ వాతావరణ శాస్త్ర శాఖ ఆచార్యులు ఎ. ఆర్. సుబ్రహ్మణ్యం

ఈ సంవత్సరం మార్చి 23వ తేదీన 28 వ ప్రపంచ వాతావరణ శాస్త్ర దినం పాటించడంలో ప్రధాన అంశం విమానయానాలకు వాతావరణ శాస్త్రం ఎటువంటి సేవలందిస్తుందో తెలుసుకోవడం. వాతావరణశాస్త్రంలోని ముఖ్యమైన అంశాలను వెలుగులోకి తెచ్చేందుకు ప్రతి సంవత్సరం ఒక శీర్షికను ఎంపిక చేసుకుంటారు.

గత శతాబ్దంలో విమానయానం ప్రాథమిక దశలో ఉన్నప్పుడు విమానయాన సమస్యలను పరిష్కరించడంలో వాతావరణ శాస్త్రంకూడా పాల్గొనేది. సున్నితమైన విమానాల మీద వాతావరణ ప్రభావం ఇంతకుముందు రోజుల్లో వుండేది. ఆ కారణంగా వాతావరణ శాస్త్రజ్ఞులు విమానచోదకుల మధ్య సన్నిహిత సహకారం ఏర్పడింది. మొదటి ప్రపంచయుద్ధ కాలంలో విమానయానాలు చాలా త్వరగా పెరిగిపోయాయి. అప్పుడు విమానచోదకులు వాతావరణ శాస్త్రజ్ఞుల సలహాపై ఎక్కువగా ఆధారపడేవారు. ఆకస్మికంగా పెరిగిపోతున్న అవసరాన్ని తీర్చడానికి ప్రత్యేక వాతావరణ సేవలు ఏర్పాటు చేసారు.

యుద్ధం తర్వాతకూడా అదే పరిస్థితి కొనసాగింది. మొట్టమొదటి విమాన ప్రయాణం 1919 ఫిబ్రవరి 8న లండన్-ప్యారిస్‌ల మధ్య జరిగింది. రెండు రోజుల తర్వాత ప్యారిస్-బ్రస్సెల్స్‌ల మధ్య విమానయనం ప్రారంభమైంది. అప్పుడే వాణిజ్య విమాన రవాణా కూడా ఏర్పడింది. అదే సంవత్సరం ఆగష్టు 25 వ తారీకున అంతర్జాతీయ విమాన రవాణా సంఘం ఏర్పడింది. ఆ తరువాత పారిస్‌లో వివిధ ప్రభుత్వాల మధ్య సమన్వయ సంస్థ అయిన అంతర్జాతీయ పౌర విమానయాన సంఘం ఏర్పాటు చేశారు.

అప్పటికి అంతర్జాతీయ వాతావరణ సంస్థ ఏర్పడి 40 సంవత్సరాలయింది. అదే సంస్థ ఆ తరువాత ప్రపంచ వాతావరణ శాస్త్ర సమితిగా మారింది. ఈ సమితి ఆ నాటి సవాళ్లను ఎదుర్కొనడంలో ఏమాత్రం వెనుకంజ వేయలేదు. ఈ సమితి విమానయాన వాతావరణ శాస్త్ర కమిషన్‌ను కూడా నెలకొల్పింది. ఈ మూడు సంస్థల మధ్య సహకారం 1919 నుండి అనేక [illegible] వాతావరణలో [illegible]

చాలా ఎత్తుగా, చాలా వేగంగా ప్రయాణం చేయగలవు.

ఇంతకుముందు ఊహించనైనా ఊహించలేనంత వేగంగా, ఎత్తుగా, దేశాలకు, ఖండాలకు మధ్య నేటి విమానాలు పయనిస్తున్నాయి. ఒకనాటి విమానాలు ఎత్తు తక్కువలో చాలా తక్కువదూరం మాత్రమే ఎగరగలిగేవి. ఈ మార్పుకు అనుగుణంగా వాతావరణ శాస్త్ర సమాచార అవసరాలలో కూడ మార్పువచ్చింది. విమానాలకు ఎక్కువగా పిస్టన్ ఇంజన్లు ఉండేటప్పుడు అవి 1000 అడుగుల కంటె ఎక్కువ ఎత్తుపోయేవి కావు.

జెట్ విమానాలు రంగప్రవేశం చేయడంతో ఎగిరే ఎత్తులో అనూహ్యమైన మార్పులు వచ్చాయి. ఇంతకుముందు ఊహించనటువంటి నూతన సమస్యలు ఉత్పన్నమయ్యాయి. స్పష్టవాయువుల అలజడి, వాయువేగం/కోత, పిడుగుతుపాను అల్పప్రీబుళ్ళు, రద్దీ ఎక్కువగా ఉండే విమానాశ్రయాలలోని ప్రారంభవాయువుల అలజడిమొదలయిన సమస్యల్ని ఎదుర్కొనవలసివచ్చింది. వైమానిక వాతావరణ శాస్త్ర వికాసం నిరంతరం జరుగుతూనే వుంది. ఈ శాస్త్రం వాతావరణంలోని మార్పుల్ని అవగాహన చేసుకోవడం కోసం కృషిచేస్తూనే వుంది. వచ్చే మార్పుల్ని ముందుగా గమనించేందుకు మార్గాలు అన్వేషిస్తుంది, అభివృద్ధిపరుస్తుంది.

అతివేగవంతమైన కంప్యూటర్లు, అభివృద్ధి చెందిన దూరశ్రవణ యంత్రాలు రావడంతో విమానయాన వాతావరణ శాస్త్ర సమాచారం అందచేసే పద్ధతులోకూడ విప్లవాత్మకమైన మార్పులొచ్చాయి. ఇవిరాకముందు ఒక్కొక్క విమానానికి కావల్సిన సమాచారాన్ని, సూచనల్ని ప్రత్యేకంగా ఒక వ్యక్తి అందచేసేవాడు. నేడు వాతావరణ విశ్లేషణాపద్ధతుల్లో వైవిధ్యం ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధిచెందింది.

విమానయాన మార్గమధ్యంలో ప్రపంచమంతట్నూండ్డే [illegible] సమావేశము [illegible] ఏర్పాటుచేసి తీర్మానం [illegible] ప్రాధాన్యత ప్రొరడ్డు గుర్తుపవలసివుందని, [illegible] ఉప్లోగ్రతలో ట్రాపో-స్ట్రాపో ఆవరణముల మధ్యగల పొర ఎత్తులో, గరిష్టవాయు వేగము, ఎత్తు, దిశలపరిస్థితిని, వచ్చే మార్పులను ముందుగా గమనించగల వాతావరణ విశ్లేషణ పద్ధతులు వచ్చాయి. విశ్వవ్యాప్తమైన వాతావరణ మార్పులను, పరిస్థితి గమనించగల వాతావరణ విశ్లేషణాకేంద్రాలు లండన్‌లోనూ, వాషింగ్‌టన్‌లోను ఉన్నాయి. ఈ కేంద్రాలు తాము సేకరించిన సమాచారాన్ని, సూచనలన్ని రెండురోజులకు ఒకసారి విడుదల చేస్తారు. దీనికి అనుబంధంగా ప్రత్యేక వాతావరణ సూచన పట్టికలను తయారుచేసి రోజుకు నాలుగు పర్యాయాలు విడుదల చేయడం జరుగుతుంది. ఈ పట్టికలు తమసొంత బాధ్యతపై 13 ప్రాంతీయ వాతావరణ సూచక కేంద్రాలు తయారుచేస్తున్నాయి.

వీటికి అనుబంధంగా ప్రతిరోజూ విమానాశ్రయాల వాతావరణ సూచిక పట్టీలను తయారుచేసి రేడియో ప్రసారాల ద్వారా తెలియజేస్తున్నారు. ఈ ప్రసారాలు విమానయానికి సహకరిస్తున్నాయి. విమానాశ్రయ వాతావరణ విశ్లేషణ, యాన మధ్య వాతావరణ విశ్లేషణ రెండూ కలిసి విమాన ప్రయాణాన్ని సురక్షితం చేస్తున్నాయి.

లభిస్తున్న గణాంక వివరాలప్రకారం 1988లో 3,60,000 స్థిరపక్ష విమానాలు పౌరవిమానయానంలో పాల్గొన్నాయి. 1947లో 90 లక్షల మంది విమానాలలో ప్రయాణంచేస్తే 1987లో 103 కోట్ల 70 లక్షల మంది ప్రయాణం చేశారు.

భవిష్యత్తులో ఏం జరుగబోతుందో కూడ కొంత చెప్పవలసివుంది.

విమానయానంలో పరిమాణంపాటు వైవిధ్యంకూడ పెరుగుతోంది. రోడ్డు రవాణా వ్యవస్థ ఎక్కువగా లేని ప్రదేశాల్లోను, దీవుల్లోను విమానయానం పాత్ర చాలా ప్రాధాన్యతనుసంతరించుకొంటోంది.

సాధారణ విమానయానాలు, నిర్ణీత విమానయానాలు పెరుగుతున్న దృష్ట్యా విమానాశ్రయాలలో వాతావరణ సూచనల అవసరంకూడ పెరుగుతుంది. ఇప్పుడు వాతావరణ విశ్లేషణకు ఏర్పాట్లు లేని విమానాశ్రయాలలో కూడ వాతావరణ విశ్లేషణ కేంద్రాలు నెలకొల్పవలసిన అవసరం వుంది.

వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలను తీర్చే విమానయానాలు పెరిగే కొద్దీ తక్కువ ఎత్తులోని వాతావరణ విశ్లేషణ సమాచారాల అవసరంకూడ పెరుగుతుంది.

విమానయాన సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుండడంవల్ల కొంతవరకు వాతావరణం గురించి పట్టించుకోవలసిన అవసరం వుండదు. అయినా సురక్షితమైన, ప్రతిభావంతమైన, విశ్వాసపాత్రమైన విమానయానానికి వాతావరణశాస్త్ర సహకారం అవసరమవుతూనేవుంటుంది.

ఆధునిక విమానాలు ఎగరటానికి చాలా వ్యయమవుతుంది. ఆ వ్యయంలో భాగంగానే వాతావరణ శాస్త్ర సమాచారాన్ని సాధ్యమైన ఎక్కువగా వినియోగించుకోవాలి. వాతావరణ సూచనలు వాస్తవానికి అత్యంత సన్నిహితంగా ఉండాలి.

70 సంవత్సరాల అన్నాడు.
మండలములో ఇప్పటిదాక దాదాపు రెండు లక్షల దాక పనులను మంజూరు చేశాము. రెండర్లు అయినా సంబంధియానాల పరిస్థితికి సహకారంగా సీ.కంట్రాక్టరీదుచేసే విమాన పరిశ్రమకు [illegible] పెట్టడంలేదని. దు. వాణిజ్య విమాన రవాణా [illegible] విమానయాన వాతావరణ శాస్త్ర అవసరాలు, మారిన పరిస్థితులకు అనుగుణంగా సేవలందించే సామర్థ్యంలో మార్పు వచ్చింది. వాతావరణ శాస్త్ర సమాచార సూచనల అవసరం పెరుగుతూనే ఉంటుంది. వాతావరణ శాస్త్రంకూడ బాగా అభివృద్ధి చెందింది. అత్యాధునికమూపక యంత్రాలు సాంకేతిక విజ్ఞానం సమాచార రవాణా, విషయ విశ్లేషణల సహాయంతో వాతావరణ సూచన చాలా కచ్చితంగా చేయడమేకాక, వినియోగదారులకు తగిన సమయంలో సవివరమైన వాతావరణ వివరాలుకూడ అందుబాటులో ఉంటున్నాయి.

ప్రపంచ అనేక దేశాల్లో విమానయానం వాతావరణశాస్త్ర కృషిని వినియోగించు కుంటుంది. వాతావరణ శాస్త్ర సమాచారం విమాన ప్రయాణీకుల భద్రతకి, సంక్షేమానికి, విమానాల రక్షణకు, విమాన భాగాలు సురక్షితంగా ఉండేందుకు ఎంతోగా సహకరిస్తోంది. వాతావరణ శాస్త్ర సమాచారం విమానాలు అతివేగంగాను, అత్యంత సురక్షితంగాను, అతి దగ్గర మార్గంలోను ప్రయాణం చేసేందుకు వినియోగపడుతోంది.

విమానయానానికి, వాతావరణ శాస్త్ర సేవల అవసరంలో తారతమ్యాలు ఇప్పటికీ వ్యత్యాసం ఉంది. ఆధునిక మానాలు చాలా పెద్దవి.

మంచిమాట

క్షుద్రశాసనాలే నీచమైన నేరాలకు దారితీస్తాయి.

- ఓషిడా

అన్నిచోట్లా ఎంట్రెన్స్ అప్లికేషన్స్

ఇంజనీరింగ్, అగ్రికల్చరల్, మెడికల్, డెంటల్ మొదలైన కోర్సులకు ఇంతకాలం సంయుక్త ఎంట్రెన్స్ క్రింద నిర్వహించేవారు. హోమియోపతి, ఆయుర్వేద, యునాని, వైద్యవిధానాలకు ఎవరికివారే ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించేవారు. అయితే ఈ సంవత్సరం నుండి హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, వైద్యవిధానాల ప్రవేశ పరీక్షలు కూడా సంయుక్త ఎంట్రెన్స్‌లో భాగంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన యిచ్చింది. ఈ పని ఎప్పుడో చేయవలసి ఉండవలసినది. అయితే అప్లికేషన్స్ కొన్ని సెంటర్స్‌లో మాత్రమే అమ్మటం శోచనీయం. అల్లోపతి వైద్యకళాశాలలోపాటు హోమియోపతి, ఆయుర్వేద, యునాని కళాశాలల్లో కూడా అప్లికేషన్స్ లభింపజేసినట్లయితే అభ్యర్థులకు టైంవేస్ట్ కాకుండా వుంటుంది. కాబట్టి ఈ సమస్యను తక్షణం సరిదిద్దగలరని ఆశిస్తున్నాము.

-డా. మోటూరి శ్రీరామకృష్ణ, గుడివాడ.

ఎక్కిరాల వైద్యసేవలు

పూజ్య శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్య దివంగతులై మార్చి 17-కు ఐదు సంవత్సరాలయి పోయింది. ఆయన ఆంధ్రదేశములో ఉచిత హోమియో వైద్యం చేసిన , తరతరాలు తెలుగు వారు మరచిపోలేని ఉత్తమ పురుషులు.

-తిత్తి తమ్మయ్య, విశాఖపట్నం.

వైద్యరంగంలోనా నిధుల పొదుపు !

వైద్యానికి స్వల్ప నిధులు రాష్ట్ర బడ్జెట్‌లో వైద్యరంగానికి తక్కువ శాతం నిధులు కేటాయించబడినవి. పొరుగున ఉన్న తమిళనాడులో 8 శాతం నిధులు, కేరళలో 11శాతం నిధులు కేటాయించబడగా మన రాష్ట్రంలో కేవలం 2.4 శాతం నిధులు కేటాయించబడినవి. దీనివల్ల వైద్య సౌకర్యాలు పెరగక ప్రజలలో ఎక్కువమంది తమ వైద్య అవసరాల నిమిత్తం ప్రైవేట్ నర్సింగ్‌హోంలను ఆశ్రయించవలసి వస్తుంది!

కాగా ఈనాడు ప్రైవేట్ నర్సింగ్‌హోంలు సేవా దృక్పథంతోగాక వ్యాపార దృష్టితో పని చేయుచున్నవి. అందులో పనిచేసే సిబ్బందికి చాలీచాలని జీతములు, రోగులనుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలుచేయుట జరుగుచున్నది. ఒకపూట భోజనం పెట్టేంటే బీదలకు ఉచితంగా వైద్య చేయడం మానవత్వం. రాష్ట్రప్రభుత్వం ప్రైవేట్ నర్సింగ్‌హోంలక్రమబద్ధీకరణకు పూనుకోవడం శుభసూచకం హర్షణీయమే.

-కె. లక్ష్మణరావు, కూర్మాపురం.

జనఘోష

ఫ్యూచర్ సి. యమ్. డీ. వి.?

సి. వెంకటేశ్వరరావు ఫ్యూచర్ సి. యమ్. గా మూపాయిస్తున్న విషయం వసంత నాగేశ్వరావు ధ్వజమెత్తడంతో తెలిపోయింది. కే. టి. ఆర్. ఢిల్లీ చేరితే [illegible] రు సి. యమ్.? చంద్రబాబు నాయుడా? గత చరిత్ర అతకి మైనస్ పాయింట్. (కీలకపై పార్టీలన్నీ కుటుంబ సభ్యుల నిర్వహణలోనే భారతదేశంలో బ్రతుకుతున్నాయి.) అసమ్మతి వర్గానికి ఆరంభంలోనే షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చాడు వెంకటేశ్వరరావు. వెంకటేశ్వరరావు నవయువకుడు. మంచైనా, చెడైనా ఓపెన్‌గా చెప్పగలవాడు. జియోపాలిటిక్స్. నిజానికి నవయువకులకు తెలిసినట్లు మిగతా వారికి తెలియదు. న్యూట్రెండ్ క్రియేట్ కాబోతున్నది. ఒక విధంగా వెంకటేశ్వర రావు తనకు ఓ స్వింగ్ స్థిరపడానికి వసంతను తెలివిగా ఉపయోగించుకుని అయోమయ పరిస్థితిలో వసంత అందుకు ఉపయోగపడి చతికిలబడ్డారు. నాదెండ్ల, నల్లపురెడ్డి, ముద్రగడ, ఈకోవలో చేరిపోడానికి ఎంతో దూరం లేదేమో. వసంత ఈ పరిస్థితిని తెలివిగా తప్పించుకోవాలి.

మరో చార్లెస్, విజయవాడ-2

తెలుగు వల్లభా, ఎందుకయ్యా నీకీ కక్ష!

అన్నగారి పాలనలో మేము ఐదేళ్ళ క్రిందట ప్రత్యేకభాషా పండితులుగా రు. 398 లు వేతనముపై నియమింపబడినాము ఉద్యోగములో చేరునప్పటికే మాకు బి.ఎ. (బి. విద్యాన్ టి.పి.టి.సి.) విద్యార్హతలు గలవు. అయినా ఇంటర్మీడియట్ పాస్ అయిన వారిని స్పెషల్ టీచర్స్‌గా తీసుకొని ట్రైనింగ్ యిచ్చి రెగ్యులర్ చేశారు. అన్ని అర్హతలున్న మమ్ము ఇంతవరకు రెగ్యులర్ చేయనేలేదు. కాలెండర్లు మారినా, ధరలు పెరిగినా ఎన్నో ఎన్నికల అమాత్యులు వచ్చి వెళుతున్నా మా బ్రతుకులకు ఉగాదుల్లేవు. తెలుగు భాషకు సేవచేస్తున్న మాపై నా తెలుగు వల్లభునకెందుకీ కక్ష !?

- జి. రామలక్ష్మమ్మ, అధ్యక్షులు,ప్రత్యేక భాషా పండితుల సంఘం-కర్నూలు.

యువతకు కనువిప్పు

కాలుతున్న పూలతోట సీరియల్ నేటిపీటికి దగ్గరగా వుంటోంది. నేటి పరకట్న చావులకు సమస్యలకు యిది చక్కని దర్పణం. వీటికి కారణమౌతున్నవర్తలు, అత్తమామలకు ఈ సీరియల్ కనువిప్పు కావాలి. పాపిష్టి కట్నాల ఆశలకు పోకుండా ఆధునిక భావాలతో ఆదర్శ వివాహాలకు చొరవతీసుకొని యువత చదివిన చదువులకు సార్థకత చేకూర్చాలి.

-యన్. డి. మునీర్,కావలి, నెల్లూరుజిల్లా.

భగత్‌సింగ్ మార్గం జయిస్తుంది!

దే శమాత దాస్యంఖలాలను బ్రద్దలుకొట్టి భరత[illegible]పై కార్మికకర్షక ప్రజారాజ్యాన్ని స్థాపించాలనే మహో[illegible]కరకు అనువులర్పించిన [illegible]వీరులు వేలాదిగా "భారత స్వాతంత్ర్య సమరచరిత్ర"లో "జ్వాల తోట[illegible] భావితరాలకు చైతన్యస్ఫూర్తి నందిం[illegible]లో 'సర్దార్ భగత్‌సింగ్' మణిపూస[illegible]చుక్క'గా చిరస్మరణీయుడైనంటివారు. ఆశయాలకొరకు అనువుల పోరాటులెత్తి ధృవతారలైన విప్లవవీరులలో అంత పిన్నవయసులోనే ఉపాముఖంగా ఉన్నత ప్రమాణాలు సంతరించుకున్న ఈ 'విప్లవసర్దార్'తన 24వ ఏటనే 'షహీద్' -ప్రాణత్యాగి-కావటం మన జాతి దురదృష్టం.

మైనరైనా దాటని విద్యార్థి దశలోనే దేశభక్తి, త్యాగనిరతి, పంటబట్టించుకున్న ఈ 'యువసంకేతం' ఇరువది మూడున్నర సంవత్సరాలకే ఉరికంబమెక్కి భౌతికంగా నేలకొరిగినా నైతికంగా గగనానికెగసి 'విప్లవానికి [illegible]జాతికి గర్వకారణం అయ్యా-[illegible]

[illegible]యుగప్రాయంలోనే "పరాధీన [illegible] నాకు పెండ్లి అంటూ దరిగ్రహించ్యునే నా వధువు" అన్నట్లుగా దీక్షాదక్షుడై ఉత్తర భారతమంతా సంచరించి వీర విప్లవకర గ్రూపులను సమన్వయపరచి ఏకత్రాటిపైకి తెచ్చిన నిర్మాణదక్షుడు. కొద్దిరజనుండి సాయుధపోరాటానికి, అస్తవ్యస్తతనుండి విప్లవభావానికి ఎదిగిన సామ్యవాది. నిరుత్తేజం నుండి మార్క్సిజానికి [illegible]గిగిన భౌతికవాది. ఆస్తికత్వం నుండి నాస్తికత్వానికి, అంధ విశ్వాసాలనుండి విమర్శనాత్మక చైతన్యానికి పయనించిన హేతువాది. సామాజిక [illegible] తలను, [illegible] మూలాలను శాస్త్రీయ [illegible] శోధించిన అధ్యయ[illegible]గాక 'నిర్మూలన-నిర్మాణం' '[illegible]-శిక్ష', 'యుద్ధము-శాంతి', '[illegible]-అహింస'ల, వంటి జటిల అం[illegible] లోతులు తరచి స్పష్టతనందు[illegible] ప్రజా మేధావి, జన రచయిత, [illegible]క సమీక్షకుడు, 'స్వాతంత్ర్యస్[illegible] జన్మహక్కు' అని పరవశించిన [illegible] 'విప్లవం-వర్థిల్లాలి' అని జ్వలింపజేసిన సృజనాత్మక ప్రతిభాశాలి, ప్రగతికామి,

ప్రజలను, ప్రజా ఉద్యమాలను విడిచి శాసనసభలకెక్కి నిష్క్రియాపరులైన జాతినేతలకు 'బాంబుల శబ్దం'తో మేల్కొలుపులు వినిపించిన ప్రజ్ఞాశాలి. పంజాబు కేసరి 'లాలాజపతిరాయ్' అకాల మరణానికి కారకులైన సాండర్స్‌ను నేలకూల్చిన ప్రతిష్టాకర కార్యక్రమంలో కేంద్ర బిందువై జాతి గౌరవాన్ని గగనానికెత్తిన పౌరుషాగ్ని. విప్లవానికి హింసను ఒక 'భయంకర ఆవశ్యకత'గా భావించిన భగత్‌సింగ్ లక్ష్యం కేవలం 'స్వరాజ్యం' కాదు: సమసమాజ స్థాపనమాత్రమే.

కానీ బ్రిటీష్ సామ్రాజ్యాధిపతుల [illegible]ణాచరిత సహృదయాలపై భ్రమలు పెంచుకున్న కొందరు మితవాద [illegible]యోద్యమాధిపతులకు తలనొప్పిగా [illegible]మించిన ఈ ఉత్తమ భారత [illegible]ని, అతని విప్లవ సహచరులు సుఖ్‌దేవ్, రాజగురులను, వలసాధిపతులను కుటిలనీతి 1931 మార్చి 23వ తేదీ సాయంత్రం 6 నర గంటకు తన పొట్టన పెట్టుకుంది. ఉరికంబంపైకూడా నిటారుగా తలెత్తి మనీషిగా నిలబడ్డ క్రాంతి ప్రియులు లక్ష్యసాధనాక్రమంలో వొరిగిపోయినా వారి ఆశయం అగిపోదు. ఆదర్శం అరిపోదు.

58 సిండ్లనాడే భారతావనిలో విప్లవ భవితవ్యానికి బాటలు వేసిన అరుణ తారలకి నేడు ఆసేతు హిమాచల పర్యంతం సకల ప్రజానీకం నిండు హృదయాలతో వోరాతులెత్తి జోహార్లు పలుకుతుంది.

కానీ ఆత్మలను, ఆశయాలను అమ్ముకొని ఆచరణనుండి తమను తామే దిగజార్చుకొన్న కొందరు, చెడి నేటికీ బతుకుతున్న మరి కొందరు నాటి భగత్‌సింగ్ సహచరులం అంటూ ఆయనపటాలకు పూజలు చేస్తూ భావాలకు వక్రభాష్యాలు చెప్తూ ఆయన ఆశల వె

కూరగాయలమార్కెట్‌లో అక్రమవసూళ్ళు

ఆదోని, మార్చి 22.

మున్సిపల్ గెజెట్‌లో లేని వాటిపై కూడ రుసుము చెల్లించాలని కూరగాయల మార్కెట్ కాంట్రాక్టరు నిర్బంధిస్తున్నారని సుమారు 22 మంది రైతులు మున్సిపల్ కమీషనరు, ఇతర ఉన్నతాధికారులకు మొరపెట్టుకొంటూ తమ్ము ఆదుకోవాలని కోరారు.

మున్సిపల్ గెజెట్‌లో తలపై గంపపెట్టుకొని అమ్ముకోను వారిపై రుసుము వసూలు చేయరాదని నియమం ఉంది. కాని దానికి భిన్నంగా రైతులు గంపలలో చింతపండు, తదితర వస్తువులు తలపై ఉంచుకొని ఇంటింటికిపోయి అమ్ముకొను వారి నుండి కూడ రుసుము ఇమ్మని మున్సిపల్ కాంట్రాక్టరు బాధిస్తున్నారని వారు ఆరోపించారు. అలాగే గ్రామాలనుండి మామిడి కాయల గాడిదల మీద తెచ్చుకొని, మండీలలో నిలువచేసి. మాగిన తర్వాత అమ్ముకోవడం ఆరుగుతూందని వారినుండుకూడ బలవంతంగా రుసుము వసూలు చేస్తున్నట్లు వారన్నారు. గతంలో ఏ కాంట్రాక్టరు చింతపండు, మామిడికాయలు-పండ్లు తదితరములు అమ్ముకొను రైతులనుండి ఏలాంటి రుసుము వసూలు చేయలేదని వారన్నారు. వేంటనే చర్యతీసి కొని తమకు న్యాయం కల్గించాలని మున్సిపల్ కమీషనరు, జిల్లా కలెక్టరు, ఆర్డీవో, ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. (కం)

స్పీడుబ్రేకర్లకై విజ్ఞప్తి

ఆదోని, మార్చి 22.

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం యందలి విద్యానగర్ (ఓంనగర్)లో యం.ఏ.కే. రెసిడెన్షియల్ స్కూలు 1989-90 నుండి ప్రారంభం చేయడం ఆరుగుతుందని, దాంతో పాటు హైస్కూలుకూడ ఉందని, సుమారు 600 బాల బాలికలు విద్యాభ్యాసం చేస్తారని అనేక గ్రామాలనుంచి పిల్లలు కాలినడకతోను, బస్సులలో వస్తారని విద్యానగర్ స్టేజి వద్ద స్పీడుబ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఉప్పలపాటి అచ్చయ్య కాంతమ్మ రెసిడెన్షియల్ స్కూల్ అధ్యక్షులు-కరస్పాండెంటు శ్రీ యన్. వెంకటనారాయణ అధికారులకు విజ్ఞప్తిచేశారు. (కం)

పంచాయితీరాజ్ మినిస్టీరియల్ సిబ్బంది సంఘం

ఆదోని, మార్చి 22.

ఆదోని మండల పంచాయితీరాజ్ మినిస్టీరియల్ సిబ్బంది సంఘమునకు నూతన పాలక వర్గమునకు నాను శ్రీ మాదన్న (అధ్యక్షులు), శ్రీ రంగారెడ్డి (ఉపాధ్యక్షులు), శ్రీ కే. వి. మోహనరెడ్డి కోషాధికారి), శ్రీ వీరన్న(కార్యదర్శి), శ్రీ లక్ష్మీకాంతం(సహాయ కార్యదర్శి), కార్యవర్గ సభ్యులుగా శ్రీ విశ్వనాథం, శ్రీ యం. చంద్రశేఖరయ్య, శ్రీ గోపీనాథరావు,శ్రీ పారంగపాణి,శ్రీ యం. ఈరన్నలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

సీటిఎద్దడి నివారణ

ఆదోని, మార్చి 22.

కర్నూలు జిల్లాలో ఈ వేసవియందు త్రాగునీటి ఎద్దడి నివారణకు ఈనెల 15 నుండి ఏప్రిల్ 15 వరకు ఒక క్రాష్ ప్రోగ్రాం నిర్వర్తింస్తున్నట్లు పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సి. హెచ్. శ్రీ రామమూర్తి తెలిపారు. ఆదోని డివిజనులోని ప్రతిగ్రామం యందున్న బోర్లను పరిశీలించి, స్వల్ప భారీ మరమ్మతులు వెంటనే చెపట్టడం జరుగుతుందని, అందుకుగాను కావలసిన స్పేరుభ పార్టులతోను మెకానిక్కులతో సంచారవాహనము ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆదేశాల ననుసరించి అన్ని మర్మతులు చూస్తుందని శ్రీ శ్రీరామమూర్తి తెలిపారు.

డివిజనులోని ఆదోని యందు 447, ఆలూరునందు 457, పత్తికొండయందు 449, ఎమ్మిగనూరులో 561 గొట్టపు భుములున్నాయని ఆయన తెలిపారు. ఆదోనిలో 598, ఆలూరులో 593,పత్తికొండయందక,ఎమ్మిగనూరుయందకబోర్లకు చేతిపంపులుఅమర్చినట్లు,ఇంకా ఆదోనియందక,ఆలూరుయందక, పత్తికొండయందక,యమ్మిగనూరు యందకచేతిపంపులుఅమర్చవలసి ఉందని ఆయనతెలిపారు.

పుట్‌బాల్ టోర్నమెంట్

ఆదోని, మార్చి 22.

తరతరాలుగా ఆదోని పట్టణము పుట్‌బాల్ ఆటకు ప్రసిద్ధి చెందియుండేది. మున్సిపల్ గ్రౌండ్సులో ప్రతివీటా పుట్‌బాల్ టోర్నమెంటజాలు నిర్వహిస్తూ యువకులకు అవకాశం వృద్ధులకు, పిల్లలకువినోదంకల్గించేవిఅంతోగాక ప్రముఖ పారశ్రామికవేత్త శ్రీ టి. జి. వెంకటేష్ రాష్ట్ర పుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. దీనితో పుట్‌బాల్స్ మెంటస్థాయికిచేరుకొంది. అయితే కొంతమందిక్రీడలటోర్నమెంటునిర్వించరదంవలన లాభాలుండవని, ఎగ్జిబిషన్ ఏర్పాటుచేస్తేమంటి లాభాలువస్తాయని అంటున్నారు. కొందరువందాలువసూలుచేసి టోర్నమెంటుదరుపాలవి తలిస్తే అది జరుగలేదు. అంతేకాక మతవరపుట్‌బాల్ క్లబ్‌లుపుట్టుకొస్తున్నాయి. అల్లర్లుజరిగేఅవకాశముంది. పుట్‌బాల్ కుసమైన మున్సిపల్ పైస్కూలు గ్రౌండుప్రస్తుతం మధుపాన ప్రియులకు,మలమూత్రవిసర్జనకు నెలయైంది. అందుకుఅనుగుణంగా మునిసిపాలిటీగతంలోఎగ్జిబిషన్‌కు ప్రాత్సాహమిచ్చింది.

రాష్ట్రపుట్‌బాల్‌సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జి. వెంకటేష్ ఈ విషయంలో చొరవ తీసుకొని గతంలోమాదిరి పుట్‌బాల్ టోర్నమెంటునిర్వరాయుచేయాలని, వచ్చినలాభాలతోబాధ క్రీడాకారులకు ఆర్థికసహాయం,క్రీడాభివృద్ధికి తోడ్పడాలని పట్టణయువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దేవసెట్టి ప్రకాష్, కార్యదర్శి శ్రీ యం.వి. కృష్ణ విజ్ఞప్తిచేశారు.

చిత్తూరు జిల్లాలో పరిశ్రమల స్థాపన

చిత్తూరు, మార్చి 22

చిత్తూరులో 1988-89 ఆర్థిక సంవత్సరములో 400 పరిశ్రమలు స్థాపించుట లక్ష్యముకాగా యింతవరకు 585 చిన్న తరహా పరిశ్రమలు రూ. 9,30,50,000/- పెట్టుబడితో స్థాపించబడినట్లు, ఈ పరిశ్రమలలో 4688 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని జిల్లా పరిశ్రమల కేంద్రము జనరల్ మేనేజరు శ్రీ వై. జి. యస్. రాఘవన్ చెప్పారు. జనవరి నెల ఆఖరి వరకు 173 పరిశ్రమలకు 3174 లక్షలు ఆర్థిక సహాయమును, 777 మంది వృత్తి పనివారికి 38లక్షల ఆర్థిక సహాయమును, 371 మంది వృత్తి పనివారలకు శిక్షణ యివ్వడం జరిగిందని చెప్పారు. గ్రామోదయ పథకం క్రింద జనవరి నెల ఆఖరు వరకు 945 లోనులప్లికేషన్లు వివిధ బ్యాంకులకు పంపడమైనదనియు, ఇందులో 79 పరిశ్రమలు స్థాపించబడినట్లును, ఇందులో 158 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని చెప్పారు. కేంద్ర రాయితీ పథకము క్రింద 550 పరిశ్రమలు నమోదు చేయబడినదనియు, ఇందులో 86 పరిశ్రమలకు 23.87 లక్షలు మంజూరు అయినట్లు శ్రీ వై. జి. యస్. రాఘవన్ తెలిపారు. (కం)

సంగీతానికిఆదరణఏది?

హైదరాబాద్, మార్చి 22.

సంగీతానికి సరయిన రీతిలో ఆదరణ లభించటం లేదనీ, ప్రజల్లో తిరిగి కళాభిమానం పునరుజ్జీవనం కావాల్సిన అవశ్యకత ఎంతయినా వుందని అవాయులీన విద్వాంసుడు అభిప్రాయపడ్డారు.

ఆయన మాటల్లో తడబాటు చాలా ఎక్కువగా వుంటుంది అయినా ఆయన చేతిలోని 'కమాన్' వయొలిన్ తీగలపై పడిందంటే అద్భుతమైన రాగాలు ధ్వనిస్తాయి. ఎందరో ప్రముఖ సంగీత కళాకారులు ఆయన సహకారాన్ని కోరుకుంటారు. అయినా ఆయన సంగీతాన్ని గుర్తించాల్సినంతగా ప్రభుత్వం గుర్తించటం లేదేమో అనిపిస్తుంది.

ఆయన పేరు శ్రీ తంపెళ్ళ సూర్యనారాయణ. హైదరాబాద్‌లోని సంగీత కళాశాలలో వయొలిన్ లెక్చరర్‌గా పనిచేస్తున్న శ్రీ తంపెళ్ళ-"ఇవాళ చాలామంది అమ్మాయిలు సంగీతం నేర్చుకుంటారని వస్తున్నారు. అయినా వీరంతా నిజమైన మనస్సుతో సంగీతాభ్యాసానికి వస్తున్నారంటే బోల్తా పడ్డట్టే. వీరిలో కొందరు పోటీకోసం వస్తుంటే మరికొందరు పోటీల్లాలుగా వస్తున్నారు. కేవలం పదిశాతం మంది మాత్రమే నిజమైన సంగీతాభిలాషతో వస్తున్నారు.ఆ అని అభిప్రాయపడ్డారు ఒక సందర్భంలో.

మరో సందర్భంలో మాట్లాడుతూ "ఇవాళ కర్నాటక సంగీత ప్రపంచంలో ఇద్దరే ఇద్దరు ఉద్దండులు. వారు మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు, శ్రీ పాద పినాకపాణిగారు. ఒకరు సంగీత సాగరంలో జవాన్ని ఓలలాడిస్తే ఇంకొకరు సంగీత సాగర రహస్యాల్ని విడమర్చి చెప్పేవారుఅ అని ఆయన అభిప్రాయపడ్డారు.

చిరుతప్రాయంలోనే తండ్రివద్ద సంగీతాన్ని అభ్యసించిన శ్రీ తంపెళ్ళ అప్పటి రాష్ట్రపతి శ్రీ. వి. సర్వేపల్లి రాధాకృష్ణన్ చేతులమీదుగా ఆకాశవాణి బంగారు పతకాన్ని అందుకున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా మలేషియా, కౌలాలంపూర్ ప్రజల చెవులను పిడేలు రాగాలతో నింపేశారు. (కం)

మూతపడిన పరిశ్రమలను తెరిపిస్తాం

హైదరాబాద్, మార్చి 22 : రాష్ట్రంలో మూతపడిన కర్మాగారాలను తెరిపించాలన్న సదుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రకటించారు.

విజయవాడలోని ఆంధ్రా సిమెంట్ కంపెనీ, చీరాల సహకార మాలమిల్లు, గుంటూరులోని భజంగ్, జాట్ మిల్లు, హైదరాబాద్‌లో డి.సి.ఎం. మిల్లు తదితర కర్మాగారాలను మూసివేయటంపై సభ్యులు మంగళవారం సాయంత్రం శాసనసభలో అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. పరిశ్రమ మెనేజ్‌మెంట్‌లో కార్మికులకు ప్రాతినిధ్యం వహించేందుకు బిల్లును తీసుకువస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్లనే పరిశ్రమలు మూతపడ్డాయని శ్రీ రామారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తు తమ సమాజ ధోరణిలో ప్రసంగిస్తూ తప్పుడు విధానాలతో దేశాన్ని కొల్లగొట్టి దోపిడిదొంగలు అంతమైన వాడే ప్రజల సమస్యలు బాగుపడతాయన్నారు.

ఉమ్మడి జాబితాల పేర కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తున్నదని ముఖ్యమంత్రి విమర్శించారు.

"పాడిందే పాడరా పాసిపండ్ల దానరి" అన్నట్లుగా కేంద్ర ప్రభుత్వ విధానాలున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రభుత్వాలను ఘటలోమ్ములుగా తయారుచేసే కేంద్ర ప్రభుత్వం తమషాలు చేస్తున్నదని ఆయనన్నారు. దేశాభివృద్ధికి కృషిచేస్తున్న కార్మికుల వల్ల కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతున్నదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వాలు పరిశ్రమలను నెలకొల్పి కార్మిక సంక్షేమంకోసం, కృషిచేయాలేగాని, మోసంతోకూడిన ద్రోహబుద్ధి కార్మికుల రక్తాన్ని జలగలాగ పీల్చరాదని శ్రీ రామారావు వుద్ఘాటించారు.

కాలదోషం పట్టిన బ్రిటిష్ పాలకుల వలన విధాన చట్టాల వల్లనే యీ అనర్థాలన్ని దాపురిస్తున్నవని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఆ చట్టాలన్నింటిని మార్చివేసి ఉమ్మడి జాబితాల పేరున రాష్ట్రంపై కేంద్ర స్వారీ చేయడం మానివేయాలు కార్మికుల ప్రయోజనాలు బాగుపడతాయన్నారు.

శ్రమ కూడా పెట్టుబడిలో భాగమని, పరిశ్రమల యాజమాన్యం గుర్తించిన నాడు శ్రామికులు సుఖంగా జీవించగలుగుతారని ముఖ్యమంత్రి చెప్పారు. చట్టాలు వుంటేనే కార్యక్రమాలు పక్రమంగా జరుగుతాయని ఆయన తెలిపారు.

కాలుష్య నివారణకోసం తగు చర్యలు చేపడతామని హామీ యిచ్చారు.

బాగాచెప్పారు గాని అర్థం కాలేదు

ముఖ్యమంత్రి సుదీర్ఘ ఉపన్యాసం విన్న తర్వాత పీ.పీ.యం. సభ్యుడు శ్రీ పుతుంబాక వెంకటపతి మాట్లాడుతూ "ముఖ్యమంత్రిగారు చాలా చెప్పారు, చాలా బాగా చెప్పారు. కాని మాకు మాత్రం ఏమీ అర్థం కాలేదు" అని వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి ఉపన్యాసం ప్రజలకు చెదిలే ప్రజలు తంతారని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ భాస్కరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి చాలా శక్తి వుంది. కాని డైరెక్షన్ లోపం కొట్టవచ్చినట్లు కనబడుతున్నదన్నారు.

పలువురు సభ్యులు యింకా సిద్ధంగా వున్నట్లు గమనించిన డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎ.పి. నూర్యనారాయణరావు సభను గురువారానికి వాయిదా వేశారు.

కళాశాల రికార్డులను ధ్వంసంచేసిన దుండగులు

పుంగనూరు,మార్చి 22 :

పుంగనూరు సమీపంలో పలమనేరు రోడ్డులోవున్న అరబిక్ ఉర్దూకాలేజీలో ఈనెల 14వ తేదీ తెల్లవారుజామున కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఆఫీసు గది తాళాలను పగులగొట్టి లోనికి ప్రవేశించి రికార్డులను చిందరవందరగా చేశారని స్థానిక పోలీసులు తెలిపారు.

అలాగే 70 మంది విద్యార్థులు, 9 మంది ఉపాధ్యాయులు ఉన్న గదులకు తాళాలు వేసి వారిని భయభ్రాంతులు చేశారు. వారిని పట్టుకొనేందుకు సాధ్యమైనంతో గోళ్ళేం పగులగొట్టి టేపర్ మార్కీ బయటికి రాగా వారు పారిపోయారు. ఈ మేరకు కాలేజీ ప్రిన్సిపాల్ పీ.పీ. జరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు అధికారులపై చర్యకు అభ్యర్థన

వనపర్తి, మార్చి 22

మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యీనెల 2వ తారీఖుమటుకు అప్పులు ఇవ్వడానికి ఇంటర్వ్యూలు జరిగాయి. వి.డి.వో. శ్రీ రామచంద్రారెడ్డి దరఖాస్తుదారులందరినీ ఇంటర్వ్యూకు రమ్మని కోరగా వనపర్తి మండల లీడ్‌బ్యాంక్ విజ్ఞాన సేవాసంఘం ఉపాధ్యక్షులు శ్రీ జి. తిమ్మన్న దరఖాస్తు దారులందరినీ మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి తీసుకొని వెళ్ళారు. అక్కడ సమావేశమైన ఆంధ్రా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ రాజేందర్ కుమార్, యు. కో. బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ విజయకుమార్, శ్రీ జి. తిమ్మన్నను అసభ్యంగా తిట్టి "నీకు అప్పులు ఇవ్వం, గివ్వలు ఇవ్వం. నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకో పో" అని బయటికి గెంటించినట్లు శ్రీ జి. తిమ్మన్న ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అన్ని వసరంగా, అన్యాయంగా కులం కారణంగా అవమానించిన వారిపై తగిన చర్య తీసుకోవాలని శ్రీ జి. తిమ్మన్న ఒక ప్రకటనలో కోరారు.

దుకాణాలలైసన్స్‌రద్దు

బళ్ళారి, మార్చి 22.

అహార, పౌర సరఫరాల అధికారులు అకస్మాత్ దాడులు జరిపి రెండు చౌక ధరల దుకాణాల్లో అక్రమాలు నడుస్తుండగా పట్టుకొని, ఆరెండు దుకాణాల లైసన్స్‌ను రద్దుచేసినట్లు తెలిసింది.

కొంతల్లో, తూకంల్లో అక్రమాలకు పాల్పడి,వినియోగదారులను మోసపుచ్చడం అధికారుల కంటబడినట్లు తెలిసింది. దాంతో ఆరెండు దుకాణాలపై దాడులు జరిపి లైసెన్స్ రద్దుచేసి, శ్రీను నమోదు చేసుకొన్నట్లు తెలిసింది. ఇలాంటి అన్యాయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లాధికారి శ్రీ ప్రదీప్‌పురి హెచ్చరించారు. (కం)

చీఫ్‌విప్ నారాయణరావు హామీలు

నంద్యాల, మార్చి 22.

కర్నూలు, ఖమ్మం, ప్రకాశం జిల్లాల్లో రాష్ట్ర మంత్రి మండలిలో ప్రాతినిధ్యం యివ్వక పోవటంపై స్థానిక నాయకులు రాష్ట్ర అసెంబ్లీ చీఫ్‌విప్ శ్రీ కె.వి. నారాయణరావును కలుసుకొని మంత్రులను, ముఖ్యమంత్రిగా తొలగించి కొత్తవారిని నియమించటం పూర్తిగా విద్రోహకరంగా, అసంతృప్తంగా ఉందని పలువురు అనగా, అలాకాదు ఒక హౌస్‌వుంది, ఆఫీస్ నుంచి లీక్ అవ్వటం అంటే అందరిమీద బాధ్యతవుంది. సీ.యం. క్రమశిక్షణతో అవిధంగా 31 మందిని తీసివేసి కొత్తవారికి స్థానం కల్పించారంటేకానీ మరోవిధంగాకాదనీ శ్రీ రావు నమ్మించారు.

5 సంవత్సరాలకాలంపాటు మంత్రులను వుండనివ్వకపోతే ఆయాప్రాంతాలందు పార్టీ పరిస్థితి గట్టి పడుతుందని పలువురు శ్రీ రావును అడుగగా శాసనసభ్యులుగా 5 సంవత్సరాల కాలంపాటు వుండటమేకానీ, మంత్రులుగా 5 సంవత్సరాలకాలంపాటు వుండటం పరిస్థితులనుబట్టి జరుగుతుంది. భారత ప్రధాని, గతంలోని ప్రధానులు, గతంలోని ముఖ్యమంత్రులనూ, కేంద్రమంత్రులనూ తామిష్టం వచ్చిన, [illegible] వేసుకోవటం పరిపాటిగ [illegible] తన [illegible] ఇష్టం వచ్చిన వారిని వేసుకొంటే తప్పు లేదనీ ఆయన సమర్థించారు. గెస్టహౌస్ నందు జరిగిన పలువురు సమావేశానికి ముందు స్థానిక పాలకేంద్రం నందర్శించారు.

ఈ పలువురుసమావేశంలో పాలకర్మాగారం కార్మిక నాయకులు శ్రీ నాగేశన్న, శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ రాధాకృష్ణారెడ్డి, మాజీ టి.యన్.టి.యు.సి. అధ్యక్షుడు, ప్రస్తుత నంద్యాల సహకార చక్కెర కర్మాగారం అధ్యక్షుడు శ్రీ పి.పి. నాగిరెడ్డి, నంద్యాల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ బచ్చు సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ పి. నూరిబాబు, టౌన్ టి.యన్.టి.యు. సి. నాయకులు శ్రీ జి. వెంకటయ్య, శ్రీ శంకరయ్య, తెలుగుదేశం పార్టీనాయకులు శ్రీ నిచ్చెన మెట్ల శేషనాథ్, శ్రీ జమాల్ బాషా, శ్రీ జి. రాజా, శ్రీ కరణం ఇస్మాయిల్, టౌన్ తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ ఆసీస్, తదితర నాయకులు హాజరయ్యారు. (కం)

బసవీ స్త్రీలకు ఉపాధికల్పన

ఆదోని,మార్చి 22 :

బసవీ స్త్రీలలోని పడుపు వృత్తి నిర్మూలించి సమాజంలో సముచిత స్థానం కల్పించి ఒకరిపై ఆధార పడక స్వతంత్రంగా జీవితం వెళ్ళబుచ్చడానికి ఆర్థికంగా వారికి సహాయ పడుటకునాను ఉపాధి కల్పనలు ఏర్పాటు చేస్తున్నట్లు కౌతాళం మండలాధ్యక్షురాలు శ్రీమతి జి. పార్వతమ్మ విలేకరుల సమావేశంలో తెలిపారు.

కౌతాళం మండలంలో 194 బసవీలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, అందులో 80 మందికి పాడిపశువులు, గొర్రెలు మొత్తం 2లక్షలకేవి రీవందలు ఖర్చు చేసినట్లు ఆమె తెలిపారు. అంతేకాక వాటి పోషనకు నెలకు ఒక్కొక్కరికి రు. 100 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 7బసవీ స్త్రీలకు వృద్ధాప్య పెన్షన్‌లు మంజూరైనట్లు, మరో ముగ్గురికి జీవనధార పథకం క్రింద 3 బావులు త్రవ్వుకొనడానికి రు. 19,400ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, మిగిలిన బసవీలకు ప్రభుత్వం ఆర్థికసహాయం చేసి ఆదుకోవాలని యం.పీ.పీ. అధ్యక్షురాలు శ్రీమతి జి. పార్వతమ్మ కోరారు.(కం)

అభిమానసటులపాటలపేచీ: కత్తిపోట్లకుగురైన విద్యార్థి

పెద్దాపురం,మార్చి 22 స్థానిక మహారాణి కాలేజిలో ఆదివారం రాత్రి బి.కామ్. సైనల్ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు కత్తిపోట్లకు గురి అయ్యారు. ఈ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం రాత్రి మ్యూజికల్ పార్టీని ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రామ్‌లో మా అభిమాన నటుని పాటలు పాడాలని ఒక వర్గం, మా అభిమాన నటుని పాటలు పాడాలని మరొక వర్గం పట్టుపట్టారు. పెదిరెడ్డి వెంకట శివగణధర రామకుమార్‌పై కత్తితో పొడవగా అతన్ని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితుడు పోలీసు ఉన్నారు. పోలీసులు కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కళాశాల ప్రారంభించినప్పటి నుంచి ఇటువంటి సంఘటన జరగలేదు, చాలా విచారకరమని పలువురు అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే

1989 ఏప్రిల్ 1వ తేదీ నుండి రైలు ద్వారా రవాణా అయ్యే సరుకుల రవాణా రేట్లలో మార్పు.

రైలు ద్వారా రవాణా చేయబడు సరకుల రవాణా రేట్లు యీక్రింది విధంగా హెచ్చించబడునని ప్రజలకు మరియు రైలు వినియోగదార్లకు తెలియజేయదగినది.

పాసింజర్ మరియు కోచింగ్ ట్రాఫిక్ :

ప్రయాణీకుల చార్జీలు, రిజర్వేషన్ ఛార్జీ, స్లీపర్ చార్జీ, సూపర్‌ఫాస్టు ఛార్జీల సప్లిమెంటరీ చార్జీలలో హెచ్చింపు లేదు.

లగేజీ, పార్సిళ్లు, రైలు ద్వారా రవాణా అయ్యే యితర సరుకుల రేట్లు 11% పెంచబడును.

సరుకుల రవాణా :

ప్రజలు వుపయోగించే ఉప్పు, పప్పు, కూరగాయలు, బెల్లం, వంట నూనె, నూనె గింజలు, తెలగపిండి (oil cakes), పశుగ్రాసం, పశువులు, రసాయనిక ఎరువుల వంటి సరుకులు మినహా మిగిలిన అన్ని వస్తువులపై 11% కారం రవాణా రేట్లు పెంచబడును.

150 తరగతుల క్రింద విభజించిన తక్కువ చార్జీలు వసూలు చేసే సరుకులను వర్గీకరణను రెండు అంచెలు పెంచారు. ఆహారధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఎరువుల వర్గీకరణను ఒక అంచ మాత్రమే పెంచారు.

ప్రజలు పై తూర్పులను గమనించిగోరదగినది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్
సికింద్రాబాద్,

త్రివిధ కాంగ్రెస్ తయారి సమావేశం

పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ హారబిల్లు

మునిసిపాలిటీ కార్యాలయం రంగారెడ్డి జి॥

No. A/244/1/88-89 తేది: 13.3.1989

టెండరు నోటీసు

ఈ క్రింద గల షెడ్యూలునందు వివరించిన సామగ్రిని పరపరాచేయుటకై అధికార డీలర్లు/సంస్థనుండి సీలుచేసిన టెండర్లు కమిషనర్, కుత్బుల్లాపూర్ మునిసిపల్ కౌన్సిల్, రంగారెడ్డి జిల్లా వారిచే కోరబడుచున్నవి.

2) టెండర్లు కమిషనర్, కుతుబుల్లాపూర్ మునిసిపల్ కౌన్సిల్ చేతిదాగారిచేఅధికారమివ్వబడిన వ్యక్తి చేగాని 31.3.89నాడు మ. 3గం॥ వరకు సదరు కార్యాలయంలో అందుకోనబడి. ఆదేరోజు మ. 3.30గంటలకు తమ కార్యాలయంలో కమిటీసభ్యుల లేదా వారిచే అధికారమివ్వబడిన వ్యక్తిచేగాని తెరువబడును, పైన చెప్పిన తేదీ మరియు సమయం దాటిచేరిన టెండర్లు పరిగణింపబడవు. టెండర్లు తేదీచు సమయంలో ఆసక్తిగల వ్యక్తులు లేదా వారి అధికార ప్రతినిధులు హాజరుకావచ్చును.

3) టెండరు షెడ్యూళ్ళ ఖరీదుతో పాటు 27.3.89 నాడు సా. 5గం. వరకు దరఖాస్తు పెట్టబడిన పక్షంలో టెండరు షెడ్యూళ్ల డిపాజిట్ మొత్తంచే పరపరా చేయబడును. పైనచెప్పిన గడువు తేదీదాటి అందుకొన్న దరఖాస్తులు పరిశీలింపబడవు.

4) టెండరు షెడ్యూళ్ళు 28-3-89 నాడు ఉ. 10.30 గం॥ నుండి కార్యాలయం మొదలుపెట్టి 29.3.89నాడు సా. 5గం.కు ముగిసిన పిదప, సదరు ముగింపు తేది మరియు సమయం దాటిన తర్వాత టెండరు షెడ్యూళ్ళు స్వీకరించబడవు.

5) ప్రతి టెండరుదారుడు యీ క్రిందియివ్వబడిన షెడ్యూలునందు తెలిపిన విధంగా ప్రతి వస్తువుకు విడివిడిగా దరావత్తు సొమ్మును చెల్లించవలెను. దరావత్తు సొమ్మును మరియు టెండరు షెడ్యూళ్ళ ఖరీదును యీ కార్యాలయంలోని అకౌంట్సు బ్రాంచిలో నగదుగా మాత్రమే అంగీకరించబడును. పే ఆర్డర్లు లేదా బ్యాంకర్స్ చెక్కులు వగైరా అంగీకరించబడవు.

6) దరావత్తు సొమ్ము చెల్లించవలసిన ఆఖరు తేది 30.3.1989 సా. 5గం. టెండరుదారుడు దరావత్తు సొమ్మును సంబంధించిన ఒరిజినల్ రసీదును తన టెండరుకు జతపర్చవలెను. దరావత్తు సొమ్ముకు సంబంధించిన పడకు రసీదు లేకుండా గం టెండర్లు లేదా అవసరమైన దరావత్తు సొమ్ము డిపాజిట్ చేయని టెండరుదార్ల టెండర్లు పరిగణింపబడవు.

7) ఏ కారణం తెలియజేయనవసరంలేకుండా ఏదైనా లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా రద్దు చేయుటకు కౌన్సిల్ అధికారం కల్గియున్నది.

8) ఏ. పి. ఎం. టెండరు నిబంధనలు 1967 మరియు వాటికి తరిమిలా జరిగిన సవరణల క్రింద గల నిబంధనలను టెండరుదారుడు పాటించవలెను.

షెడ్యూలు

క్ర. సం.	పని పేరు	సుమారు అంచనా విలువ	డిపాజిట్ చేయవలసిన ఖరీదు రూ.	దరావత్తుసొమ్ము ఖరీదు రూ.	పెనిడదు పని పూర్తి కాలం
1)	1989-90సం.లో రంగారెడ్డి జిల్లా కుతుబుల్లాపూర్ మునిసిపల్ కౌన్సిల్‌కు ప్రథమోగ్య సామగ్రి సేకరణ.	ఎల్. ఎస్. 2500/-	25/-		1989 90సం.లో
2)	1989-90సం.లో రంగారెడ్డి జిల్లా కుతుబుల్లాపూర్ మునిసిపల్ కౌన్సిల్‌కు ఎలక్ట్రికల్ సామగ్రి సేకరణ.	-దిటో-	-దిటో-	-దిటో-	-దిటో-
3)	1989-90సం॥లో కుతుబుల్లాపూర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం ఉపయోగానికి కారిటరీ బల్బులు సేకరణ.	-దిటో-	500/-	-దిటో-	-దిటో-

కమీషనర్
కుతుబుల్లాపూర్ మునిసిపాలిటీ

వరవరరావు విడుదల

హైదరాబాద్, మార్చి 22 : ప్రముఖ విప్లవ రచయిత శ్రీ వరవరరావును నేటి రాత్రి సుమారు 8 గంటలకు విడుదలచేశారు.

సికింద్రాబాద్ కుట్రకేసును కొట్టివేసిన తర్వాత శ్రీ వరవరరావును వెంటనే పోలీసులు రాంనగర్ కుట్రకేసుక్రింద మళ్లీ అరెస్టు చేశారు. పదిహేను సంవత్సరాలపాటు సాగిన సికింద్రాబాద్ కుట్రకేసులో ముద్దాయి అయిన శ్రీ వరవరరావుతోపాటు మరో 40 మంది ముద్దాయిలను నిర్దోషులుగా ప్రకటించి గతనెల 27వ తేదీన కోర్టు తీర్పు యిచ్చింది.

శ్రీ వరవరరావు గత మూడేళ్ళుగా జైలులో వున్నారు ఆయన నేడు బెయిలుమీద విడుదల అయ్యారు.

పేలము ప్రకటన

దక్షిణరైల్వే, పనికిరాని రెయిల్స్, స్లీపర్లు, రోలింగ్‌స్టాక్స్, ఫెర్రస్ అండ్ నాన్-ఫెర్రస్ స్క్రాప్స్, బ్యాటరీలు, యంత్రములు, వేస్టుపేపర్, దస్త్రాలు వేస్టుఆయిల్,గన్నీలు మొ. తేదీ5-4-89 ఎ పి/విజయవాడ, 12-4-89 తిరు పి/తిరుచ్చి 19-4-89జిఎస్‌టి/పెరంబూరు 26-4-89 సిఎస్/ అలువారం వద్ద ఉ 10-30 వేలము చేయబడును.

Galley&Co, Madras.600002.

నోటీసు

VIII అసిస్టెంట్ జడ్జి కోర్టు నందు, సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్.

O. S. No. 3014

ఈనెల 20న హైదరాబాదులో జరిగిన పెర్సనల్ ఆఫీసర్ల సమావేశంలో ఆంధ్రా బాంకు అధ్యక్షుడు శ్రీ నాయక్ ప్రారంభోపన్యాసం చేశారు. చిత్రంలో స్టాఫ్‌కాలేజి ప్రిన్సిపాల్ శ్రీమతి రాజలక్ష్మి కృష్ణా, శ్రీ డి. ఎస్.ఆర్. సింహుడు, జి.ఎం. శ్రీ ఎం.గోపాలకృష్ణయ్య ఉన్నారు.

పంచాయితీ ఇ.ఓ.ల సమస్యలు తీరేదెన్నడు ?

హైదరాబాదు, మార్చి 22 : రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ పరిధిలో పనిచేస్తున్న గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు చెందిన అనేక సమస్యలు సంవత్సరాల తరబడి పరిష్కరించబడకుండానే పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని వెంటనే ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేకూర్చాలని రాష్ట్ర పంచాయత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు శ్రీ ఏ. సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

పంచాయితీలు ఒక్కసారిగా మున్సిపాలిటీలుగా ప్రకటించేవరకే అన్నటి వరకు ఆయా గ్రామ పంచాయితీల పునర్నిర్మాణానికీ అభివృద్ధి. ప్రజాసంక్షేమానికి చేసిన అనేక సేవలను పరిగణలోనికి తీసుకోకుండా అటు ఇ. ఓ. లను మీదు మీ పంచాయితీ రాజ్ శాఖకు వెళ్ళిపోతారా? లేక అప్పర్ డివిజన్ మున్సిపల్ మేనేజర్‌గా లేదా ఇతర అధికారులుగా మున్సిపాలిటీలో పనిచేస్తారా? అంటూ ప్రభుత్వం ప్రశ్నించడం దానికి. ఇష్టపడి వారిని నియమించటం జరుగుతున్నదని అన్నారు.

ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం సమంజసమైనదే, పరైనదే [illegible] పంచాయితీ ఇ.ఓ.ల సంఘ అధ్యక్షులు కార్యదర్శులు, ప్రభుత్వాధికారులతోనూ సుదీర్ఘమైన సంప్రదింపులు జరిపారు.

ఇద్దరు అధికారులకు చెందిన ఆఫీసు విధి నిర్వహణలో జరిగిన అధిరీ, లేదా ఇతర కారణాలవల్ల ఒకడు చేసిన పనిని ఇంకొకరిని బలి చేయటం జరుగుతోందని అయన చెప్పారు. పంచాయితీ ఇ.ఓ.లు, అధికార పరమైన ఎన్ని ఇబ్బందులు నెదుర్కొంటున్నప్పటికీ వారి సేవలను గుర్తించి వారికి న్యాయం చేకూర్చాలని ఆ శాఖ ఒకే పే స్కేలు 1330–2650లు ఉన్న పంచాయితీ ఇ.ఓ.లు జిల్లా పరిషత్, పంచాయితీ సమితి మేనేజర్లనే మండల డెవలప్ మెంటు అధికారులు నియమిస్తున్నారుగానీ ఇ.ఓ.లను పరిగణలోకి తీసుకొని వారికి తగిన న్యాయాన్ని కలుగచేయటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని అయన అన్నారు.

అదే విధంగా జిల్లా పరిషత్ లేదా పంచాయితీ సమితులకు చెందిన ఉద్యోగులకు పంచాయితీ ఇ.ఓ.లుగా నియమిస్తున్నారు గానీ, ఇ.ఓ.లను మాత్రం పై రెండు శాఖలలో తీసుకోవటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవటం లేదని అయన చెప్పారు. ఈ నిర్ణయంలో 1984 నుండి రాష్ట్ర పంచాయితీ ఇ.ఓ.ల సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ వారికి పైనా అధికారులు ఇంకొకరి పైనా ఇచ్చి వారిని కేవలం ఉత్సవ విగ్రహాలుగా మార్చివేస్తున్న ప్రభుత్వ విధానం సక్రమమైనది కాదని దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని అయన గట్టిగా కోరారు.

ఆ. విశ్వేశ్వరం పూర్వ అధ్యక్షుడు శ్రీ ఏ. సత్యనారాయణ

పైన వివరించిన సమస్యలన్నిటినీ సంవత్సరాల తరబడి అంగీకరిస్తూ శ్రీ సి. నరసింహం కమిటీలో పాటు శ్రీ ఎ.వి.యస్.రెడ్డి శ్రీ గోపాలరావు, శ్రీ సే, శ్రీరామలక్ష్మణ మొదలైన సీనియర్ ఐ.ఎ.యస్. అధికారుల రా.పం. రాష్ట్ర శాఖలో వివిధ ఉన్నతస్థాయిలలో పనిచేస్తున్న సమయంలో సంపూర్ణ మద్దతునిస్తూ నిపాదులు చేసినా ప్రభుత్వం పంచాయితీ ఇ.ఓ.ల విషయంలో న్యాయం చేకూర్చటానికి వెనుకాడుతున్నదని అయన అన్నారు.

ఇప్పటికైనా రాష్ట్రంలోని గ్రామాల పురోభివృద్ధికి ఉపకర్మిణానికి అంకితమై పనిచేస్తున్న ఏం.ఇ.ఓ.ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించకపోతే ఇకపెద్దఎత్తున ఆందోళన లేవదీయవలసివస్తుందని శ్రీ సత్యనారాయణ చెప్పారు.

అటువంటి పరిణామాలు జరగకముందే ఇ.ఓ.ల సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారికి న్యాయం చేకూర్చవలసిందిగా రాష్ట్ర పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల సంఘ అధ్యక్షులుగా శ్రీ సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భారతీయ మహిళల అబార్షన్లు అబద్ధం

న్యూయార్, మార్చి 22 : అమెరికాలోని భారతీయ మహిళలు మాతృగర్భంలోని పిండం లింగ నిర్ధారణ పరీక్షలను గర్భవిచ్ఛిత్తికి వినియోగిస్తున్నారనీ వస్తున్న ఆరోపణలను అనేకమంది భారతీయ వైద్యులు ఖండించారు.

భారతీయ మహిళలు అలా చేస్తున్నారని తానునమ్మలేకపోతున్నానని, డాక్టర్లు సూచించనిదే ఇటువంటి పరీక్షలు చేయరని న్యూయార్క్ వైద్యకళాశాలలో అంతర్జాతీయ వైద్య కార్యక్రమం డైరక్టర్ డాక్టర్ రవీందర్ మమతాని అన్నారు.

భారతీయ మహిళలు సరైన సమాచారం అందచేయకుండా ఈ పరీక్షలు జరిపించుకొని స్త్రీలింగపిండాల గర్భవిచ్ఛిత్తి చేస్తున్నారని కొందరు డాక్టర్లు ఆరోపిస్తున్నారు. తమ దేశంలోఉన్న దక్షిణఆసియా మహిళలు ఈ పరీక్షలు దుర్వినియోగం చేస్తున్నారని ఒక మహిళా వైద్యురాలు ఈమధ్యఇచ్చినఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

అనేక మంది భారతీయులకువైద్యం చేస్తున్న ఒక భారతీయ మహిళా వైద్యురాలు దీనిని ఖండించారు. ఈ ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని ఆమె అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షల్లో స్త్రీ లింగ పిండం కారణంగా వారు గర్భవిచ్ఛిత్తికిపాల్పడుతున్నారనడం సమంజసం కాదని ఆమె స్పష్టంచేశారు. ఈ విషయమై ఏవిధమైన అధికారిక సంకూడా జరగలేదని అంటూ ఆధారరహితంగా ఆరోపణలు చేయడాన్ని ఆమె నిశితంగా విమర్శించారు.

ఈ పరీక్షలు జరిపించుకోవడానికి మిగిలినవారికంటె భారతీయులే అధికంగా భయపడతారని మేరీలాండ్‌లో పనిచేస్తున్న డాక్టర్ శైలజాదిల్కార్ అన్నారు. తన దగ్గరకువచ్చినమహిళలు ఈ పరీక్షలకోసం అడిగి ఉండొచ్చు తప్ప, వారు గర్భవిచ్ఛిత్తికి పూనుకుంటున్నారనడం సమంజసంకాదని డాక్టర్ రాజన్ పేర్కొన్నారు. భారతీయులపై అధికంగా వస్తున్న ఈ ఆరోపణలు నిర్ధారించడానికి ఒక శాస్త్రీయమైన అధ్యయనం జరగలేదని అనేకమంది వైద్యులు అంగీకరిస్తున్నారు.

అనేకమంది సంఘ సేవకులు, పరిశోధకులు భారతీయ మహిళలు ఈ పరీక్షలను గర్భవిచ్ఛిత్తికోసం వినియోగించుకొంటున్న సంఘటనలు తమ దృష్టికి రాలేదని పేర్కొన్నారు. భారతదేశంలోని సామాజిక పరిస్థితుల దృష్ట్యా అందుకు అవకాశం ఉందని మాత్రం వారు అంగీకరించారు.

లింగ నిర్ధారణ ఆధారంగా గర్భవిచ్ఛిత్తికి పాల్పడడం భారతీయ మహిళలకే పరిమితం కాదని, అనేకమంది అమెరికా స్త్రీలు కూడా మగపిల్లలే కావాలనే ఉద్దేశంతో ఈ పరీక్షలు చేయించుకొంటున్నారని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ జాన్‌సింగ్ అన్నారు.

విజయవంతంగా పాక్ ఉపగ్రహ పరీక్షలు

న్యూఢిల్లీ మార్చి 22 : దేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన రొటి ఉపగ్రహానికి సంబంధించి నాలుగు పరీక్షలను పాకిస్తాన్ విజయవంతంగా నిర్వహించింది ఈ ఉపగ్రహాన్ని ఫ్రెంచి గయానాలోని కౌరు అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి ఈ ఏడాది కానీ వచ్చే ఏడాది ప్రారంభంలో కానీ ప్రయోగిస్తారు

విదేశాలనుండి ఎటువంటిపరికరాలను దిగుమతి చేసుకోకుండానే స్వదేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో పాకిస్తాన్ అత్యాధునిక ఉపగ్రహాలను తయారుచేసి విజయవంతంగా నిర్వహించగలదని ఈ ఉపగ్రహం ప్రయోగంద్వారా ప్రపంచానికి వెల్లడికాగలదనే విశ్వాసాన్ని పాకిస్తాన్ అంతరిక్ష పరిశోధనా సంఘం చైర్మన్ శ్రీ పరీం మొహమ్మద్ అన్నారు.

ఈ ఉపగ్రహం బరువు 65 నుండి 70 కిలోల వరకూ ఉంటుంది. ఈ ఉపగ్రహ వ్యాసం సుమారు 483 మిల్లీ మీటర్లు ఉంటుంది. ఈ ఉపగ్రహం కక్ష్యలో పాకిస్తాన్‌పై పరిభ్రమించేందుకు 15 నుండి 20 నిమిషాలతీసుకొంటుందని రోజుకు 3 4 సార్లు పాకిస్తాన్ చుట్టూ పరిభ్రమించగలదని భావిస్తున్నారు.

ఈ ఉపగ్రహం అందించే సమాచారాన్ని సేకరించేందుకు కరాచీ, లాహోర్ పట్టణాలలో రెండు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటుచేశారు. క్వెట్టా, పెషావర్‌లలో ఇటువంటి కేంద్రాలు మరో రెండింటిని ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు.

ఈ ఉపగ్రహం కాక మరో రెండు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టాలని ప్రతిపాదించినట్లు. వీటిని కూడా పూర్తిగా స్వదేశీయ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించడం జరుగుతుందని శ్రీ మొహమ్మద్ చెప్పారు. వీటి నిర్మాణానికి 400 మిలియన్ డాలర్లు ఖర్చవుతుంది.

వరస మార్చిన చెల్లెలు

గిద్దలూరు, మార్చి 22(నవవార్త): కొంత అప్పునే భర్తగా చెప్పి కొనసాగి ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందటానికి ప్రయత్నించిన ఒక స్త్రీ ఉదంతం తెలిసింది.

రాతర్ల మండలం ఆకవీడు గ్రామంలో గత నెం16న ఒక కమ్మరి వ్యవసాయపని నిమిత్తం తయారుచేస్తుండగా అగ్గిరవ్వలు పడి కంది కట్టపై పడి అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయినవారికి ప్రభుత్వం ఇచ్చే ఆర్థికసహాయం 250 రూపాయలను బాలరాజు భార్య అయిన శ్రీమతి కొమ్మమ్మకు బదులుగా, బాలరాజు చెల్లెలు కానే బాలరాజు భార్యనని సంతకం చేసి రెవిన్యూ అధికారులనుండి ఆర్థికసహాయం పొందింది. ఆ సమయంలో అతని భార్య గ్రామంలో లేదు.

అయితే ఆతరువాత బాలరాజు భార్యను కానని అధికార్ల దృష్టికి తేవటంతో, వారు వెంటనే బాలరాజు చెల్లెలును పిలిపించి నీ భర్త ఎవరని ప్రశ్నించగా బాలరాజే తన భర్త అని చెప్పటంతో గ్రామస్తులు, అధికార్లు,విలేకరులు నివ్వెరపోయారు.

ఎలాగయితేనేమి చివరికి తమపని బాలరాజు చెల్లెలు కానుతీసుకొన్న రు. 250 లను తిరిగి ఇచ్చివేసింది. ఆ సొమ్మును అధికార్లు అతని భార్యకు ఇచ్చారు. ఇంతకీ ఇక్కడ ఒక విశేషం వుంది. అదేమిటంటే బాలరాజు భార్య, చెల్లెలు ఇద్దరి పేర్లూ "రాజమ్మ"కావటం.

సంగారెడ్డి కౌన్సిల్ సమావేశంలో గందరగోళం

సంగారెడ్డి, మార్చి 22 : గత మంగళవారం నాడు జరిగిన సంగారెడ్డి కౌన్సిల్ సమావేశం వాగ్వివాదాలమధ్య రూ 14 లక్షల్ని అభివృద్ధి పనులకై కేటాయించింది. చైర్మన్ శ్రీ పన్యాల ప్రభాకర్ అధ్యక్షత వహించారు.

అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్లు మరమ్మతు విషయమై కౌన్సిలర్ శ్రీ రామచందర్ కాంగ్రెస్ ప్రస్తావన తీసుకురావడంతో ప్రారంభమయిన గందరగోళం పలుమార్లు, పలు సమస్యల గురించి చర్చలతో వాతావరణాన్ని వేడెక్కించింది.

సుబ్బరామిరెడ్డి, చిరంజీవి

హీరో బలం+కథా బలం= స్టేట్ రౌడీ!

సుప్రీం హీరో చిరంజీవి నటించిన భారీ చిత్రం మహేశ్వరి పరమేశ్వరి ప్రొడక్షన్స్ 'స్టేట్ రౌడీ' మార్చి 23న ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్యకేంద్రాలలో విడుదల చేస్తున్నట్లుగా నిర్మాత డాక్టర్ టి. సుబ్బరామిరెడ్డి తెలియజేశారు.

స్టేట్ రౌడీ చిత్రంలో చిరంజీవి చాలా పట్టుదలతో... ఉత్సాహంతో నటించి...తన స్వంత చిత్రం కథలో ఎక్కువ సహకారాన్ని మాకు అతిథించారు! కథ విషయానికి వస్తే సరుమూరి బ్రదర్స్‌కు థాంక్స్ చెప్పాలి! వారు ఎంతో బిజీగా వున్నా కూడా వాళ్ళు వినుగు చెందక కథ మీద గల నా నమ్మకాన్ని వారు అర్థం చేసుకొని కృషి చేశారు అన్నారు శ్రీ సుబ్బరామిరెడ్డి.

శారదనారు మంచి బిజీ అయినప్పటికీ నా చిత్రం విషయంలో ఆమె ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు.

ఇద్దరు వెల్వాల మొగుడుగా సత్యనారాయణ హాస్యం, తండ్రీ కొడుకులుగా మాతన ప్రసాద్, సుధాకర్ హాస్యం ప్రేక్షకులకు బాగా నచ్చుతాయి అనే నమ్మకం వుంది. హీరోయిన్లు ఇద్దరూ అందాల తారలే! రాధ చిలిపితనం, భానుప్రియ అమాయకత్వం ఆ యిద్దరి మధ్య చిరంజీవి సీన్లు రసవత్తరంగా వచ్చాయని అనుకుంటున్నాను అన్నారు శ్రీ రెడ్డి.

చిరంజీవి, రాధల బ్రేక్‌డాన్స్ ఢిల్లీలోని హయ్యత్ హోటల్‌లో తీశాం- మంచి పైరెటే అవుతుంది! అదే విధంగా- వంద గుర్రాలతో

సినిమా వారలు

చిరంజీవి స్టైట్ సీన్ హైలైట్ అవాలి! విజయన్ విపరీతంగా డబ్బు ఖర్చు చేయించినా.. అందుకు తగిన ఫలితం నాకు కనిపించింది! గోపాలరెడ్డి కెమెరా వర్క్-బప్పీలహరి మ్యూజిక్ హైలైట్స్‌గా చెప్పవచ్చు. దర్శకుడు గోపాల్ మంచి అభిరుచి గలవాడు. ఏదయినా చెపితే ఆలోచించి..అర్థం చేసుకొనే తత్వంగలవాడు. అంతకు మించి.... వాలాగనే ఈ చిత్రం చాలా గొప్పగా రావాలనే తపన వుండడం వల్ల..రాత్రి పగలు బాగా కృషి చేశారు అన్నారు శ్రీ రెడ్డి.

చిత్రంలోని లాభాలను కళాపాంన్యత్రిక ఆధ్యాత్మిక రంగాలకు వినియోగిస్తానని తాను లోగడ చెప్పిన వాగ్దానాన్ని గుర్తు చేశారు శ్రీ సుబ్బరామిరెడ్డి.

మార్చి 23న విడుదలవుతున్న 'స్టేట్ రౌడీ' చిత్రానికి...దర్శకత్వం: బి.గోపాల్. నిర్మాతలు: టి.సుబ్బరామిరెడ్డి, పి.శశిభూషణ్, సంగీతం: బప్పీలహరి.

సుధ.

మండలసమావేశానికిఅధికారులగైర్హాజర్

బద్వేలు, మార్చి 22 : మండల ప్రజాపరిషత్తు సర్వసభ్య సమావేశాలకు అన్నిశాఖల అధికారులు విధిగా హాజరుకావలసివుండగా బద్వేలు మండల ప్రజా పరిషత్తు సమావేశాలకు చాలామంది అధికారులు హాజరుకానందుకు ఎత్తిరాజుపల్లె పంచాయతీ అధ్యక్షులు మరియు అనంతరాజపురం సింగిల్ విండో అధ్యక్షులు శ్రీ దీరం మల్లారెడ్డి వ్రాతమూలకమైన ప్రతిపాదనచేయగా సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించి ప్రభుత్వానికి తెలియపరిచి వచ్చే సమావేశాలకు అధికారులు విధిగా హాజరుకావాలని తీర్మానం చేశారు.

ప్రభుత్వం తరపునపని చేయువాటికి పెండ్లు పిలిచి, అప్లైన అగ్రిమెంటు చేసుకొని పని మొదలు పెట్టవలసి వుండగా బద్వేలు మండలంలో సి.టి రోడ్డు నుండి లక్ష్మీపాలెం వరకు కొంతభాగమును మండల సర్వసభ్య అమోదం పొందక, పెండ్లు పిలువక, అగ్రిమెంటు కాకనేపనిచేయడము వల్ల బద్వేలు గ్రామపంచాయతీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ లింగసాని పరందామయ్య అత్యంతరము చెప్పారు. అవసరమైన పని అయినందున చేయించామని మండలాధ్యక్షుడు జవాబు చెప్పగా, అత్యవసర సమావేశము ఏర్పాటుచేసి తీర్మానం పొందాక పెండ్లు పిలువవలసివుందని, అలాచేయడం చట్టపరంగాలేదని అధ్యక్షతరము చెప్పారు. అలా పెండ్లు పిలువకపోయినందున ప్రస్తుతం పని చేసిన వ్యక్తికే పనిఇవ్వవలసివస్తుందని ఆయన అన్నారు. ఇంతలో ఎత్తిరాజు పట్టినర్సంచ్ శ్రీ మల్లారెడ్డిశ్రీలక్ష్మీపాలెం తిరుణాల సమీపంలో వున్నందున పని చేయించారని చెప్పగా వల్ల అత్యవసరమైన కంటా తదితరవాటికి ఎలాంటి పెండ్లు లేక సమయం చేయవచ్చు కానీ ఇలాంటి రోడ్డు పనులకు తప్పకుండా పెండ్లు పిలిచి పనులు చేయాలని బద్వేలు సర్పంచ్ అన్నారు.

మండలములో ఇప్పటిదాక దాదాపు రెండు లక్షల దాక పనులను మంజూరు చేశాము. పెండ్లు అయిన సంబంధించిన పంచాయితీ అధ్యక్షులుగానీ,కంట్రాక్టర్లుగానీ పనులు మొదలు పెట్టడంలేదని, మండలములోని పంచాయితీ అధ్యక్షులు, అధికారులు సహకరిస్తే బద్వేలు మండలమును కడపజిల్లాలోని మండలాలకు ఆదర్శమండలముగా తీర్చిదిద్దగలం బద్వేలు మండల అధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డి సభ్యులనుద్దేశించి చెప్పారు.

గోపురం కూలి ముగ్గురి మృతి

ఇటర్, మార్చి 22 : ఉత్తర ఇటర్ లోని 'పనియా' నగరంలో 900సంవత్సరాల నాటి గోపుర మొకటి కూలిన దుర్ఘటనలో ముగ్గురు మరణించినట్లు పదిమంది గాయ పడినట్లు తెలిసింది.

76మీ.ల ఈ గోపురం కూలిపోగా ఆ ప్రాంతం లోని కొన్ని కార్లు, దుకాణాలు శిథిలాల మధ్య చిక్కుకు పోయినట్లు స్థానిక అగ్నిమాపక దళం తెలియజేసింది.

సుప్రీంకోర్టు ద్వారా "గంగ"ను ఆపాలి

హిల్లి, మార్చి 22 : తెలుగుగంగ ప్రాజెక్టు సమస్యపై కర్నాటక ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ బి. శంకరానంద్ ఈ రోజు సలహా యిచ్చారు.

ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి సంబంధించి వ్యవహారమైనందున కేంద్రం అనుమతిని యివ్వలేదని పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

కేంద్రం అనుమతించకపోయినప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ ప్రాజెక్టును స్వంత బాధ్యతపై నిర్మిస్తున్నదని ఆయనన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేసి యీ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను ప్రయత్నించానని అన్నారు. అయితే కర్నాటక, తమిళనాడు ముఖ్యమంత్రులుకూడా రాలేదని, అందువల్ల తన ప్రయత్నం ఫలించలేదని అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ సంబంధిత రాష్ట్రాలు అయిష్టంగా వున్నందున తాను మరో దఫా సమావేశాన్ని ఏర్పాటు చేసే ప్రసక్తి లేదని అన్నారు.

ఎరువుల స్వాహా స్వాములపై దర్యాప్తు

సంగారెడ్డి, మార్చి 22 : మెదక్ జిల్లా మిర్‌దొడ్డి మండలంలో [illegible] నష్టపరిహారాలను తప్పుగా తెలిపి, [illegible] పై మంజూరైన యూరియాను [illegible] స్వాహా చేశారని మండల [illegible] సర్పంచ్ శ్రీమహీపాల్‌రెడ్డి [illegible] ఆరోపించారు.

[illegible] ప్రభుత్వం సరఫరా చేసిన ఎరువుల [illegible] అవకతవకలకు పాల్పడిన [illegible] సహాయకులపై దర్యాప్తు జరిపి [illegible] అందజేయాలని దొమ్మాట [illegible] సభ్యుడు శ్రీ సి. [illegible] రెడ్డి కోరారు.

ఎం.పి.పి అధ్యక్షుడు శ్రీ [illegible] అధ్యక్షతన మిర్‌దొడ్డి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. పంట దెబ్బతిన్న కారణంగా సిద్దిపేట డివిజన్‌కు రూ 24 లక్షలు మంజూరు కాగా, మెదక్, సంగారెడ్డి డివిజన్‌లో సబ్సిడీ ఎరువులను సరఫరా చేయడం అన్యాయమని మిర్‌దొడ్డి సర్పంచ్ శ్రీహంసకేతన్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలోని వాస్తవాలను తాను పరిశీలించుతానని శాసనసభ్యుడు శ్రీ రామచంద్రారెడ్డి హామీనిచ్చారు.

పోషకపదార్థాల సరఫరాకై ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నా అవసరార్థాల పంపిణీ అనేది అనేక కన్నింపడంలేదని పీరారెడ్డిపల్లి సర్పంచ్ శ్రీపన్యాల మాధవరెడ్డి ఆరోపించారు- ఈ ఆరోపణ గురించి వివరించాలని శ్రీరామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. తన గ్రామానికి రోడ్డు, కల్వర్టుల నిర్మాణంలో అన్యాయ్యం చేస్తున్నారని జాజీపూర్ సర్పంచ్ శ్రీబాలసత్యనారాయణ ఆందోళన వెలిబుచ్చగా ఆ గ్రామరోడ్డు నిర్మాణానికిగాను రూ 500లు మంజూరు చేయాలని శాసనసభ్యుడు అదేశించారు.

సిద్దిపేట పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ విజయరామారావు కూడా సమావేశంలో పాల్గొన్నారు. (స.వా)

ఆదాయమున్నా అభివృద్ధి లేని దేవాలయం

సంగారెడ్డి, మార్చి 22 : కర్నూలు జిల్లా నంద్యాల పట్టణం కోటవీధిలోని అతి పురాతన "బ్రహ్మ నందీశ్వరాలయం" లక్షల విలువైన స్థిర, చరాస్తులు, పాలీనా వేలాది రూపాయల ఆదాయం ఉన్నా ఇ. ఒ. నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోవడం లేదని దేవాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ రంగయ్య మరోసలుగురు సభ్యులు ఆరోపించారు. ఎండోమెంట్స్ కమీషనరు ఉత్తర్వులను ఖాతరు చేయకుండా ఈ దేవాలయ నిధులను ఉద్యోగుల జీతభత్యాలకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు, ఈ ఆలయానికి స్థిరాస్తులద్వారాను, భక్తుల కానుకల ద్వారాను, వస్తున్న ఆదాయాన్ని సద్వినియోగంచేసి, దేవాలయాన్ని అభివృద్ధి పరచాలని వారు ఒక పత్రికా ప్రకటనలో ముఖ్యమంత్రికి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

దేవాలయ భూములను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు విక్రయించగా వచ్చిన మొత్తం రు. 3 లక్షల 63, వేలు బ్యాంకులో డిపాజిట్ చేశారనీ, ఆ మొత్తంపై వస్తున్న వడ్డీలో సహాయ దేవాలయానికి పాలినా రు. 75 వేల ఆదాయం వస్తోందని వారు వివరించారు. దేవాలయానికి వస్తున్న ఆదాయాన్ని సక్రమంగా వినియోగించి, దానిని అభివృద్ధి పరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ ఎం. సి. రంగయ్య, తమ ప్రకటనలో ముఖ్యమంత్రికి, దేవాదాయశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. (సం)



నిరంకుశుడు, నియంత ఎన్. టి. ఆర్.

(1 వ పేజీ తరువాయి)

డిసెంబర్ 26వ తేదీ జరిగిన విషాద సంఘటనలు మీడు మరోసారి గుర్తు చేసుకోండి. విజయవాడలోనూ, ఆ పరిసరాలలోనూ, ప్రతీపశక్తులు చెలరేగి ప్రజల ఆస్తిపాస్తులను ధ్వంసం చేస్తున్నప్పుడు, వారి మాన-ప్రాణాలను హరిస్తున్నప్పుడు-ఆ వార్తలను ఎప్పటికప్పుడు మీరు అందుకుంటూనే వున్నారు.

మనమీద అవధులైన విశ్వాసంతో మనలను ఎన్నుకున్న ప్రజల మాన, ధన, ప్రాణాలను కొద్దిమంది సంఘ వ్యతిరేకులు నాశనం చేస్తూవుంటే ఏ చర్యా తీసుకోకుండా వుండటం ధైర్యం కాదనీ, పోలీసుబందోబస్తులు తగిన అదేశాలివ్వకనీ, మిమ్ములను పదేపదే అభ్యర్థించిన విషయం, మీరు మరచిపోయి వుండడు అన్నగారూ.

ఇంతటి విషాదానికి ప్రభుత్వమే కారణమని చంద్రబాబుగారితో నేనన్నాను. ముందుగా తగిన జాగ్రత్త తీసుకొని ఉండే పక్షంలో ఈ మారణ కాండను నివారించ గలిగి వుండే వారమని కూడ అన్నాను. అదీ – మీ కోపానికి కారణమయింది.

అన్నగారూ!

మీకు పార్టీ ముఖ్యం, పార్టీ నాయకత్వం ముఖ్యం. ఆ అధికారం మీ చేతుల్లో వుండటం ముఖ్యం. నేనిందుకు భిన్నమైన వ్యక్తిని.

నాకు పార్టీ ముఖ్యమే! అంతకన్నా ప్రజలు ముఖ్యం. పార్టీ ప్రతిపత్తి కోసం, ప్రజలను బలిపెట్ట లేను. మన మధ్య "అభిప్రాయభేదాలు" అప్పట్నుంచే ప్రారంభమైనాయి.

అయినప్పటికి పార్టీ అభివృద్ధి చెందాలనే ఆశించాను. వ్యక్తి కన్నా పార్టీ ముఖ్యమన్న పరమ సత్యం నన్ను మౌనిగా మార్చి వేసింది.

కృష్ణాజిల్లా పరిషత్తు ఎన్నికలు 1983లో జరిగాయి, అప్పటికి నేను మంత్రినికాను. అనాటికి జిల్లా పరిషత్తు సభ్యుల సంఖ్య 50 మంది వారిలో తెలుగుదేశం పార్టీకి చెందినవారు 12 మంది మాత్రమే! అయినా జిల్లా పరిషత్తు అధ్యక్షపదవి తెలుగుదేశం పార్టీ అభ్యర్థికే లభించింది. ఈ విజయం వెనుక నేనూ, నా పట్ల అభిమానం ప్రజలూ వున్నారన్న సత్యాన్ని మీరు అప్పుడే మరచిపోయి వుండరనుకుంటున్నాను.

1984లో జరిగిన లోకసభ ఎన్నికలలోనూ, 1985లో జరిగిన శాసన సభ ఎన్నికలలోనూ పార్టీ విజయానికి ఎవరెంత కృషిచేసిందీ మీకు తెలుసు.

ఆంధ్రశాసన సభ్యుల ఢిల్లీ యాత్ర సందర్భంగానూ, మిత్ర పక్షం నిజయం కోసం ఇతర రాష్ట్రాలలో పర్యటన సందర్భంగానూ నా పాత్ర ఏమిటో మీకు తెలియనిది కాదు.

ఈ పార్టీ కోసం, ఈ ప్రభుత్వం కోసం, ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, మీ శ్రేయస్సుకోసం కూడా - నేను చేయగిలిగినదంతా చేశాను. చేస్తున్నాను.

1982లో తెలుగుదేశం పార్టీని ప్రారంభించినప్పుడు మీరు అధికారంలోకి వస్తారని నేనే పార్టీలో చేరలేదు. ఏదో ఒకపదవిని ఆశించి చేరలేదు. ఆశ పడలేదు గనుక నిరాశకు తావులేదు. పదవులు పోయినందువల్ల నిరాశపడుతున్నానని మీరనుకుంటున్నారుగాని, నేనలా అనుకోవడంలేదు.

ఏడుసంవత్సరాలు మిత్రా కష్టిని మెరిసి ఉన్నాను. ఈ ఏడేళ్ళకాలంలోనూ, నాలో "పదవీ కాంక్ష"ను మాత్రమే మీరెలా చూడగలిగారో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇన్నేళ్ళ పాటు ఈ అనుమానాన్ని మీ మనస్సులో ఎలా దాచుకొనగలిగారో నాకు అవగాహన కావడంలేదు.

మా మీద ఏపాటి విశ్వాసమున్నా సూచన ప్రాయంగానైనా మాతో ముందుగా అని వుండవలసింది. ఒక్క విషయం స్పష్టంగా చెప్పండి అన్నగారూ! రాజీనామాలు మా అంతట మేముఇచ్చామా? మీరడిగితే ఇచ్చామా?

మంత్రివర్గంనుండి తొలగింపబడ్డాడు. అని రాష్ట్రగవర్నర్నుండి లేఖలను అందుకోవడం, తెలుగుదేశంపార్టీకిగానీ, ఆ పార్టీ అధ్యక్షులైన మీకు గానీ గౌరవమనే భావిస్తున్నారా?

"మంత్రివర్గంనుండి తొలగింపబడిన" వాళ్ళం పార్టీ ప్రచారంకోసం ప్రజలలోకి వెళ్లినప్పుడు అత్మగౌరవం మా పే మి టి? తొలగింపబడినవాడు-పార్టీ అభివృద్ధికోసం ఏం పని చేయగలుగుతాడు? మీకేంఅలాన్ని సమకూర్చగలుగుతాడు!

4-3-1989 శనివారంనాడు మీరో సమావేశమయినపుడు ఈ విషయాలన్నీ మనంమాట్లాడుకొన్నాం.

రాష్ట్ర ముఖ్యమంత్రులను కాంగ్రెసు(ఐ) నాయకత్వం పదేపదే మార్చటం ద్వారా ఆంధ్రుల ఆత్మగౌరవానికి అహంకారం కలిగించిందని మనం దుర్దుంపయ్యాం ఇప్పుడు మన పార్టీ సభ్యుల, మన శాసన సభ్యుల ఆత్మగౌరవానికి ఆ ఘాతం కలిగే చర్యలను మీరు చేపడుతున్నారు. ఇది మనపార్టీ పటిష్టతను దెబ్బతీస్తుందేమోనని నాభయం. విన్నికల సమయంలో మనం ప్రజలకు చాలా వాగ్దానాలు చేశాం. మన మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

వారి ఆశలకు ఆకారమిద్దాం, వారికిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోందాం. అందరం కలిసి మాట్లాడుకొందాం. శాసన సభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయండి. ఆ సమావేశంలో ఒకరి అభిప్రాయాలను మరొకరం తెలుసుకొందాం. స్వేచ్ఛగా మాట్లాడుకొందాం.

నాకు పార్టీ ముఖ్యమే, అంతకన్నా నాకు ప్రజలు ముఖ్యం నా నియోజక వర్గ ప్రజలకు నేను చాలా వాగ్దానాలు చేశాను. వాటిని నిశ్వసించి, వాడు నాకు నాయకత్వాన్ని ప్రసాదించాడు. నన్ను నమ్మినవారి ప్రయోజనాలకు భిన్నంగా నేను వ్యవహరించలేను.

శాసన సభా పార్టీ సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు స్వేచ్ఛగా వెల్లడించడానికి తగిన అవకాశాన్ని కల్పించండి, ఇది మీకు నమ్మకం కాగలదని నేను భావిస్తున్నాను. మీ ఆలోచనలు ఇందుకు భిన్నంగా ఉండే పక్షంలో నా తదుపరి చర్యలు గురించి కూడా మీకు ముందుగానే చెబుతున్నాను.

ప్రజలు నామీదఎన్నోఆశలుంచుకొని నాకి పదవిని కట్ట బెట్టారు. ఇది నాకు వాడు ప్రసాదించిన గొప్పవరం. వారి అభిప్రాయాలను, కాంక్షలను నేను సమర్థ వంతంగా ప్రతి బింబించ లేనప్పుడు, వారి ప్రతినిధిగా నేను శాసన సభలో ఉండడం న్యాయం కాదు. చిరకాలంగా నేను గౌరవిస్తున్న నైతిక సూత్రాలకు భిన్నంగా నేను వ్యవహరించలేను.

అభిప్రాయ స్వేచ్ఛకు తావు కల్పించినా నాకు సంతోషమే, లేదా నా శాసన సభా సభ్యత్వానికి రాజీనామాచేస్తూ సభాపతి గారిని ఉద్దేశించి నేనురాసిన లేఖను క్రమశిక్షణగల పార్టీకార్యకర్తగా శాసన సభాపార్టీ నాయకునైన మీకు పంపుతున్నాను. దానిని పరిశీలించి సభాపతికి అందజేసినా సంతోషమే.

మీకు తీసుకొనబోయే సముచితమైన చర్యకోసం ఎదురుచూసే

మీ తమ్ముడు
వసంత నాగేశ్వరరావు

వయోజన విద్యా కార్యకర్తలకు శిక్షణ

మర్పల్లి, మార్చి 22 :

వయోజనులను అక్షరాస్యులుగా చేసి, వారిలో చైతన్యం కలిగించవలసిన బాధ్యత ప్రతివయోజన విద్యా కార్యకర్త సక్రమంగా నిర్వర్తించాలని వికారాబాద్ ప్రాజెక్టు అధికారి శ్రీజనార్దన రెడ్డి కోరారు. స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించిన మర్పల్లి మండల వయోజన విద్యాకార్యకర్తల శిక్షణా కార్యక్రమానికి అయన అధ్యక్షత వహించారు. జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ మల్లప్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల సూపర్‌వైజర్ శ్రీ వి.నర్సయ్య, అనియత విద్యాపర్యవేక్షణాధికారి శ్రీనివాసందం సభలో ప్రసంగించారు.

హోలీ వేడుక

(1 వ పేజీ తరువాయి)

పున్నమిరాత్రి విధివీచిన కామున కాల్చడం రివాజు. హిరణ్యకశిపుని సోదరి పేరు హోళిక, ఆమెకు అగ్నిదహించని వరం ఉండేదట. ప్రహ్లాదుని చంపాలన్న ప్రయత్నంలో హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని హోళిక ఒడిలోవుంచి కాల్చివేశాడు. కాని హోళిక వరం పనిచేయక ఆమె తగులబడిపోయిందనీ నారాయణమంత్రం వల్ల ప్రహ్లాదున్ని మంటలేమి చేయలేదని నాటి నుంచి హోళి పండుగ వచ్చిందని మరో కథ కూడా వుంది.

మొత్తానికి హోళి వసంతగమనాన్ని సూచించే వర్ణమయమైన పండుగ, రాష్ట్ర ప్రభుత్వం కార్యాలయాలకు సెలవు కావడం మా కైతే బాగా దుకాణాలు మూసివేయడంతో ఎక్కువ. నీరం. అకు పచ్చలతో మునిగిపోయిన రంగుల ప్రియుల స్వైరవిహారాలతో పండుగ వాతావరణం నెలకొన్నది.

నగరంలో కొన్ని వాడల్లో "హోళి హోళిరంగ హోళి చెమ్మకేళర హోళి" అనే జానపద గీతాలు కూడా విన్పించాయి.

నల్లని నాయిని ఎర్రగా మారినవేళ

హైదరాబాద్, మార్చి 22:

హోళి పర్వదినం సందర్భంగా బుధవారం రామనగర్‌చౌరస్తావద్ద జనతాదళ్ శాసనసభ్యుడు శ్రీ నాయిని నర్సింహారెడ్డిపై! ఎర్రని రంగుతో పూరవూసినట్లుగా కనిపించింది. అనేకమంది ప్రజలు ఆయనపట్టూ గుమికూడి ఎర్రని రంగునను అయనపై చల్లాడు. నల్లని నర్సింహ్మారెడ్డి ఎర్రగా మారినట్లు కనిపించాడు.

అడవులు పోతే అంతే సంగతులు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22:

మన సంస్కృతి, అభివృద్ధి అనాదినుంచి అటవీసంపదలమీదనే ఆధారపడి వుందని, జనాభాపెరుగుదలతోపాటు మనుషుల అవసరాలు కూడా పెరగటం వల్ల అడవులు నానాటికీ క్షీణించిపోతున్నాయని అటవీశాఖమంత్రి శ్రీకోమ్మారెడ్డి సురేందర్‌రెడ్డి విచారం వ్యక్తంచేశారు.

విచక్షణ లేకుండా అడవులను నరికి వెయ్యడం వల్ల ఎన్నోరెడు పరిణామాలు కల్గుతున్నాయని అయన అన్నారు.

ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ వారు ఏర్పాటు చేసినఒక కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా శ్రీ సురేందర్‌రెడ్డి పై విధంగా అన్నారు.

ప్రపంచంలో వున్న 400 కోట్ల హెక్టార్ల విస్తీర్ణంగల అడవులలో 42 శాతం సంపన్న దేశాలలోనూ, 58 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాలలోనూ ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిముషానికి 40హెక్టార్ల చొప్పున అడవులను నరికి వేస్తున్నారని. ఇలా అయితే 2030 సంవత్సరం నాటికి ప్రపంచంలోని అడవులన్నీ అంతరించిపోతాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

నిపుణుల సర్వే ప్రకారం మనదేశములో ప్రతి ఏడాది 15 లక్షల హెక్టార్ల అడవులు నాశనమౌతున్నాయని మంత్రి తెలిపారు.

మన రాష్ట్రంలో 64 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంగల అడవులు ఉన్నాయని, తద్వారా అటవీ పరిశ్రమలు నడపలేని కలప, వెదురు, పశుగ్రాసం స్వీకరించడం జరుగుతోందని. దీనివల్ల ఎందరో జీవనోపాధిని పొందుతున్నారని అయన తెలిపారు.

గత ఏడాది మనదేశంలో 17లక్షల టన్నుల కాగితం ఉత్పత్తి అయిందని, ఒక్కటన్నుకాగితానికి మూడు టన్నుల కలప, వెదురు అవసరమవుతుందని మంత్రి చెప్పారు.

వివిధ పండ్లను ప్యాక్ చేసేందుకు ప్రతిఏటా 26మిలియన్ల క్యూబిక్‌మీటర్ల కర్ర ఉపయోగిస్తున్నారని అంచనా. అయితే ఆ మేరకు 60లక్షలకుపైగా చెట్లను నరికివెయ్యడంవల్ల మంత్రి విచారం తెలిపారు.

చెట్లు ప్రాణవాయువునిచ్చేదాతలని, వాటివి నరకడం వల్ల మనం పీల్చేందుకు గాలి దుర్లభమవుతుందని, రోగాలు వ్యాపించే ప్రమాదం పుందని మంత్రి చెప్పారు.

అడవుల నిర్మూలనవల్ల ప్రకృతిసమతుల్యతచెట్టతినే ప్రమాదముందని అయన అన్నారు.

రంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీటి. దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూగ్యాస్‌స్టవ్‌లు,బుకింగ్‌గ్యాస్‌లువంటి అధునిక పద్ధుపాయాలు వున్నా చెట్లను నరకడం అన్యాయమని అన్నారు. అటవీ సంపదను నాశనం చెయ్యకుండా ప్రభుత్వం వివిధ చర్యలను తీసుకోవాలని అయన కోరారు. చెట్లునాశనం అయితే మానవజాతికే ప్రమాదమని హెచ్చరించాడు.

అంతకుముందు చీఫ్ కన్సర్వేటర్ పారెస్టు కన్సర్వేటర్ శ్రీ కె.వి.ఎస్. బాబు స్వాగతం పలుకగా, శ్రీపుష్పకుమార్ వందన సమర్పణ చేశారు. శామీర్‌పేటమండలాధ్యక్షుడుశ్రీకైలక్ష్మణ్ రావు కార్యక్రమంలో పాల్గొన్నాడు.

తికాయత్‌తో శరద్‌జోషి దోస్తి

నిసౌరి(ఫుబలపర్‌నగర్) మార్చి 22 :

చాలాకాలంగా అపరిష్కృతంగా వున్న రైతుల సమస్యలను యీ ఎన్నికలసంవత్సరంలో సాధించటానికి రైతు నాయకులు శ్రీమహేంద్రసింగ్‌తికాయత్ శ్రీశరద్‌జోషి చేతులు కలపటానికి సిద్ధమవుతున్నారు.

దేశవ్యాప్తంగా రైతుల ఉద్యమానికి వ్యూహం రూపొందించాలని వీరు నిర్ణయించుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని భారతీయ కిసాన్‌సంఘానికి(తికాయత్, మహారాష్ట్రలోని షేత్కారీ సంఘటనకు శ్రీజోషి నాయకత్వం వహిస్తున్నారు. గతంలో రైతుల అంతర్రాష్ట్రసమన్వయ సంఘాల సమావేశాల్లో వీరిద్దరు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఒకరి ఉద్యమాలలో మరొకరు పాలుపంచుకోలేదు.

ఇప్పుడు వీరిద్దరూ ఒకే వేదికపై ప్రసంగిస్తూ ఐక్య కలిసి కట్టుగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు.

నిసౌరిలో భారతీయ కిసాన్ సంఘం నెలవారీ పంచాయతీ సమావేశంలో వారు ప్రసంగించారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతు నాయకుడు శ్రీ సదాశివరెడ్డి కూడా దీనిలో పాల్గొన్నాడు. సమావేశానికి అయిదువేలకుపైగా రైతులు హాజరయ్యారు.

ఇది ఎన్నికల సంవత్సరం కనుక, దేశంలో అధిక భాగం ఓటర్లు రైతు కనుక, వారిని సంఘటిత పరచి ఉద్యమాన్ని నిర్వహిస్తే చిరకాలంగా పడుతూ కాని తమ డిమాండ్లను సాధించ వచ్చునని వారు భావిస్తున్నారు. ఎన్నికలు సమీపించే వరకూ యీ ఉద్యమం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని, ఇక కొద్దిరోజులలో ఎన్నికలు జరుగుతాయనగా కాంగ్రెస్ లేదా ప్రతిపక్షంవల్ల తమ అభిప్రాయాన్ని వెల్లడించాలని యీ నాయకులు నిర్ణయించుకున్నారు.

"దిన్న చిన్న పోరాటాలలో చిక్కుకోకండి. విస్తృత ప్రాతిపదికపై ఉద్యమానికి సంసిద్ధులుకండి" అని శ్రీ జోషి పిలుపుయిచ్చారు. ఇటీవల భారతీయ కిసాన్ సంఘం పిలుపుమేరకు యీ ప్రాంతంలో రైతులు ప్రభుత్వానికి బకాయిలు చెల్లించటానికి నిరాకరించారు. దీనితో ఏడుగురు రైతులు అరెస్టయ్యారు.

అంతకుముందు రైతుల విడుదలకోసం 'కిసాన్ సేన'ను తయారుచేస్తూ అవసరమైతే బలప్రయోగానికికూడా సిద్ధపడిన శ్రీతికాయత్ యిప్పుడు తన వ్యూహాన్ని మార్చుకొని నెంబోలుపాటు 'జైల్ భరో' ఉద్యమాన్ని ప్రారంభించారు.

"గంగా, యమునానదుల మధ్య ప్రాంతంలోవున్న మీరు దేశంలోని రైతులందరికీ పెద్ద దిక్కుగా వ్యవహరించాలి"అని శ్రీ జోషి భారతీయ కిసాన్ సంఘ సభ్యులను కోరాడు. దేశంలోని యితర రైతుల పరిస్థితి యీ ప్రాంతం వారికన్నా దయనీయంగా వుందని శ్రీ తికాయత్ అంగీకరించాడు. తాము ప్రతిపాదించిన కార్యక్రమాన్ని భారతీయ కిసాన్ సంఘం ఆమోదిస్తే కలిసి పని చేస్తామని శ్రీ జోషి అన్నాడు.

ప్రధానితో పెరుమాళ్

న్యూఢిల్లీ, మార్చి 22 :

శ్రీలంక తూర్పు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వరదరాజపెరుమాళ్ భారత ప్రధాని శ్రీ రాజీవ్‌తో మంగళవారం నాడు చర్చలు జరిపారు.

శ్రీలంక ఒప్పందం ఎల్.టి.టి.ఇతో తమపార్టీ చర్చలు తదితరవిషయాలపై శ్రీ పెరుమాళ్ 45నిముషాలపాటు ప్రధానితో చర్చించారు.

నల్గొండ కౌన్సిల్ అత్యవసర సమావేశం

నల్గొండ, మార్చి 22 :

పెండింగులో ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించడానికి నల్గొండ మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంఏర్పాటుచేయాలని 12మంది బి.జె. కౌన్సిలర్లు, శ్రీ బి. కృష్ణారెడ్డి నాయకత్వంలో యిచ్చిన నోటీసును పురస్కరించుకొని మునిసిపల్ అధికారులు ఈనెల 20వ నల్గొండ మునిసిపల్ అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. వార్డుల అభివృద్ధికి నిధుల విడుదల నల్గొండ నుండి చిట్యాల దాంతు తీపాణిట్ల తరలింపు, ఎన్.ఎం.ఆర్.ల క్రమబద్ధం చేయడం తదితర సమస్యలపై కౌన్సిల్‌లో చర్చిస్తారు.

ఆరోగ్య శిశువు ప్రదర్శన

హైదరాబాద్, మార్చి 22 :

రాష్ట్ర హెల్త్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య విద్యాసంస్థ ఏడాది లోపు, రెండేళ్ళలోపు పసిపిల్లల ప్రదర్శన పేర్వేడుగా జరపడానికి నిర్ణయించింది. ఆరోగ్య శిశు ప్రదర్శన పబ్లిక్ గార్డెన్స్‌లో ఈ నెల30 ఉదయం 9గంటలకు జరుగుతుంది.

ప్రదర్శనలో పాల్గొనే శిశువుల తల్లిదండ్రులు ఈ నెల 29లోగా పబ్లిక్ గార్డెన్ హెల్త్ మ్యూజియంలో పేరు నమోదు చెయ్యాలి. బహుమతిప్రదానం ఏప్రిల్7న ప్రపంచ ఆరోగ్యదినం సందర్భంగా జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా
ఇరుగు పొరుగు రాష్ట్రాలలో నంబర్ వన్ సెలక్షన్!

నవచలనచిత్ర వారపత్రిక

సినిమారంజని

29-3-89 సంచికలో

★ నంబర్ వన్, టూ స్థానాల మీద నమ్మకం లేదంటున్న యువతరం హీరో!!
-ఎవరా హీరో?!

★ దేవుడితో మాట్లాడిన ఎవర రైజింగ్ స్టార్?!

★ శ్రీదేవి నంబర్ వన్, మాధురి నంబర్ ఎయిట్!!
-ఓ అగ్ర దర్శకుడు చెప్పిన నంబర్ల కథ!

★ కాలు జారిన కన్నె 'లేడీ'?!
ఎవరా లేడీ, ఏమా కాలు జారిన కథ?

★ మందు కొట్టిన మహానటుడు?!
-ఎవరా నటుడు?

★ ఇద్దరు పెళ్ళాలున్న వాడా నాకు సరిజోడు?!
-నవయవ్వన లేడి వాడి ప్రశ్న!

మధ్యపేజీ మనోరంజని
'అశోక చక్రవర్తి'లో బాలకృష్ణ, సువర్ణ

ఇవేకాక ఎన్నో మరెన్నో

హాటెస్ట్, లేటెస్ట్, స్వీటెస్ట్

వార్తల కోసం వెంటనే తాజా సంచిక కొని చదవండి!

ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న కొత్త చిత్రంలో వెంకటేష్, అతని సరసన నటిస్తున్న కొత్త కథానాయిక(?)

ముఖచిత్రం

★ మూతి మీద మీసమున్న రోషమున్న జబ్బర్దస్తీ గబ్బర్‌సింగ్ అంటున్న సుప్రీమ్ సుందరుడు!

కంటికి విందు!
మనసుకు పసందు!!

సినిమారంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో అణిముత్యం!

గురువారం 23-3-89

ఉ. 7-00 ఉదయిత ప్రసారాలు
8-00 భారత-వెస్ట్ ఇండీస్ జట్ల మధ్య జరిగిన 5వ ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ముఖ్యాంశాలు
9-00 పెరిస్కూల్ -భక్త రామదాసు, మార్డ్స్‌మేడ్ ఈజీ వేమన నీతులు
మ. 12.45,4.00 ఉన్నత విద్యా కార్యక్రమాలు
1-45 మధ్యాహ్నం ప్రసారాలు
సా. 6-00 వికాసదర్శిని
6-30 కుటుంబ సంక్షేమం
6-45 వ్యవసాయదాదుల కార్యక్రమం-భూసార పరీక్ష
7-00 బాబోయ్ నేను హత్య చేయలేదు-సీరియల్
7-30 వార్తలు
7-45 ఉద్యోగ వార్తలు
7-55 చిత్రలహరి
జాతీయ కార్యక్రమాలు
8-40 సమాచార్
9-00 గుప్తగూఢ-సీరియల్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 సంతా చుట్లు-సీరియల్
10-20 షహీద్ భగత్ సింగ్
10-45 రోజు పరిక్రమ డాక్యుమెంటరీ

ఓ క్రొత్తతరహాలో చిత్రీకరించిన గొప్ప శృంగార చిత్రం.

నేడే బ్రహ్మాండమైన విడుదల

"క్యామిలా"

సైక్లైన్ 70ఎంటం 1-45 4-
కౌంటర్ ఉ. 11 నుంచి సా. 4గం. 9తర

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

ఈ రోజు రాత్రి దూరదర్శన్ వారి చిత్రలహరి కార్యక్రమంలో ఈ చిత్రంలోని పాటను చూసి ఆనందించండి

వారమంతా రోజూ 4 ఆటలు

దేవి70mm 11-00	మహేశ్వరి70mm 2-00	మేనక 6-00	కోణార్క్70mm 9-00
			11-45 2-45 6-45 9-45
రాఘవేంద్ర 10-45 1-45 5-45 8-45	నవరంగ్ 11-45 3-00 7-00 10-00	శ్రీనివాస ఎ/సి రామచంద్రాపురం 11-00 2-45 6-30 9-30	

నేటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

రాజేశ్వర్ 11-15 2-00 6-00 9-00	మీర్పా ఎ/సి	యాదగిరి70mm 11-00 2-00	ఆనంద్ 6-00 9-00
			శోభన
అంబా సురేష్70mm 12-00 2-45 6-45 9-45	సత్యం70mm 11-45 2-45	శ్రీరమణ షా(హెచ్.ఎం.టి. రోడ్) 6-45 9-45	సుష్మ
ఆరాధన70mm 11-30 2-30 6-30 9-30	వెంకటేశ్వర (పటాన్‌చెరు) 11-45 3-30 7-15 10-15	శ్రీనివాస ఎ/సి ఉప్పల్ 12-15 3-15 7-15 10-1	

రామకృష్ణ70mm	మంజూ ఎ/సి	జెమినీ ఎ/సి (వరంగల్)	వెంకట్రామ కళామందిర్ (వరంగల్)
రోజూ ఉదయం 10-30 గం.కు			
అలంకార్ (హనుమకొండ)	శ్రీదేవి ఎ/సి (హనుమకొండ)		మినీ[illegible] ఎ/సి(వాడిపేట)
శ్రీనివాస ఎ/సి(జనగాం)	సత్యం70mm(ఖ[illegible])	[illegible](కరీంనగర్)	[illegible]ంద్ర(నిజామా[illegible]
పవన్70mm (నిజామాబాద్)	వెంకటసాయి70mm		బాలకృష్ణ(కరీంన[illegible]

అడ్వాన్సు బుకింగ్ : దేవి70mmలో ఉ. 11గం. నుండి మ. [illegible]వ్యక్తికి ఇవ్వబడదు. ఎవ్వరైనా ఎక్కడైనా [illegible]

★ హెచ్చరిక: ఈ చిత్రానికి సంబంధించిన వీడియో హక్కులను 1957 [illegible] 51, 52A, 63 కాపీరైట్స్ ప్రకారంచిన్న, కలిగియున్న సినిమా హక్కులు కలిపబడ్డాయంగనుక, అన్ని ప్రింట్లు పైన పరియు 68A క్రింద మేముతీసుకొను సివిల్, క్రిమినల్ చ[illegible] కోర్ట్ గుర్తులు కలవు.
— నవయుగ